ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్
: fb.com/vaartha Digital
Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-10-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 255 పేజీలు: 10+4 వెల: 6.50

భారత్‌లో వెండికి తీవ్ర కొరత 2
బీహార్‌లో పార్టీల సిగపట్లు 5

# బిసి రిజర్వేషన్లపై నేడే సుప్రీం విచారణ




## స్పెషల్ లీవ్ పిటిషన్‌పై వాదనలు వినిపించనున్న సర్కార్

## ప్రభుత్వం తరపున వాదించనున్న అభిషేక్ మను సింఘ్వీ

## హైకోర్టు స్టేను తొలగించాలని విన్నపం

## ప్రత్యేక సందర్భాలలో 50% మించి రిజర్వేషన్లు ఇవ్వొచ్చని వాదన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు15:** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం సడలని సంకల్పంతో ముందుకు వెళ్తుంది.జీవో 9పై స్టే విధిస్తూ హైకోర్టు ఈ నెల 9న జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను మంగళవారం కోర్టు రిజిస్ట్రార్ దగ్గర ప్రభుత్వ న్యాయవాదులు మెన్షన్ చేయగా, సుప్రీంకోర్టు రిజిస్ట్రీలో లిస్ట్ అయ్యింది. ఈ మేరకు గురువారం ధర్మాసనం ఎదుట రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ లీవ్ పిటిషన్ విచారణకు రానుంది. పలు రాష్ట్రాల్లో రిజర్వేషన్ల అంశాలను కూడా స్పెషల్ లీవ్ పిటిషన్‌లో కూడా అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి ప్రస్తావించారు. ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ ప్రభుత్వం తరఫున వాదించనున్నారు. ఈ క్రమంలోనే స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుపై యావత్ తెలంగాణ ప్రజలతో పాటు బీసీ సంఘాల నాయకులు,ప్రధాన రాజకీయ పార్టీలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. రిజర్వేషన్లను 50 శాతానికి పరిమితం చేస్తూ రాజ్యాంగంలో ఎక్కడా పరిమితులు విధించలేదని, కేవలం సుప్రీంకోర్టు మాత్రమే దాన్నో మార్గదర్శక సూత్రంగా నిర్దేశించిందని రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటీషన్‌లో పేర్కొంది. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో అంతకుమించి రిజర్వేషన్లు కల్పించవచ్చని ఇందిరా సాహ్ని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుల్లో సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తు చేసింది. రిజర్వేషన్ల అమలు కోసం ట్రిపుల్ టెస్ట్ నిర్వహించాలని వికాస్ కిషన్ రావ్ గావ్లీ వర్సెస్ >>2

# ప్రధాని ముందుకు తెలుగు నీటి ప్రాజెక్టులు



## 29న సమీక్షించనున్న పిఎం మోడీ

## దేవాదుల, పోలవరం, ఎస్సారెస్పీ తదితర ప్రాజెక్టులపై ప్రధాని స్వయంగా పరిశీలన

## మేడిగడ్డ పునరుజ్జీవానికి యత్నాలు

**హైదరాబాద్, అక్టోబరు 15,ప్రభాతవార్త:** భారత ప్రధానమంత్రి ఈనెల 29న తెలుగు రాష్ట్రాలలోని సాగు నీటి ప్రాజెక్టులపై సమీక్ష చేయబోతుండటంతో జలశక్తి మంత్రిత్వశాఖలో ఏళ్ళకు ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న అంశాలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించుకోవాలని నీటిపారుదలశాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. జె.చొక్కారావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు రూ. 6016కోట్ల అంచనా వ్యయంతో 38.16టిఎంసిల నీరు ఎత్తిపోసేందుకు నిర్మాణం ప్రారంభించారు. 2016 జూలై 27న అనుమతి పొందడంతో మూడు దశల్లో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తిగా నిర్మాణం చేసుకొంటే 2.49లక్షల హెక్టార్లకు సాగునీరు అందించే అవకాశం ఉంటుంది. దేవాదుల ప్రాజెక్టు నీటిఫలాలు అంతి రైతుకుఅందడానికి 20 పంపుహౌజ్‌లు, 44పంపులు,644కి.మి >>2

# నేడు కేబినెట్ భేటీ


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు15:** తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం గురువారం మధ్యాహ్నం 3.00 గంటలకు జరుగనుంది. ఈ సమావేశం తెలంగాణ సచివాలయం 6వ అంతస్తులోని కేబినెట్ సమావేశం హాల్లో నిర్వహించనున్నారు. సిఎం రేవంత్ అధ్యక్షతన జరుగనున్న ఈ సమావేశంలో స్థానిక ఎన్నికలు, బిసి రిజర్వేషన్లపై ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టులో స్పెషల్ >>2



# నాటి మేటి గాయని రావు బాలసరస్వతీ దేవి ఇకలేరు

## తెలుగు, తమిళం, కన్నడం, హిందీ సహా పలు భాషల్లో నేపథ్యగాయనిగా ప్రసిద్ధి

**హైదరాబాద్, అక్టోబరు 15,ప్రభాతవార్త:** తెలుగు సినీ సంగీత ప్రపంచంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.తెలుగు చిత్రసీమ తొలి తరం నేపథ్య గాయనిగా ప్రసిద్ధి చెందిన రావు బాలసరస్వతి దేవి (97) బుధవారం ఉదయం హైదరాబాద్‌లో కన్నుమూశారు. హైదరాబాద్ మణికొండలోని స్వగృహంలో బుధవారం ఉదయం 8 గంటలకు తుదిశ్వాస విడినట్లు కుటుంబసభ్యులు >>2



# 2030 కామన్వెల్త్ క్రీడలు అహ్మదాబాద్‌లోనే

## నవంబరు 26న అధికారికంగా ప్రకటన

**గ్లాస్గో,(యుకె), అక్టోబరు15:** కామన్వెల్త్‌క్రీడలు 2030లోభారత్‌లోని అహ్మదాబా ద్‌లో నిర్వహించాలని క్రీడల ఎగ్జిక్యూటివ్ బోర్డు నిర్ణయించింది. అయితే ఇదే క్రీడలు 2030లో నిర్వహించేందుకు నైజీరియాలోని అబూజాలో నిర్వహిస్తామని పోటీపడుతున్న సంగతి తెలిసిందే. అయితే అహ్మదాబాద్‌లో అయితే అన్నివిధాలా సౌకర్యవంతంగా ఉంటుందని కామన్వెల్త్ ఎగ్జిక్యూటివ్ బోర్డు నిర్ణయించింది. గ్లాస్గోలో జరగనున్న వచ్చేనెల 26వ తేదీ సర్వసభ్య సమావేశంలో అధికారికంగా ప్రకటన వెలువడుతుంది. మొట్టమొదటిసారిగా ఈ క్రీడలు 1930లో కెనడాలోని హ్యామిల్టన్‌లో జరిగాయి. 2010లో న్యూఢిల్లీలో ఈక్రీడల నిర్వహణ తర్వాత తాజాగా 20 ఏళ్ల తర్వాత మళ్లీ భారత్‌లో జరుగుతున్నాయి. అలాగే 2036 ఒలింపిక్స్‌ను కూడా అహ్మదాబాద్‌లోనే నిర్వహించాలని భారత్ భావిస్తోంది. మొట్టమొదటి ఆసియా క్రీడలు 1951లోను, తిరిగి 1982లో కూడా ఆసియా >>2

# నర్సింగ్ కాలేజీలపై కొరడా



## రాష్ట్రమంతా రెండో రోజున సాగిన తనిఖీలు

## 21 కాలేజీలపై పలు ఆరోపణలు

## క్లినికల్ ప్రాక్టీసు లేకుండానే కోర్సులు పూర్తి!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు15:** ప్రైవేటు నర్సింగ్ కళాశాలల అక్రమాలపై వచ్చిన పలు ఫిర్యాదుల ఆధారంగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఈ) ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన తనిఖీలు రెండో రోజు కూడా కొనసాగాయి. 21 కాలేజీలపై ఆరోపణలు రాగా.. వాటన్నింటిలోనూ విస్తృతంగా విచారణ జరిపి నివేదికలను డీఎంఈ కార్యాలయంలో అందించారు. విచారణ అధికారులు అందించిన నివేదికలను డీఎంఈ పరిశీలన అనంతరం చర్యలు తీసుకోనున్నారు. ఒకే భవనంలో అనేక కాలేజీలను నిర్వహించడం సహా. చాలా చోట్ల గుర్తింపు తీసుకున్న అడ్రస్ లో భవనాలు లేవని, సగం నర్సింగ్ కళాశాలలకు పేరెంట్ హాస్పిటల్స్ లేవని డీఎంఈకి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా విచారణ కొనసాగింది. క్లినికల్ ప్రాక్టీస్ లేకుండానే నర్సింగ్ విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకుని బయటకు వస్తున్న దుస్థితికి కారణమైన ఈ కాలేజీలపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉన్నట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న నర్సింగ్ కాలేజీలపై కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధమైనట్లు తెలుస్తోంది. రెండు రోజులపాటు తనిఖీలు పూర్తి చేసి నివేదికలను ఒక్కొక్క బృందం డీఎంఈ కార్యాలయంలో అందచేసినట్లు అధికారులు తెలిపారు. చాలా కళాశాలల్లో విద్యార్థులు, ఫ్యాకల్టీ కూడా కనిపించలేదని విచారణ చేపట్టిన అధికారులు కొందరు తెలిపారు. చాలా కళాశాల్లో కనీస మౌలిక వసతులు లేకపోవడంతో పాటు రోజువారీగా క్లాసులు చెప్పే పరిస్థితి కూడా లేదన్నారు. ఇక తనిఖీలకు వెళ్లిన వారిలో కొందరిని ప్రైవేటు కళాశాలలు యాజమాన్యాలు మచ్చిక చేసుకున్నాయనే ఆరోపణల నేపథ్యంలో అలాంటి వారిపైన ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అలాంటి పరిస్థితి ఉన్న చోట అవసరమైతే మరోసారి విచారణ చేపట్టేందుకు ఇతర బృందాలను పంపించేందుకు కూడా ఆలోచన చేస్తున్నట్లుగా సమాచారం. వ్యవస్థను సరిచేసేందుకు ఈ వ్యవస్థను నిర్వహించే వారు సక్రమంగా ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో 21 ప్రైవేట్ నర్సింగ్ కాలేజీలను నిబంధనం మేరకు నిర్వహించడం లేదని, ఒకచోట అనుమతితో మరోచోట నిర్వహిస్తున్నారని, మౌలిక వసతులు లేవని, ఫ్యాకల్టీ లేకుండానే కాలేజీలే నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు వచ్చినట్లు డిఎంఈ(అకడమిక్స్) డాక్టర్ శివరాం ప్రసాద్ చెబుతున్నారు. 21 కాలేజీలపై >>2



# జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా దీపక్‌రెడ్డి

**జూబ్లీహిల్స్, అక్టోబరు 15, ప్రభాత వార్త:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిగా లంకల దీపక్‌రెడ్డిని బీజేపీ ప్రకటించింది. 2023లో జరిగిన ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఆ ఎన్నికల్లో దీపక్‌రెడ్డి 25,866 ఓట్లుసాధించారు. దాదాపు 14.11 ఓటు శాతాన్ని ఆయన దక్కించుకున్నారు. దీపక్‌రెడ్డి గతంలో టీడీపీలో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడిగా, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, పీపుల్ ఫర్ బెటర్ హైదరాబాద్ అధ్యక్షుడిగా (ఎన్ జీఓ), బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేశారు. ప్రస్తుతం బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఆయన కొనసగుతున్నారు. దీపక్‌రెడ్డిని అభ్యర్థిగా >>2

# 72 గంటల్లోనే చెల్లింపులు

## ధాన్యం కొనుగోళ్లపై మంత్రి ఉత్తమ్

## 80 లక్షల మె.ట కొనుగోలు చేస్తాం

## రూ. 23 వేల కోట్లు కేటాయించాం

## రాష్ట్రవ్యాప్తంగా 8342 కేంద్రాలు ఏర్పాటు



ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్, తుమ్మల

**హైదరాబాద్,అక్టోబరు15,ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు చేసిన 48 నుంచి 72 గంటల్లో రైతుకు డబ్బులు చెల్లించాలని తూకం,డాటా ఎంట్రి వెనువెంటనే జరుగాలని నీటిపారుదల,పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్లకు సివిల్‌సప్లయ్ అధికారులకు ఆదేశాలు జారీచేశారు. బుధవారం వానాకాలం ధాన్యం సేకరణ విధివిధానాలపై సచివాలయం నుంచి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,వ్యవసాయ శాఖా కార్యదర్శి సురేంద్ర మోహన్, రవాణాశాఖా కమిషనర్ రఘునందన్ రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి జిల్లా కలెక్టర్లకు,సివిల్‌సప్లయ్‌శాఖ అధికారులకు వీడియో కాన్ఫరెన్సుద్వారా సమీక్ష జరిపారు. రాష్ట్రంలో148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సుమారు 22వేల కోట్లమేరకు ధాన్యకొనుగోలు చేసి చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. 23వేల కోట్ల రూపాయలు రైతుల చెల్లింపుల కోసం కేటాయించామని వివరించారు. 40 లక్షల మెట్రిక్ టన్నుల సన్నాలు,40 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకాలు కొనుగోలు చేయనున్నట్టు ఆయన వెల్లడించారు.మొత్తం 66.8 లక్షల ఎకరాలలో ఉత్పత్తి అయిన ధాన్యం కొనుగోలుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా 8,342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని,అందులో 4,259 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా,3,517 ఐ కే పి కేంద్రాల ద్వారా,ఇతర సంస్థల ద్వారా మరో 566 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ఇంత పెద్ద ఎత్తున దిగుబడి రావడం అంతే పెద్ద ఎత్తున కొనుగోళ్లు చెపడుతున్నందున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు,పౌర సరఫరాల శాఖాధికారులు సమన్వయం చేసుకొని చర్యలు చేపట్టాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలించేందుకు పూర్తి స్థాయిలో రవాణా వసతి >>2

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

## 70 మంది సహచరులతో లొంగుబాటలో ఆశన్న

## జగ్దల్‌పూర్‌కు రెండు బస్సుల్లో చేరుకున్న బృందం



**హైదరాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** ఆపరేషన్ కగార్‌తో కకావికలం అవుతున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, మహారాష్ట్ర అధిపతి మల్లోజుల వే ణుగోపాల్ రావు అలియాస్ భూపతి 62 మంది అనుచరులతో మహారాష్ట్ర సిఎం దేవేంద్ర పడ్నవీస్ సమక్షంలో ఆయుధాలతో బుధవారం నాడు లొంగిపోగా ఆయన బాటలోనే మరో సీనియర్ నేత కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవ రావు అలియాస్ ఆశన్న 70 మంది అనుచరులతో ఆయుధాలతో గురువారం నాడు చత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయ్ ఎదుట లొంగిపోనున్నారు. ఇం దుకు సంబంధించి ఛత్తీస్‌ఘడ్‌లోని జగ్దల్‌పూర్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. కాగా ఆశన్న బృందం రెండు బస్సుల్లో ఆయుధాలతో బుధవారం సాయంత్రం జగ్దల్‌పూర్‌కు చేరుకుంది. వీరంతా పోలీసు ల రక్షణలో అక్కడే విడిది చేయనున్నారు. గురువారం ఉదయం ఆ రాష్ట్ర సిఎం విష్ణుదేవ్ సాయ్ స మక్షంలో జరిగే కార్యక్రమంలో లొంగుబాటు కార్యక్రమం వుంటుంది. ఈ నేపథ్యంలో జగ్దల్‌పూర్‌లో పిన్‌డ్రాప్ సైలెంట్‌గా వాతావరణం వుంది.



# కరెంటు సరఫరా ప్రై'వేటు'!

## ప్రభుత్వ డిస్కంలకు పోటీ సంస్థలు

## విద్యుత్ రంగంలో భారీ మార్పులకు శ్రీకారం

## రాష్ట్రాలకు కేంద్ర ముసాయిదా చట్టం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** విద్యుత్ రంగంలో పెద్ద మార్పును కేంద్రం తీసుకొస్తోంది. ఒకే ప్రాంతంలో బహుళ విద్యుత్ పంపిణీ సంస్థలను (డిస్కమ్స్) ప్రతిపాదించాలని నిర్ణయించింది. ప్రభుత్వ డిస్కంలకు పోటీగా ప్రైవేటుకు దారాదత్తం చేసేందుకు సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో నడిచే డిస్కంలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడిని అధిగమించడంతో పాటు, వాటిని పరిష్కరించడానికి, సమర్థవంతమైన వనరుల వినియోగం, మెరుగైన సేవా నాణ్యతను అందించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ విద్యుత్ చట్టానికి సవరణ ముసాయిదాను విడుదల చేసింది. ఈ ముసాయిదాను తాజాగా రాష్ట్రాల అభిప్రాయానికి పంపించింది. దీని ప్రకారం పస్తుత విద్యుత్ పంపిణీ మౌళిక సదుపాయాలను ఉపయోగించి ఒకే ప్రాంతంలో బహుళ పంపిణీ సంస్థలను (డిస్కమ్‌లు) పనిచేయడానికి అనుమతిస్తుంది. ప్రస్తుతం ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే డిస్కమ్‌లు ఆధిపత్యం చెలాయించే ఈ రంగాన్ని ప్రైవేట్ భాగస్వామ్యం మరియు పోటీకి తెరవడం ఈ మార్పుల లక్ష్యంగా ముసాయిదా చట్టం వెల్లడించింది. ఈ ముసాయిదాను జారీ చేసిన తేదీ నుండి 30 రోజుల్లోపు అభిప్రాయాన్ని తెలియచేయాలని సూచించింది. ప్రస్తుతం దేశంలో దాదాపు 67 డిస్కమ్‌లు ఉన్నాయి, వాటిలో 16 ఢిల్లీ, ముంబై, ఒడిశా, పశ్చిమ బెంగాల్, గుజరాత్ మరియు దాద్రా నాగర్ హవేలి వంటి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రైవేట్‌గా నడుస్తున్నాయి. టాటా పవర్, అదానీ గ్రూప్, టోరెంట్ పవర్, సంజీవ్ గోయెంకా గ్రూప్ వంటి ప్రైవేట్ కంపెనీలు కీలక ఆపరేటర్లలో ఉన్నాయి. ఇకన "విద్యుత్ (సవరణ) బిల్లు 2025 ముసాయిదా ప్రకారం, ప్రతిపాదిత మార్పులు ఇప్పటికే ఉన్న పంపిణీ నెట్‌వర్క్‌లకు వివక్షత లేని ఓపెన్ యాక్సెస్‌ను స్పష్టంగా తప్పనిసరి >>2

# బిసి సంఘాల బంద్‌కు బిఆర్‌ఎస్ మద్దతు

## కెటిఆర్‌తో ఆర్ కృష్ణయ్య భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు15:** బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నది చిత్తశుద్ధి లేని శివ పూజ లాంటిది అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్లమెంట్‌లో చేయాల్సిన పనిని శాసన సభ లో చేసి. నెపాన్ని ఇతరుల మీద తోసేసే కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు అని కేటీఆర్ హితవు పలికారు. బీసీ ఐకాస ధర్నాకు బీఆర్‌ఎస్ నైతిక మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో రాజ్యసభ సభ్యుడు, బీసీ జేఏసీ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యతో సమావేశమైన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లి కేసీఆర్ మూడు విషయాలు చెప్పారు. ఒకటి దేశంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలి, రెండు జనాభాకి అనుగుణంగా రాష్ట్రాలకు రిజర్వేషన్లు పెంచుకునే వెసులుబాటు కల్పించాలి, మూడు చట్ట సభలో బీసీలకు రిజర్వేషన్లు కావాలని కేసీఆర్ >>2



న్యూఢిల్లీలో బుధవారం 29వ రాంజాస్ బాస్కెట్‌బాల్ ఛాంపియన్స్ లీగ్ 2025 (ఆల్ ఇండియా) ముగింపు వేడుకలను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ

## క్రీడలు అహ్మదాబాద్‌లోనే

>> క్రీడలను భారత్ నిర్వహించింది. భారత్,నైజీరియాలు రెండూ కూడా కామన్వెల్త్ 2030 క్రీడలునిర్వహించేందుకు సంసిద్ధత వ్యక్తంచేయడంపట్ల ఎగ్జిక్యూటివ్‌బోర్డు హర్షం ప్రకటించింది. అయితే క్రీడా సౌకర్యాల దృష్ట్యా అహ్మదాబాద్‌ను సూచించింది.ప్రపంచంలోనే అతిపెద్దక్రికెట్ స్టేడియం ఇపుడు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఉంది. నరేంద్రమోడీ స్టేడియం అని లేదా మోతేరా స్టేడియం అని పిలుస్తున్నారు. 1.30 లక్షలమంది సిట్టింగ్ కెపాసిటీతో ఈ స్టేడియం ఉంది. అంతేకాకుండా ప్రారంభ, ముగింపు వేడుకలు కూడా ఈ స్టేడియంలోనే జరుగుతున్నాయి. ఇక్కడే మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ కూడానిర్మాణంజరుగుతోంది. ఫుట్‌బాల్, అథ్లెట్స్ విలేజ్, టెన్నిస్ ఎరెనా, ఆక్వాటిక్స్ కేంద్రం, మల్టీస్పోర్ట్ ఇండోర్‌స్టేడియంలు నిర్మాణం అవుతున్నాయి వీర్‌సావర్కర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఈ ఏడాది తొలినాళ్లలోనే ప్రారంభించారు.

## 72 గంటల్లోనే చెల్లింపులు

>> ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కొనుగోలు చేసిన ధాన్యం తాలూకు వివరాలు నమోదు అయిన 48 గంటల వ్యవధిలో చెల్లింపులు ఉంటాయన్నారు.మద్దతు ధరతో పాటు సన్నాలకు బోనస్ ను అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఇప్పటికే కామారెడ్డి, నిజామాబాద్, మెదక్,సిద్దిపేట, నల్లగొండ జిల్లాలో 1205 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన వెల్లడించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిరీక్షంచకుండా చర్యలు చేపట్టడంతో పాటు కొనుగోలుకు సంబంధించిన అన్ని పరికరాలు అమర్చు కోవాలని ఆయన ఆదేశించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారం చేపట్టాక గడిచిన ఎండాకాలం ధాన్యం కొనుగోలులో అధికారులు సమన్వయంతో పని చేసినందునే అద్భుతమైన ఫలితాలు సాదించమన్నారు.గత అనుభవలను పరిగణనలోకి తీసుకుని వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద అత్యవసరం అనిపిస్తే అదనపు ఖర్చులకు వెనుకడుగు వేయకుండా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు.వాతావరణం మార్పులు,వర్ష సూచనలను పౌర సరఫరాల అధికారులు ఎప్పటికప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు.వర్షం వస్తే ధాన్యం చెడిపోకుండా ఉండేందుకు గాను టార్పలిన్ లను ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తనతో పాటు పౌర సరఫరాల శాఖా కమిషనర్ ను సంప్రదించాలన్నారు.24 గంటలు తాను అందుబాటులో ఉంటామని ఆయన తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు తలెత్తితే 180042500333/1967 హెల్ప్ లైన్ నెంబర్ కి ఫోన్ చేయాలన్నారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగిసే వరకు జిల్లా కేంద్రం నుండి కొనుగోలు కేంద్రాల వరకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గడిచిన రెండేళ్లుగా ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేశామన్నారు.ప్రస్తుత వానాకాలంలో ముందెన్నడూ లేని రీతిలో ధాన్యం దిగుబడి వచ్చిన నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ,వ్యవసాయ, సహకార శాఖలు సమన్వయం చేసుకొని క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రత్యేక దృష్టితో సారించాలన్నారు.

## సరఫరా పై'వేటు'!

>> చేస్తాయి. దీనివల్ల బహుళ సరఫరాదారులు ఒకే మౌళిక సదుపాయాలను సమర్థవంతంగా ఉపయోగించుకునే అవకాశం లభిస్తుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ప్రతిపాదిత సవరణ ఇప్పటికే ఉన్న పంపిణీ నెట్‌వర్క్‌కు వివక్షత లేని ఓపెన్ యాక్సెస్‌ను స్పష్టంగా తప్పనిసరి చేస్తుంది. ఇది బహుళ సరఫరాదారులు ఈ మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా ఉపయోగించుకోగలరని, రిడెండెన్సీని తొలగిస్తుందని మరియు ఇందుకయ్యే ఖర్చులను తగ్గించగలరని నిర్ధారిస్తుంది" అని ముసాయిదా పేర్కొంది. ప్రస్తుత చట్టం అదే ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వ డిస్కలకు సమాంతరంగా సొంత పంపిణీ నెట్‌వర్క్‌ను నిర్మించుకుంటేనే ప్రైవేటు లైసెన్సుదారులను అనుమతిస్తుందని స్పష్టం చేసింది. ఈ కొత్త ప్రతిపాదనతో ప్రైవేట్ కంపెనీలు విద్యుత్ సరఫరా చేయడానికి ఇప్పటికే ఉన్న రాష్ట్ర మౌలిక సదుపాయాలను ఉపయోగించుకునే వీలును కల్పిస్తుంది. 2022లో కూడా ఇలాంటి ప్రయత్నం జరిగింది. కానీ రాష్ట్ర ప్రభుత్వాలు మరియు విద్యుత్ రంగ ఉద్యోగి సంఘాల నుండి వ్యతిరేకత రావడంతో దానిని పక్కన పెట్టారు. అయితే మళ్లీ దీన్ని కేంద్రం తెరముందుకు తీసుకొచ్చింది. వనరుల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడానికి, సేవా నాణ్యతను మెరుగుపరచడానికి మరియు తుది వినియోగదారులకు మరింత సరసమైన మరియు నమ్మదగిన విద్యుత్తును అందించడంలో దోహదపడుతుందని ఇంధన మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## అస్త్రాలు వదిలి లొంగిపొండి!

### మావోయిస్టులకు బండి సంజయ్ పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు15:** మావోయిస్టులు అస్త్రాలు వదిలి లొంగిపోవాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. గడ్చిరోలి ప్రాంతంలో వారి ఉనికికి గట్టి దెబ్బగా మావోయిస్టుల సీనియర్ నాయకుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అరవై మంది దళ సభ్యులతో కలిసి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయారని ఆయన తెలిపారు. ఈ పరిణామం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దృఢమైన, ఫలితాలపై దృష్టి పెట్టిన కాలపరిమితికి ప్రతిబింబం అని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి నక్సలిజం పూర్తిగా నిర్మూలించాలన్నది కేంద్ర మంత్రి అమిత్ షా లక్ష్మమని ఆయన తెలిపారు. అంతర్గత భద్రత పట్ల ఆయన రాజీ లేని వైఖరి దృఢమైన అమలు స్పష్టమైన ఫలితాలు ఇస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం శాంతిభద్రత, అభివృద్ధికి కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. ఈ సమయంలో మావోయిస్టులు లొంగిపోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు.

## బిజెపి అభ్యర్థిగా దీపక్‌రెడ్డి

>> ప్రకటించడంతో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. మరోవైపు పార్టీలో ఉన్న ఆశావాహులందరిని కలుపుకొని ముందుకు వెళ్తామని, ఖచ్చితంగా గెలుస్తామని దీపక్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుకు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితోపాటు కృతజ్ఞతలు తెలిపారు.

## బాలసరస్వతీ దేవి ఇకలేరు

>> తెలిపారు. 1928 ఆగస్ట్ 29న జన్మించిన రావు బాలసరస్వతి గొంతు ఆకాశవాణి సంగీత కార్యక్రమాలతో తెలుగు వారికి సుపరిచితం. సినిమాలలో తొలి నేపథ్య గాయనిగానూ ఆమె ఎంతో పేరు తెచ్చుకున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, హిందీతో సహా పలు భాషల్లో ఇప్పటివరకు 2000కు పైగా పాటలు ఆలపించి లలిత సంగీత సామ్రాజ్ఞిగా పేరు పొందింది బాల సరస్వతి దేవి. స్వప్నసుందరి, పిచ్చిపుల్లయ్య, పెళ్ళిసందడి, శాంతి, షావుకారు, దేవదాసు, లైలా మజ్ను, భాగ్యలక్ష్మి ృ, మంచి మనసుకు మంచి రోజులు తదితర చిత్రాల్లో ఘంటసాల, ఏ.ఎం.రాజా, సౌందర్‌రాజన్, పిఠాపురం నాగేశ్వరరావు, జిక్కి, ఏ.పి. కోమల లాంటి వారితో కలిసి ఆమె పాటలు పాడారు.రావు బాల సరస్వతి అసలు పేరు సరస్వతి. తల్లి తండ్రుల పేర్లు విశాలాక్షి , కావేటి పార్థసారధి. ఆమె తండ్రి గాయకులు, ప్రధానంగా వీణ, సితారు వాయించేవారు. చెన్నై లో కొంత కాలం ఉండి అనంతరం గుంటూరుకి మారారు. ఆలకూరు సుబ్బయ్య వద్ద బాల సరస్వతి 1939లో కర్ణాటక సంగీతం మూడు సంవత్సరాలు అభ్యసించారు. ఆపైన బాల సరస్వతిని ఆమె తండ్రి ముంబై తీసుకెళ్ళి, హిందుస్తానీ సంగీత ప్రముఖులైన ఫేల్కర్, సినీ సంగీత దర్శకులు వసంత్ దేశాయ్ వద్ద అభ్యాసం చేయించారు. కాగా రావు బాలసరస్వతి దేవి మరణం పట్ల సినీ, రాజకీయ ప్రముఖులు, సంగీత అభిమానులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు సినీ చరిత్రలో ఒక అద్భుతమైన అధ్యాయం ముగిసినట్లైందని పేర్కొన్నారు.

## కాలేజీలపై కొరడా

>> విచారణ కోసం 42 మందితో కూడిన బృందాలను పంపించి విచారణ చేయించామని పేర్కొన్నారు. గత ఏడాది ఇలాగే ఆరోపణలు వచ్చిన సందర్భంలో విచారణ తర్వాత ఓ నర్సింగ్ కాలేజీ గుర్తింపు రద్దు చేసి విద్యార్థులను ఇతర కాలేజీల్లో సర్దుబాటు చేశామని,ఇప్పుడు కూడా నిబంధనల మేరకు లేని కాలేజీలపై డిఎంఈ స్థాయిలో లేదా హెల్త్ సెక్రటరీ స్థాయిలో కఠిన చర్యలు

## వారం - వర్జ్యం

16-10-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
దశమి ఉ.10.38
ఆశ్లేష మ.12.45
వర్జ్యం : రా.1.22-3.03
దు.ఉ.9.56-10.43, 2) మ.2.39-3.26
శుభసమయం: ఉ.8.15-9.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. కోర్టు కేసులు ఓ కొలిక్కి వస్తాయి.

**వృషభం:** దూరప్రాంత ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మిథునం:**సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** సన్నిహితులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం:**బాధ్యతలు సమర్థవంతంగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**కన్య :** సంతానం కోసం అధికంగా ఖర్చు చేస్తారు. నూతన ప్రయతాలు కలిసివస్తాయి.

**తుల :** బంధు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. స్థలాలు కొనుగోలు.

**వృశ్చికం:** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మకరం:**కొత్త కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయటానికి విఫల యత్నం చేశారు.

**కుంభం:**ఆరోగ్య విషయంలో మెలుకువ అవసరం. చర్చాగోష్ఠులలో పాల్గొంటారు.

**మీనం :** పుస్తక పఠనం యందు ఆసక్తి కలిగియుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బిసి రిజర్వేషన్లపై నేడే సుప్రీం విచారణ

>>స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో పేర్కొంది. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ఆ ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం పాటించిందంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎంతమేరకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంపై సమగ్ర, శాస్త్రీయ అధ్యయనం నిర్వహించామని తెలిపింది. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ,కుల సర్వే 2024-25లో రాష్ట్ర జనాభాలో 56.33 శాతం మంది బీసీలు ఉన్నట్లు తేలిందని 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు అదే ప్రాతిపదికమని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 -ఏ(3) కింద దాఖలు పడిన అధికారాలను అనుసరించి ప్రభుత్వం ఈ కసరత్తు చేసిందని ఇలాంటి కసరత్తును రాహుల్ రమేశ్ వాఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు సమర్థించిందంది. సమగ్ర కుల సర్వే తర్వాత తెలంగాణ ప్రభుత్వం రిటైర్ట్ ఐఏఎస్ అధికారి వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి ఆ సర్వే డేటాను విశ్లేషించిందంది. లోతైన అధ్యయనం అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆ కమిషన్ చేసిన సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించిందంది. దాన్ని అనుసరించి తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు-2025ను శాసనసభ, శాసనమండలిలో గత మార్చి 17, 18 తేదీల్లో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ఆమోదం కోసం పంపామని సుప్రీంకోర్టుకు వివరించింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అన్నది కేవలం వివేకపూర్వకమైన నియమం తప్ప అదేమీ రాజ్యాంగపరమైనది కాదని ప్రత్యేక, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులు, స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పుడు ఆ పరిమితికి మించి కేటాయించేందుకు అనుమతించవచ్చని ఇందిరా సాహ్నీ తీర్పు పేరా 810లో 9 మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చిందని సుప్రీం కోర్టు దృష్టికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చింది. 50 శాతం అనేది సాధారణ నియమం అయినప్పటికీ దేశంలో వైవిధ్యం, ప్రజల భిన్నత్వాన్ని దృష్టిలో ఉంచుకొని వారసత్వంగా వచ్చిన కొన్ని అసాధారణ పరిస్థితులను విస్మరించకూడదని మారుమూల ప్రాంతాలు, పల్లెల్లో నివసించే ప్రజలు సాధారణ జనజీవన స్రవంతికి దూరంగా ఉంటారు వారి పరిస్థితులను వేరుగా చూడాల్సిన అవసరం రావచ్చని సర్కారు పేర్కొంది. అటువంటి సందర్భాల్లో నియమాల్లో కొంత సడలింపు ఇవ్వాల్సిన అనివార్యత ఏర్పడవచ్చని పేర్కొంది. అలాంటి సందర్భాల్లో అత్యంత అప్రమత్తతతో వ్యవహరించాలని దాన్నో ప్రత్యేక కేసుగా పరిగణించాలని ఆ తీర్పులో కోర్టు చెప్పిందని జనహిత్ అభియాన్ కేసు తీర్పులోని పేరా 172లోనూ అలాంటి అంశమే ఉందని గుర్తు చేసింది. వీటిని దృష్టిలో ఉంచుకొని జీవో జారీ చేసినట్లు తెలిపింది. రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులను అసెంబ్లీ ఉభయసభల్లో ఏకగ్రీవంగా ఆమోదించడం ద్వారా వ్యక్తమైన ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించింది. ఈ జీవోను నిలిపివేస్తూ హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులు అస్పష్టతను ఏర్పరిచాయని, ఒకవైపు జీవోపై స్టే విధించిన హైకోర్టు, మరోవైపు ఎన్నికలపై స్టే విధించడంలో సంయమనం పాటించిందంది. దీంతో పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇలా చేస్తే వెనుకబడిన తరగతుల వారికి సరిదిద్దలేని నష్టం జరుగుతుందంది. ఈ నేపథ్యంలో హైకోర్టు ఉత్తర్వులను నిలువరించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించుకొనేందుకు అనుమతివ్వండని సుప్రీంకోర్టును రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించింది.రాష్ట్ర శాసనసభ, శాసనమండలి మార్చి 17, 18 తేదీల్లో పాస్ చేసి పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులకు గవర్నర్ ఆమోదముద్ర వేయకుండా మార్చి 30న రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారని సర్కారు పేర్కొంది. దానిపై కేంద్ర హోంశాఖ జూన్ 12న వివరణ కోరిందని, వారు అడిగిన అన్ని ప్రశ్నలకూ రాష్ట్ర ప్రభుత్వం జులై 22న సమాధానాలు పంపిందంది.

అయినప్పటికీ ఆ బిల్లులను వెనక్కు పంపడం గానీ, ఆమోదించడం గానీ చేయలేదని పేర్కొంది. తమిళనాడు గవర్నర్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం శాసనసభలో ఆమోదించి పంపిన బిల్లులకు మూడు నెలల్లోపు గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం తెలపకపోతే వాటికి ఆమోదముద్ర వేసినట్లుగానే భావించాల్సి ఉంటుందని సర్కారు గుర్తు చేసింది. ఈ విషయం పరిగణనలోకి తీసుకోకుండా బీసీ రిజర్వేషన్లపై స్టే ఇవ్వడం సరికాదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది.

## బిసి సంఘాల బంద్‌కు బిఆర్ఎస్ మద్దతు

>> అడిగారు. భారత దేశ స్థాయిలో ఈ మూడు అంశాల మీద మాట్లాడిన మొట్టమొదటి నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది.గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదు.కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు మేము ఆ పార్టీ తరపున మద్దతు ఇచ్చాము.బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పైన ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరపున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్పారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని మేము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లకు మా పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇచ్చింది. తప్పులు చేసిన కాంగ్రెస్ పార్టీని కచ్చితంగా మా పార్టీ తరఫున నిలదీస్తూనే ఉంటాము. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీసీ సంఘాల ప్రతి ప్రయత్నాన్ని మా పార్టీ తరఫున సపోర్ట్ చేస్తాము. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల బడ్జెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్‌ప్లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ తెచ్చిన 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉన్నది.కాంట్రాక్టులనుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42శాతం వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలి అని కేటీఆర్ సూచించారు.



బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బుధవారం పాట్నాలోని లఖిసరాయ్, బీహార్ షరీఫ్‌లలో పర్యటించిన ఢిల్లీ సిఎం రేఖా గుప్తా

## దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన సిఎం రేవంత్

### హెలికాప్టర్‌లో హనుమకొండకు ముఖ్యమంత్రి

**హన్మకొండ టౌన్, అక్టోబర్ 15, ప్రభాతవార్త:** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా హనుమకొండ సుబేదారి లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద దిగారు. దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించేందుకు హెలికాప్టర్ ద్వారా ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎంపీలు పోరిక బలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, యశస్విని రెడ్డి, కే ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, పలువురు కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఆర్ట్స్ కళాశాల మైదానం నుండి రోడ్డు మార్గం లో పీజీఆర్ గార్డెన్ లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాతృ మూర్తి దొంతి కాంతమ్మ మాతృ యజ్ఞం కార్యక్రమం లో పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు దొంతి కాంతమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మాట్లాడారు. ఎమ్మెల్యే మాధవ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్ట్స్ కళాశాల మైదానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు చేరుకున్నారు. అనంతరం హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

## ప్రధాని ముందుకు తెలుగు నీటి ప్రాజెక్టులు

>> పైపులైన్లు, 57 కిమి సొరంగాలు 19 రిజర్వాయర్లు, 287 నీటిపంపిణీ కాలువలు నిర్మించడానికి ఈ ప్రాజెక్టు వ్యయం ప్రాజెక్టు వ్యయం రూ.13445 కోట్లకు అంటే 103.26శాతంకు పెరిగింది. 2017లో పూర్తిచేయాల్సిన ఈ ప్రాజెక్టు ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల ఉదాసీనత వల్ల ఎక్కడవేసినగొంగళి అక్కడే అన్నట్లు మారింది. నీళ్ళునిధులు నియామకాలు అనే ప్రాధాన్యత కలిగిన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత 87.55శాతం పనులు జరిగాయి. అయితే ఈ ప్రాజెక్టు పూర్తి కాకుండా ఇంకా తొమ్మిది జిల్లాలలో 819 హెక్టార్ల భూమి సేకరణ. 3642 హెక్టార్లకు నీరందించే చిట్టకోడూరు కుడికాల్వకు సంబంధించిన లిటిగేషన్ జలశక్తి మంత్రిత్వశాఖ పరిష్కరించాల్సి ఉంది. 2027 డిసెంబరు 31నాటికి ఈప్రాజెక్టు పూర్తి చేసుకొనందు ప్రధానమంత్రి సమీక్ష ఉపయోగించుకోవాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తోంది. 2017లో దేవాదుల ప్రాజెక్టు పూర్తిచేయాల్సి ఉన్నపట్టికి గత ప్రభుత్వం 12శాతం పనులు పూర్తిచేయకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించింది. ఇందిరమ్మ వరదకాలువ సంబంధించి జలశక్తి మంత్రిత్వశాఖలో పెండింగ్‌లో ఉన్న మూడు అంశాలపై కూడా ప్రధానమంత్రి సమీక్షలో పరిష్కాదిశగా చర్చలు చేయాలని భావిస్తున్నారు. జలశక్తి మంత్రిత్వశాఖలో 291 కుటుంబాలకు పునరావాసం, 99.82 హెక్టార్ల భూసేకరణ అంశం, భారీ ఖర్చు దీనికి సంబందించి గంగానది పునర్వ్యజనం,నదినీటి పునర్జీవనం డిపార్టుమెంట్ సెక్రటరీ నుంచి ఫండింగ్ ఇప్పించే అంశంపై ,జలశక్తివద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలను ప్రస్తావించే అవకాశం ఉంది,. పోలవరం విషయంలో ఒడిశా,చత్తీస్‌ఘడ్,తెలంగాణ లేవనెత్తే అభ్యంతరాలకు సంబంధించిన అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది, మొత్తంగా నాలుగు అంశాలు పరిష్కారం జలశక్తి బాధ్యత ఉంది. అందులో 15277.87 ఎకరాల జలాశయం కోసం భూసేకరణ తోపాటు మొత్తం ప్రాజెక్టు సంబందించి 53393.98 ఎకరాల సేకరణ, ఆర్‌అండ్‌ఆర్ కాలనీ అంశం చర్చకు రాబోతున్నది.

**"మేడిగడ్డ పునర్జీవనంకు వడివడిగా అడుగులు ......ముగిసిన పునరుద్దరణ టెండర్‌బిడ్స్‌దాఖలు"**

మేడిగడ్డ ప్రాజెక్టు పునర్జీవనం కోసం వడివడిగా అడుగులు పడుతున్నాయి. ప్రయోజన వ్యక్తికరణ పద్దతిలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజిల మరమ్మతులకు ప్రభుత్వం అర్హులైన సంస్థలకు కాంట్రాక్టు ఇచ్చేందుకు టెండర్ ప్రకటన జారీచేయగా బుధవారం చివరి గడువు రోజుకావడంతో అనేక ప్రముఖ సంస్థలు టెండర్లు దాఖలు చేశాయి. ఇప్పటికే హైదరాబాద్, మద్రాస్,రూర్కీ ఐఐటి సంస్థలు కూడా షెడ్యూల్స్‌దాఖలు చేశారు. ఎన్‌డిఎస్‌ఎ సిఫార్సులకు అనుగుణంగా ప్రాజెక్టు ప్రయోజన వ్యక్తీకరణకు అనుకూలమైన డిజైన్లు ఇచ్చేవారికి అవకాశం కల్పిస్తారు. బ్యారేజిల పునరుద్దరణ ప్లాన్, డిజైన్లకోసం బిడ్లు వేయడం ముగియడంతో ఒక కీలక ఘట్టం ముగిసింది.

## నేడు కేబినెట్ భేటీ

>>లీవ్ పిటీషన్‌పై విచారణ ఉన్నందున ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై కూడా కేబినెట్‌లోచర్చించనున్నారు. అలాగేబనకర్ల ప్రాజెక్టు కోసం ఏపీప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకుకౌంటర్ చేపట్టాల్సిన చర్యలపై ఇతర పలు అంశాలపై చర్చించే అవకాశం ఉంది.

## భారత్‌లో వెండికి తీవ్ర కొరత

### పారిశ్రామిక వినియోగం పెరగడమే కారణం

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** భారత్ మార్కెట్‌లో వెండికి తీవ్ర కొరత ఏర్పడింది.పారిశ్రామిక యూనిట్లలో వినియోగం పెరగడం, పండుగల సీజన్ కావడంతో ఆర్డర్లు భారీగా రావడం వంటివాటికితోడు అంతర్జాతీయంగా కూడా సరఫరా కొరతవల్ల వెండికి ఏర్పడిన భారీ గిరాకీ అనుకోకుండాధరలను అమాంతం పెంచేసింది. ఇన్వెస్టర్ల డిమాండ్ భారీగా పరగడంతో కిలో వెండి బుధవారం ఎంసిఎక్స్‌స్పాట్ మార్కెట్‌లో కిలో ఒక్కింటికి రూ.1,75,364గా ట్రేడ్ అయింది. అలాగే డిసెంబరునాటికి ఎంసిఎక్స్ వెండి ఫ్యూచర్స్ కూడా 1,62,150గా ఉన్నాయి మార్కెట్‌దరకంటే 13,214 తక్కువగానే నమోదుకావడం గమనార్హం. భారత్‌లోని అనేక నగరాల్లో ముఖ్యంగా పారిశ్రామిక యూనిట్లు అత్యధికంగా ఉన్న నగరాల్లో వెండి గిరాకీ భారీగా ఉంటుంది. స్పాట్, ఫ్యూచర్ మార్కెట్‌దరలమధ్య 8శాతం తేడా కనిపిస్తోంది. కేవలం సరఫరా కొరతవల్లనే ప్రీమియం ధరలకు ఇపుడు అమ్ముడుపోతోంది. అయితే మార్కెట్‌లో అంతర్జాతీయ మార్కెట్‌లో ఐదునుంచి పదిశాతం మేర పెరిగింది. వీటికితోడు అదనంగా దిగుమతి సుంకాలు, పన్నులు కూడా తోడవుతాయి. వెండి ఇటిఎఫ్‌లు కూడా భారీస్థాయిలోనే రటేడ్ అవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లలో వెండి ఔన్స్ ఒక్కింటికి 52.90 డాలర్లుగా ఉంది. భారత్‌లో వెండి రూ.1,59,680నుంచి ప్రనారంభం అవుతోంది. వార్షిక టర్నోవర్ వెండిపరంగాచూస్తే 30 బిలియన్ డాలర్లుగా ఉంది. గడచిన నాలుగేళ్లనుంచి వెండి మార్కెట్‌లో మిగులునిల్వలు కరిగిపోవడంతో సరఫరాకొరత ఏర్పడింది. 2025లో ప్రత్యేకించి బంగారంతోపాటే వెండికూడా పరుగులు తీస్తోంది. వార్షికపద్దతిలోచూస్తే 66శాతం వెండిధరలు పెరిగాయి. వెండిసరఫరా ఊపందుకుంటే ఈ ధరల్లో కొంత సర్దుబాటు కనిపిస్తుందని బులియన్‌ట్రేడర్లు పేర్కొంటున్నారు. మైనింగ్ ఇతర ఖనిజాలపరంగా 70శాతం వెండి ఉప ఉత్పత్తిగానే వెలువడుతుంది. పారిశ్రామిక వినియోగం ఎక్కువగా పునరుత్పత్తి ఇంధన పరిశ్రమలోను, ఎలక్ట్రానిక్స్ రంగంలోను భారీ వినియోగం జరుగుతోంది. అమెరికా తన సంక్లిష్ట ఖనిజవనరుల జాబితాలో వెండిని కూడా చేర్చడంతో వెండిధరలు మరింత పెరిగాయి. నిజానికి భారత్ 80శాతం వెండి దిగుమతులపైనే ఆధారపడుతోంది. దిగుమతులు 42శాతం క్షీణించి 3302 టన్నులకు పడిపోయింది. ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌పెరిగినా ఆమేర నిల్వలు లేవు. ఈపరిస్థితుల దృష్ట్యా వెండి ఇటిఎఫ్‌లకు కూడా 53.42 బిలియన్ డాలర్లమే పెట్టుబడులు ఒక్కనెలలోనే వచ్చాయి. పెరుగుతున్న ధోరణులను చూస్తూ ప్రీమియంలు సాధారణస్థాయికి వచ్చేంతవరకూ ఇటిఎఫ్‌లో కొత్తకొనుగోళ్లను నిలిపివేసాయి.వీటిలో కోటక్ మ్యూచువల్‌ఫండ్‌కూడా ఉంది. భారత్‌లో వెండి కొరత అనేది అంతర్జాతీయంగా భారత్‌కు సరఫరా తగ్గడంవల్లనే ఏర్పడింది. అందులోను పండుగల సీజన్‌లో ఈపరిస్థితి రావడం, పారిశ్రామిక వినియోగం భారీగా పెరగడంతో వెండికి ఎనలేని కొరత ఏర్పడింది.

## రాహుల్ జూబ్లీహిల్స్ గురించి ఎందుకు మాట్లాడటం లేదు: హరీష్

**పభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు15:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓట్లు చోరీ జరిగిందని ఆరోపిస్తున్న రాహుల్ గాంధీ, తెలంగాణలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఓట్ల చోరీపై ఎందుకు మాట్లాడట లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, మాగంటి సునీతను గెలిపించాలని, ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఃఖంలో ఉన్నారని, ఆడబిడ్డలను అవమానించే విధంగా మంత్రులు మాట్లాడటం దుర్మార్గమని అన్నారు.విజ్ఞత మరిచి విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు బీజేపీ, కాంగ్రెస్ ఏం చేశాయో చెప్పాలని హరీశ్ రావు నిలదీశారు. రాహుల్ గాంధీ వచ్చి మొహబ్బత్ కీ దుకాణ్ అంటారని, కానీ హైడ్రా ఏమో హైదరాబాద్ నగరంలో పేదల ఇళ్లను కూల్చివేస్తుందని, ఇదేనా ఆయన చెప్పే మొహబ్బత్ కీ దుకాణ్ అని విమర్శించారు. పండుగ రోజు కూడా పేద ప్రజల ఇళ్లను కూల్చివేశారని ఆరోపించారు. సునీతను ఓడించాలని 20 వేల దొంగ ఓట్లు కూడగట్టుకున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని, అప్పుడే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి వస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలు ఇప్పుడు ఏమయ్యాయని నిలదీశారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రావడం కూడా కష్టమేనని హరీశ్ రావు అన్నారు. తెలంగాణలో నీటి దోపిడీ చేసే బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ మద్దతు ఇస్తోందని ఆరోపించారు.

## డిజిపితో రైతు కమిషన్ బృందం భేటీ

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర రైతు కమిషన్ కోదండ రెడ్డి సహా ఇతర సభ్యులు బుధవారం డిజిపి శివధర్ రెడ్డితో ఆయన కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా డిజిపి శివధర్ రెడ్డికి శాలువకప్పి, పుష్పగుచ్ఛం అందించిన కోదండ రెడ్డి అభినందించారు. డిజిపి తో భేటీ సందర్భంగా సోషల్ మీడియా, యూ ట్యూబ్ ఛానళ్లలో వ్యక్తులను టార్గెట్ చేస్తూ అసభ్యకరం గా వస్తున్న పోస్టులపై కోదండ రెడ్డి చర్చిం చారు. ఇలాంటి పోస్టులు పెట్టేవారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# నా తోవ వెతుక్కుంటున్నా

### కెసిఆర్ ఫొటో లేకుండా యాత్ర చేస్తా, తెలంగాణ తల్లి, జయశంకర్ ఫొటోలతో పోస్టర్‌ను విడుదల చేసిన కవిత



బుధవారం జాగృతి జనం బాట పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కవిత తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు15:** జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత బుధవారం విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో కవిత మాట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తు చేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు. కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తా, కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా, జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని, మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్ అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరించారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాటాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు. పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా.

రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో? పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురు వులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి. బనకచర్ల, గోదావరి జలాలు లాంటి అన్ని అంశాలను మాట్లాడుతాం. యూరియా నుండి బస్సుల దాకా అన్ని రంగాల్లో సమస్యలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.

## రాజేంద్రనగర్‌లో ఆక్రమణలపై కొరడా
## 19878 గజాల పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా
### రూ.139 కోట్ల విలువైన భూమికి విముక్తి



**అత్తాపూర్, అక్టోబరు15,ప్రభాతవార్త :** రంగారెడ్డిజిల్లా రాజేంద్రనగర్ మండలంలో కబ్జాలపై హైడ్రా బుధవారం కొరడా ఝుళిపించింది. బద్వేల్, ఉప్పరపల్లి గ్రామాల్లో జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2, లలో ఆక్రమణలకు గురైన 4 పార్కులకు హైడ్రా విముక్తి కల్పించింది. 19878 గజాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుంది. దీని విలువ రూ. 139 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. దాదాపు 120 ఎకరాల్లో ఫేజ్ 1, 2 పేరుతో హుడా అప్రూవల్‌తో ఏర్పాటు చేసిన జనచైతన్య లేఔట్‌లో పార్కులు కబ్జాకు గురి అవుతున్నాయని హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కబ్జాలు జరిగినట్టు హైడ్రా నిర్ధారించింది. ఈ మేరకు బుధవారం కబ్జాలను తొలగించింది. ప్రహరీలు నిర్మించుకొని వేసిన షెడ్డులను , రూమ్ లను హైడ్రా తొలగించింది. 3 వేలు, వెయ్యి గజాలు, అయిదు వందల గజాల చొప్పున ఆక్రమించి నిర్మించిన షెడ్డులను నేలమట్టం చేసింది. ఆక్రమణల తొలగింపు తర్వాత వెను వెంటనే ఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టింది.

# బిసి బంద్‌కు బిజెపి మద్దతు: రాంచందర్‌రావు



బుధవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుకు లేఖ అందజేస్తున్న రాజ్యసభసభ్యుడు ఆర్.కృష్ణయ్య

### బిజెపి మద్దతు కోరిన ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** బిసిలకు న్యాయం చేసేందుకు ఎంపి ఆర్.కృష్ణయ్య ఇచ్చిన పిలుపుకు బిజెపి పూర్తిగా మద్దతు ఇస్తుందని ఆ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పేర్కొన్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో బిసి జెఏసి నాయకులు బిజెపి కార్యాలయానికి వచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కుల సంఘాలు, బిసి సంఘాల ప్రతినిధులు కలిసి బిసిలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ఏర్పడిన ఈ జెఏసి, 18వ తేదీ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఈ బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బిసిల న్యాయం కోసం బిజెపి అండగా నిలుస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు తెలిపారు. బిసిలకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో జెఏసి చేపట్టిన ఉద్యమానికి మా పార్టీ మద్దతు ఉంటుందని, బిసిల హక్కుల కోసం ఆర్. కృష్ణయ్య సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారని అన్నారు. బిసి సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా అభి నందించారు. బిజెపి మాత్రమే బిసిలకు న్యాయం చేయగలిగిన పార్టీ అన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ డిక్లరేషన్ చేసి ఇప్పుడు ఆ పనిని ఇప్పుడు ఇతరులపై మోపుతుందన్నారు. ప్రజలు, బిసి సంఘాలు, ఓబిసి సమాజం ఈ విషయాన్ని గమనిస్తున్నారని అన్నారు. బిసిలకు గౌరవం ఇచ్చిన పార్టీ బిజెపి మాత్రమేనని అన్నారు. నరేంద్ర మోడీ మంత్రివర్గంలో 27 మంది బిసి మంత్రులు ఉన్నారని అన్నారు. ఇది బిసిలకు పార్టీ ఇచ్చే ప్రాధాన్యతకు నిదర్శనం అన్నారు. కులగణన – బిసిల చరిత్రాత్మక విజ యం అన్నారు. 1931 తర్వాత మొదటిసారిగా కులగణన చేపట్టడం బిజెపి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. బ్రిటిష్ కాలం నుంచి ఆగి పోయిన ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించి, బిసిల నిజమైన జనాభా ఆధారంగా విధానాలు రూపొందించడానికి ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా ముందడుగు వేశారని అన్నారు. ఇది బిసి సమాజానికి చరిత్రాత్మక విజయం. కాంగ్రెస్ ద్రోహం – బిసిల వ్యతిరేకతకు కారణం అన్నారు. బిసిల రిజర్వేషన్ల విషయంలో హైకోర్టు స్టే ఇచ్చినప్పుడు, బిసిల వాదనలు వినకపోవడం పట్ల సమాజం ఆగ్రహంగా ఉందన్నారు. ఇలాంటి పరిస్థితులకు కారణం కాంగ్రెస్ పార్టీ చూపిన నిరక్ష్యమే ఇందుకు కారణం అన్నారు. ఆర్. కృష్ణయ్య, ఇతర కుల సంఘాలు రిజర్వేషన్ల పిటిషన్లలో ఇంప్లీడ్ అయినా, వాటిని పట్టిం చుకోలేదన్నారు. ఈ ద్రోహ ధోరణే బిసి సమాజం కాంగ్రెస్‌పై తిరగబడేలా చేసిందన్నారు. బిజెపి మద్దతు – బిసిల న్యాయ పోరాటానికి శక్తి అన్నారు. బిసి జెఏసి బంద్ పిలుపును బిజెపి సంపూర్ణంగా మద్దతు ఇస్తుందన్నారు. రాష్ట్రంలోని అందరు బిజెపి నాయకులు, కార్యకర్తలు బంద్ కార్యక్రమానికి చురుకుగా మద్దతు ఇవ్వాలని, పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిసిలకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుందన్నారు.

## బిజెపి కార్యాలయంలో బిసి నేతల బాహాబాహీ

**హైదరాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యాయలంలో బిసి నేతల మద్య బాహాబాహీ తీవ్ర కలకలం రేపింది. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్. కృష్ణయ్య ఎదుటే బిసి సంఘాల నేతలు బాహా బాహీకి దిగారు. జూనియర్ సీనియర్ వివాదం తలెత్తడంతో నేతలు ఒకరిపై మరొకరు చేయిచేసుకున్నారు. ఈనెల 18న బిసి జాక్ నిర్వహించ తలపెట్టిన బందుకు మద్దతు ఇవ్వాలని బిజెపిని కోరేందుకు ఆర్.కృష్ణయ్యతో పాటు బిసి సంఘాల నేతలు బిజెపి కార్యాలయానికి వచ్చారు. రామచందర్ రావుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించే సమయంలో జూనియర్ అయి ఉండి ఫోటోలకు ఎలా ముందుకు వెళ్లావు అంటూ ఒకరినొకరు తిట్టుకుంటూ నేతలు ఘర్షణకు దిగారు. దీంతో ఒక్కసారిగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఘర్షణకు దిగిన నేతలను మిగతా బిసి నాయకులు అడ్డు కున్నారు. కొట్లాటకు దిగిన నేతలపై మిగతా బిసి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు అరుదైన గౌరవం
### ఆసియా పసిఫిక్ సదస్సు లైఫ్ సైన్స్ రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతిపై కీలకోపన్యాసం

**హైదరాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవంలభించింది. లైఫ్ సైన్సెస్ రంగంలో ఆసియాపసిఫిక్ ప్రాంతంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణించే సదస్సులో కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. బయోటెక్ ఇంటర్‌నేషనల్ కాన్ఫరెన్సు 2025లో కీలక ఉపాన్యాసం చేయాలని మంత్రిని ఆహ్వానించారు. దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు. మంత్రి శ్రీధర్ బాబును ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఆహ్వానించారు. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్‌లో ఈ సదస్సు జరగనుంది. ఈ రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రసంగం చేయనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ అనుకూలతలు, అవకాశాలపై మంత్రి కీలక ప్రసంగం చేయనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణకు కొత్త పెట్టుబడులు తీసుకొచ్చే అరుదైన అవకాశం ఉండనుంది.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,**
**AT: TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD**

O.A.No. 678 OF 2025

between:
Axis Bank Ltd., ....Applicant
And
Mr. Mohammed Kaleem ...Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
**Mr. Mahameed Kaleem, S/o. Mahammed Magbul** Aged about 33 years, Occ. Private Employee, R/o. H.No. 11-6-650/51, Flat No. 202, 2nd Floor Redhills, Beside Play Ground, Lakdikapul Khairatabad, Hyderabad - 500004 **Also at: Mr. Mahammmed Kaleem, C/o. Golars Networks Pvt. Ltd.,** D.No. 1-98/5/4/F, Plot No. 2,3,4,5,6,7 & 8, Flat No. 104, Srividya Sahithi Ambrosia Apts., Patrika Nagar, Madhapur, Hyderabad - 500081. **Also at:** Mr. Mahammed Kaleem, R/o. D.No. 3-72, Nedumoulu Muvva Mandal, krishna District - 521156

...defendant/s

Please take the summons in the above **O.A. No. 678/2025** filed by the applicant for recovery of money of **Rs. 27,48,070.75/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publciation in "VAARTHA" daily newspaper and posted the matter to 21/11/2025.
In accordance with sub-section(4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **21/11/2025 at 10.30 a.m.** at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal **on this day 10th of October, 2025.**

(By order of the Court)
Signature of the Offier Authroised to issue Summons



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,**
**AT: TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD**

O.A.No. 682 OF 2025

between:
Axis Bank Ltd., ....Applicant
And
Mr. Masineni Bhargav ...Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
**Mr. Masineni Bhargav S/o. Narayanappa** Aged about 36 years, Occ: Business, R/o. Flat No. 301, 3rd Floor, Vertex Vijucic, Bloomindale Road, Nizampet, Hyderabad - 500090 **Also at: Mr. Masineni Bhargav** C/o. H.No. 2-71, OC Colony, Chinnamusturu, Ananthapur District - 515 812 **Also at: Mr. Masineni Bhargav C/o. ADP Private Ltd.,** Sy.No. 88, Aand 88 EE Nanakramguda, Serilingampally, Hyderabad - 500 008.

...defendant/s

Please take the summons in the above **O.A. No. 682/2025** filed by the applicant for recovery of money of **Rs. 24,86,983.59/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publciation in "VAARTHA" daily newspaper and posted the matter to 19/11/2025.
In accordance with sub-section(4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **19/11/2025 at 10.30 a.m.** at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal **on this day 09th of October, 2025.**

(By order of the Court)
Signature of the Offier Authroised to issue Summons



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,**
**AT: TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD**

O.A.No. 683 OF 2025

between:
Axis Bank Ltd., ....Applicant
And
Mr. Sheshi Reddy Ravi Kumar Reddy ...Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
**Mr. Sheshi Reddy Ravi Kumar Reddy,S/o. Rama Ranga Reddy** Aged about 39 Years, Occ: Private Employee, R/o. Flat No. G3, Aashrith Avenue, Road No. 6C Bandari Layout, Nizampet, Hyderabad - 500090. **Also at:** Mr. Sheshi Reddy Ravi Kumar Reddy, R/o. H.No. 4-382-2, Sri Ramula Peta, Tadipatri, Anantapur - 515411

...defendant/s

Please take the summons in the above **O.A. No. 683/2025** filed by the applicant for recovery of money of **Rs. 21,78,961/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publciation in "VAARTHA" daily newspaper and posted the matter to 21/11/2025.
In accordance with sub-section(4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **21/11/2025 at 10.30 a.m.** at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, HYderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal **on this day 10th of October, 2025.**

(By order of the Court)
Signature of the Offier Authroised to issue Summons



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,**
**At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad**

O. A. No. 627 of 2025

Between:
Axis Bank Ltd., Applicant
And
M/s. S S Sigma Infra & Anr Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. **M/s. S S Sigma Infra Rep. by its Partner Mrs. P Taraka Naga Lakshmi Devi** Office at # Flat No. 102, 1st Floor, Plot No. 47, Vijaya Sai Residency, Sardar Patel Nagar, Near Nizampet X Roads, Kukatpally, Medchal Malkajgiri - 500049.
2. **Mrs. P. Tarak Naga Lakshmi Devi W/o. Srinivas** Aged About 53 Years, Occ: Business, R/o. Flat No. 106, Hari Villu Apts, Road No.5, PJR Enclave, Madhavapuri Hills, Chandanagar, Serilingampally, Ranga Reddy District - 500050
**Also at: Mrs. P Taraka Naga Lakshmi Devi C/o. Nehru Nagar,** Gosaninva gain, Brahmapur Sadar Ganjam, Odisha -760003 ....Defendant/s

Please take the summons in the above **O.A. No. 627/2025** filed by the applicant for recovery of money of **Rs.32,56,630/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter to **04/11/2025.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; (iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties; (iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **04/11/2025 at 10.30 a.m.** at **Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **26th of September, 2025.**

(By order of the Court) Sd/- Signature of the Officer
Authorised to issue summons



**BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O. A. No. 16 OF 2023**

HDFC Bank Limited ...Applicant
And
Avvaru Designs & Others ...Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
**1. Avvaru Designs,** rep by its proprietor, H. No. 8-3-315/31, Ground Floor, Maruthi Nagar, Yalareddy Guda, Hyderabad, Telangana - 500016, Mobile No. 98495 78975.
**2. Swathi Avvaru** D/o. Hanumantha Rao Gunti, Age: 38 Years, Occ: Business, R/o. 98/2RT. S. R. Nagar, Hyderabad, Telangana - 500038, Mobile No.: 9291396139.
**3. Ravichandra Avvaru,** S/o. Musalaiah Avvaru, Age: 44 Years, Occ: Business, R/o. 98/2RT. S. R. Nagar, Hyderabad, Telangana - 500038, Mobile. No. 98495 78975.
**4. Adilakshmi Avvaru,** D/o Venkateshwarlu Thiruveedula, Age: 58 years, Occ: Business, H. No. 23-7-21-1, Avvaru Vari Street, Ramakrishnapuram, Chirala, Andhra Pradesh - 523155, Mobile No. 9247578555.
...Defendant

Please take the Summons in the above **O.A. No. 16/2023** filed by the applicant for recovery of money of **Rs. 78,06,491.35** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vartha"** Telugu Daily newspaper and posted the matter to
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **10.12.2025 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the **06th day of October 2025.**

(By order of the Court)
Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,**
**At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad**

O. A. No. 625 of 2025

Between:
Axis Bank Ltd., Applicant
And
Mr. Jilla Rakesh Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
**Mr. Jilla Rakesh S/o. Siddaiah** Aged About 37 Years, Occ: Private Employ, R/o. Flat No. B-214, 2nd Floor, Tower B, Bollaram, Alwal, VB City, Hyderabad - 500010.
**Also at: Mr. Jilla Rakesh C/o. G Square Realtors Pvt. Ltd.,** Dallas Center, First Floor, Hitech City, Opp: P-HUB, Madhapur, Hyderabad - 500081. ....Defendant/s

Please take the summons in the above **O.A. No. 625/2025** filed by the applicant for recovery of money of **Rs. 30,65,617/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter to **04/11/2025.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; (iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties; (iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **04/11/2025 at 10.30 a.m.** at **Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **26th of September, 2025.**

(By order of the Court) Sd/- Signature of the Officer
Authorised to issue summons



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,**
**At: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad**

O. A. No. 626 of 2025

Between:
Axis Bank Ltd., Applicant
And
M/s. Cream Land & Anr Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. **M/s. Cream Land Rep. by its Proprietor Mr. Rahim Lalani** Office at # 3-5-784/1/B, Ground & 4th Floor, Koti, Hyderabad - 500029.
2. **Mr. Rahim Lalani S/o.Shamshuddin** Aged About 38 Years, Occ: Business, R/o. Flat No. 303, 2nd Floor, C Block, D. No. 5-8-42/45, Nandanam Apts, Fathesultan Lane, Abids, Nampally, Hyderabad - 500001.
**Also at: Mr. Rahim Lalani** C/o. Flat No. 403, Glandle Residency, Kingkoti Road, Abids, Taj Mahal Hotel, Nampally, Hyderabad -500001. ....Defendant/s

Please take the summons in the above **O.A. No. 626/2025** filed by the applicant for recovery of money of **Rs.41,16,217.42/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** daily newspaper and posted the matter to **04/11/2025.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; (iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties; (iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **04/11/2025 at 10.30 a.m.** at **Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001,** in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **26th of September, 2025.**

(By order of the Court) Sd/- Signature of the Officer
Authorised to issue summons



**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X@SCRailwayindia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**ప్రొఫార్మా, 10-1**
**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా రైల్వే లైన్‌లు మరియు ప్రాంగణాలు గుర్తింపు పొందిన సెక్షన్ యొక్క పూర్తయిన సెక్షన్ పై ఉన్న వాటి వినియోగదారులందరికీ ఈ ప్రకటన ఇవ్వడమైనది.
**సెక్షన్ హైదరాబాద్:** మహబూబ్‌నగర్ (MBNR) to ధోన్ (DHNE) సెక్షన్ మధ్య 2x25 KV విద్యుద్దీకరణతో కొత్త BG డబుల్ లైన్ యొక్క నిర్మాణం, మహబూబ్‌నగర్ (MBNR) to మన్యంకొండ (MQN) స్టేషన్‌ల మధ్య 2x25 KV విద్యుద్దీకరణతో కొత్త BG డబుల్ లైన్ యొక్క ప్రారంభం. ప్రయాణీకుల పబ్లిక్ క్యారేజీ కొరకు-గురించి.
మహబూబ్‌నగర్ (MBNR) to మన్యం కొండ (MQN) స్టేషన్‌ల మధ్య **2x25 KV విద్యుద్దీకరణతో కొత్త BG డబుల్ లైన్** OHE లోకేషన్ నం: 112/17(Km./Ch: 112/332.40m) to 127/48 (Km./Ch.446/932.60m) నుండి దక్షిణ మధ్య రైల్వే యొక్క మహబూబ్‌నగర్ (MBNR) to మన్యం కొండ (MQN) స్టేషన్‌ల యొక్క 25000 ఓల్ట్, 50 Hz., ac ఓవర్ హెడ్ ట్రాక్షన్ వైర్‌లు 01.11.2025న లేదా తర్వాత ఎనర్జైజ్ చేయబడతాయి. ఆ రోజున మరియు అదే తేదీ నుండి ఆ ఓవర్‌హెడ్ ట్రాక్షన్ అన్నివేళలా లైన్‌గా పరిగణింపబడుతుంది. మరియు సదరు ఓవర్‌హెడ్ లైన్ సామీప్యంలోకి అధీకృతుడు కాని ఏ వ్యక్తి సమీపించడం లేదా పని చేయకూడదు.

**ప్రొఫార్మా, 10-2**
**(ACTM Para 21020, Vol II, Part I: కరక్షన్ స్లిప్ నం.32, తేది: 09.10.2020)**
**ac 25kV ట్రాక్షన్ యొక్క ప్రవేశపెట్టడం "రోడ్ వినియోగదారులకు హెచ్చరిక"**

యావన్మంది ప్రజల సమాచారం నిమిత్తం ఇందుమూలముగా క్రింది సెక్షన్‌పై 25 kV ac విద్యుత్ ట్రాక్షన్ ప్రవేశపెట్టడానికి సంబంధించి సమాచారం ప్రకటించడమైనది.
సెక్షన్ హైదరాబాద్: మహబూబ్‌నగర్ (MBNR) to ధోన్ (DHNE) సెక్షన్ మధ్య 2x25 KV **విద్యుద్దీకరణతో కొత్త BG డబుల్ లైన్ యొక్క నిర్మాణం.** మహబూబ్‌నగర్ (MBNR) to మన్యంకొండ (MQN) స్టేషన్‌ల మధ్య 2x25 KV విద్యుద్దీకరణతో కొత్త BG డబుల్ లైన్ యొక్క ప్రారంభం. ప్రయాణీకుల యొక్క పబ్లిక్ క్యారేజీ కొరకు-గురించి.
మహబూబ్‌నగర్ (MBNR) to మన్యంకొండ (MQN) స్టేషన్‌ల మధ్య 2x25 KV విద్యుద్దీకరణతో కొత్త BG డబుల్ లైన్ OHE లోకేషన్ నం: 112/17(Km./Ch: 112/332.40m) to 127/48 (Km./Ch.446/932.60m) నుండి దక్షిణ మధ్య రైల్వే యొక్క మహబూబ్‌నగర్ (MBNR) to మన్యం కొండ (MQN) స్టేషన్‌లు, రోడ్ లెవెల్ పైన 4.78m యొక్క స్పష్టమైన గరిష్ఠ ఎత్తుతో అన్ని లెవెల్ క్రాసింగ్స్ వద్ద అత్యధిక ఎత్తుతో వచ్చే లోడ్స్ కాంటాక్ట్‌లోకి రాకుండా నిరోధించడం లేదా లైవ్ ట్రాక్షన్ వైర్ ప్రమాద సామీప్యత దృష్ట్యా హైట్ గాజ్‌లు స్థాపించడమైనది.
ఇందుమూలముగా ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా లోడింగ్ వాహనాల ప్రయోజనం కొరకు నిర్దేశిత ఎత్తును పరిశీలించుకొనవలెను మరియు రోడ్ వాహనాలు తీసుకువెళ్లే లోడ్స్ ఎటువంటి పరిస్థితులలోనూ హైట్ గాజ్‌లను అతిక్రమించకూడదు.
**అతిక్రమణ అత్యధిక ఎత్తు లోడ్ వలన ప్రమాదాలు ఈ క్రింది విధంగా:-**
i) హైట్ గాజ్‌కు ప్రమాదం తత్ఫలితంగా రోడ్, రైల్వే లైన్‌లకు నిరోధం.
ii) వాహనానికి లేదా తీసుకువెళ్లే మెటీరియల్స్ లేదా సామాగ్రికి ప్రమాదం.
iii) కండక్టర్‌లకు ప్రమాద సామీప్యత లేదా కాంటాక్ట్ వలన అగ్ని ప్రమాదాలు మరియు ప్రాణాపాయాలు.

A1632 డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/I/C/SC) సికింద్రాబాద్



**पावरग्रिड**
**పవర్ గ్రీడ్**

**ప్రకటన**

1. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (టారిఫ్ రెగ్యులేషన్స్ యొక్క నియమాలు మరియు నిబంధనలు) 2024తో చదువబడే సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (వ్యాపారం యొక్క నిర్వహణ) రెగ్యులేషన్స్ 2023 యొక్క రెగ్యులేషన్ 15(1)(a) మరియు రెగ్యులేషన్ 23 క్రింద మరియు ఎలక్ట్రిసిటీ చట్టం, 2003 యొక్క 79(1)(d) సెక్షన్‌తో చదువబడే సెక్షన్ 62 క్రింద సదరన్ రీజియన్‌లో 400/220 KV, 1x500 MVA ICT (3వ)" వే కర్నాటకలో 400/220 KV హాస్సన్ సబ్‌స్టేషన్ వద్ద ట్రాన్స్‌ఫర్మేషన్ సామర్థ్యం యొక్క వృద్ధి" క్రింద హాస్సన్ సబ్ స్టేషన్ వద్ద అసోసియేటెడ్ బే మరియు ఎక్విప్‌మెంట్స్‌తో సహా 1x500 MVA, 400/220 KV ICT (3వ) కొరకు టారిఫ్ యొక్క నిర్ణయానికి పిటిషన్.
2. పైన పేర్కొనబడిన ప్రసార విధానం వలన వీరు లబ్ధిదారులు : (a) TANGEDCO (b) TSNPDCL (c) KSEB (d) TSSPDCL (e) గోవా యొక్క విద్యుచ్ఛక్తి విభాగం (f) పుదుచ్చేరి యొక్క విద్యుచ్ఛక్తి విభాగం (g) APEDCL (h) APSPDCL (i) CESC (j) MESCOM (k) BESCOM (l) GESCOM (m) HESCOM & (n) APCPDCL
3. టారిఫ్ వివరాలు :

| ఆస్తి యొక్క పేరు | హాస్సన్ సబ్-స్టేషన్ వద్ద అసోసియేటెడ్ బేలు మరియు ఎక్విప్‌మెంట్‌లతో సహా (3వ) 11x500 MVA, 400/220 KV ICT |
|---|---|
| DOCO షెడ్యూల్ | 25.04.2025 |
| DOCO (Actual) | 03.08.2025 |
| FR అనుమతి పొందిన ధర | 3972 |
| పూర్తికి అంచనా ధర (రూ.లక్షల్లో) | 3778.55 |
| సంవత్సరానికి టారిఫ్ (రూ.లక్షల్లో) | |
| 2024-25 | N. A |
| 2025-26 | 444.94 |
| 2026-27 | 742.68 |
| 2027-28 | 761.52 |
| 2028-29 | 761.87 |

PG/CC/Notice-51/Advt-65/2025-26/Vermmillion

4. టారిఫ్ నిర్ణయ నిర్ధారణ కొరకు తయారు చేయబడిన దరఖాస్తు యొక్క ఒక కాపీ, దరఖాస్తుదారుని వెబ్‌సైట్ పై www.powergrid.in వద్ద ఉంచబడినది.
5. టారిఫ్ నిర్ణయ నిర్ధారణ ప్రతిపాదనలపై దరఖాస్తులోని ఏవైనా సూచనలు మరియు అభ్యంతరాలు వుంటే ఏ వ్యక్తి అయినా లబ్ధిదారుడు అయినా సెక్రటరీ, సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్, 6వ, 7వ మరియు 8వ అంతస్తు, టవర్ బి, వరల్డ్ ట్రేడ్ సెంటర్, నౌరోజీ నగర్, న్యూఢిల్లీ-110029 (లేదా కమిషన్ యొక్క కార్యాలయము వున్న ఇతర చిరునామాకు) దరఖాస్తుదారునికి ఒక కాపీతో దాని కార్పొరేట్ కార్యాలయం చిరునామా సౌదామిని, ప్లాట్ నం.2, సెక్టార్-29, గురుగ్రామ్-122001 వద్దకు ఈ నోటీస్ ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోపుగా పంపవలెను.

ప్రదేశం : గురుగ్రామ్ సం/-
తేది : 15.10.2025 జనరల్ మేనేజర్ (కమర్షియల్)

**పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్**
(భారత ప్రభుత్వ సంస్థ)
కార్పొరేట్ కార్యాలయం : "సౌదామిని", ప్లాట్ నం.2, సెక్టార్-29, గుర్గ్రామ్-122001 (హర్యానా) టెలి: 0124-2571700-719
రిజిస్టర్డ్ కార్యాలయం : బి-9, కుతబ్ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, కటారియా సరాయ్, న్యూఢిల్లీ -110016, టెలి: 011-26560112, 26560121
వెబ్‌సైట్ : www.powergrid.in, CIN: L40101DL1989GOI038121
మహారత్న PSU

వార్త

శారీరక సామర్థ్యం ద్వారా మనకు బలం రాదు, అణచిపెట్టలేనంతటి ఆత్మబలం ద్వారానే అది లభిస్తుంది.

-మహాత్మాగాంధీ

# కనకం ఇక గగనమే!

ఒక కిలో బంగారం మనం వద్ద ఉంటే 2030 నాటికి విలువతో రోల్స్ రాయిస్ కారు కొనచ్చు. 2040లో ఒక ప్రైవేట్ విమానమే కొన వచ్చు. ప్రముఖ వ్యాపారవేత్త సియట్, ఆర్పీజీ గ్రూప్ చైర్మన్ హర్ష గోయెంకా వివరించిన పసిడి పలుకులు ఇవి. రోజురోజుకీ పెరుగుతున్న బంగారం ధర విషయం లో వస్తున్న అంచనాలివి. ఇంట్లో బోలెడంత డబ్బు మూలుగుతూ, ఎడాపెడా చేతినిండా సంపాదిస్తున్న 'నియో రిచెస్' కయితే ఈ వ్యాఖ్యలు ఎంతో ఆనందంగా చెవిన తాకుతాయి. వారు జాగ్రత్తపరు లు కనుక వారికి అదృష్టం పట్టినట్లే!. తాజా పరిస్థితుల్లో బంగారం మీద పెట్టే పెట్టుబడులకు మంచి భద్రత ఉందన్న మాట ఎవరూ కాదనలేనిది. బంగారం పెరుగుతుందో పెరగదో, ఒక వేళ తగ్గుతుందా, ఎలాంటి పరిస్థితుల్లో తగ్గుతుంది, ఎప్పుడు జాగ్రత్త పడాలి, ఎలా జాగ్రత్త పడాలి? అన్న అంశాలపై పూర్తి అంచనా ,విశ్లేషణలు అవసరం. అప్పుడే బంగారం లాంటి నిర్ణయాలు తీసుకోవచ్చు. వీటిపై ఎవరూ ఏమీ చెప్పలేకపోతున్నారు. మార్కెట్ విశ్లేషకుల సమీక్షల ప్రాతిపదికగా బంగారం పెరుగుతుందనో, తగ్గుతుందనో ఊహించడ మంటే అదొక లాటరీ భావనే. కొందరైతే సోషల్ మీడియాలో వస్తున్న కొన్ని విశ్లేషణలు గమనిస్తే కిలో బంగారం ఖరీదు బాగా తగ్గుతుంది. కనుక అంతవరకు ఆగితే ఒళ్లంతా బంగారమేనని విశ్లేషిస్తున్నారు. ఒకవేళ తగ్గితే ఆడవారికి ఊరటే. మరో పక్కన ఆకాశం పైకెగురుతున్న ధర నేలచూపులు చూసే అవకాశమే ఉండదని నిట్టూరుస్తున్నారు. అందుకోలేని ధరల గురించి చెప్పు కుని బాధపడాల్సిందే! ప్రధానంగా దుబాయ్ వంటి అరబ్ దేశాలలో, భారతదేశంలో మహిళలు బంగారాన్ని ఆభ రణాలుగా చేయించుకుని ధరించేందుకు మోజు పడ తారు. అలా బంగారాన్ని దాచుకున్న వాళ్ళకి ఇప్పుడు ఇంటి నిండా సంపదే! ఎందుకంటే కాస్త బంగారం ఉన్నా ప్రత్యామ్నాయ పెట్టుబడులకు ఉపయోగపడుతు న్నాయి. వాటిపై బ్యాంకు రుణాలిస్తున్నాయి. మానవారి అవసరాలు తీరుతున్నాయి. ఏదైనా వ్యాపారాల్లో పెట్టుబడి పెట్టాలన్నా వారిని బంగారమే నిలబడుతోంది. బంగారం మీదవచ్చే రుణ పరపతి కూడా ముఖ్యమే! సామాన్యులకు దూరమవుతున్న బంగారం సంపన్నులకు చేరువవుతోందని చెప్పలేం. ఇప్పుడు కనీవినీ ఎరుగని రీతిలో పసిడి ధరలు రికార్డుల్ని తిరగ రాస్తోంది. దేశీయ మార్కెట్లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగ, పెళ్లిళ్ల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. బుధవారం నాడు హైదరాబాద్లో రూ.1.30 లక్షలు దాటింది. మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3వేలు ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది.

ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం 99.3 శాతం స్వచ్ఛత కల 30 వేల ఎనిమిది వందల చేరింది మరోవైపు వెండి ధర కూడా 1లక్షా 55వేలు తగ్గింది పండుగ సీజన్ సందర్భంగా జువెలరీలు రిటైలర్ నుంచి డిమాండ్ పెరగడంతో ఈ పెరుగుదలకు కారణం అని చెప్తున్నారు. మార్కెట్ వర్గాల అంచనా ప్రకారం హైదరాబాద్ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.2,720 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.1,21,150 గా ఉంది. ఇక హైదరాబాద్లో కిలో వెండి ఒక్కరోజులోనే రూ.3వేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. ఏడాది క్రితం ఇదే రోజున 78వేలు ఉన్న 10 గ్రాముల బంగారం రేటు తాజాగా రూ.1.3 లక్షలకు చేరింది.2022లో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ధనత్రయోదశి రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రద మని దేశ ప్రజల విశ్వాసం. అయితే మార్కెట్లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా ఆనాటికి రేట్లు ఇంకా పెరిగిపోవచ్చన్న అంచనాలున్నాయి. ఇదే జరిగితే 24 క్యారెట్ గోల్డ్ 10గ్రాములు రూ.1లక్షా 50వేలు దాటిపోవచ్చునన్నది బులియన్ వర్గాల అంచనా. అటు వెడి ధర కూడా భారీగా పెరుగుతోంది. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి ధర రూ.1,85,763గా ఉంది. అంతర్జా తీయ విపణిలోనూ పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. ఔన్సు ధర 4.115 డాలర్లుగా ఉంది. ఔన్సు వెండి ధర 51డాలర్లు దాటింది. అమెరికా షట్డౌన్ ఎత్తివేతపై అని శ్చితి, యూఎస్ చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణా మాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలోనే గోల్డ్ వెండికి గిరాకీ విపరీతంగా ఉంటోంది. సెప్టెంబరులో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)లో నిధుల ప్రవాహం పెరిగింది. ఆగస్టులో వీటిలోకి రూ.2,190 కోట్ల పెట్టుబడులు రాగా, సెప్టెంబరులో ఈ మొత్తం నాలుగింతలై రూ. 8.363 కోట్లకు చేరింది. మరోవైపు, ధనత్రయోదశితో పాటు రాబోయే పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయ మార్కెట్లో పసిడికి మరించి డిమాండ్ ఉంటుందని మార్కెట్ సిద్ధమవుతోంది. భౌతిక రాజకీయ ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల కారణంతో ఈ ఏడాది ఇంతవరకు బంగారం ధర 67 శాతం పెరిగింది. మార్కెట్ అనిశ్చితులు ఇలాగే ఉంటే బంగారం మోజు తగ్గించుకోవడమే శ్రేయస్కరం. ఒకప్పుడు షేర్మార్కెట్ మీద ఇలాంటి అంచనాలతో జనం పెట్టుబడిపెట్టేవారు. బంగారాన్ని ఆ ఇంటి ఇల్లాలు ఆభరణంగా దాచుకుంటే సరే.ఎప్పటికీ దాని మన్నిక మారాదు. కాని పెట్టుబడుల కని బంగారం కొంటే ఒకవేళ కొన్ని విశ్లేషణలకు లోబడి ఏమాత్రం ధర తగ్గినా మనిషి దిగాలుపడతాడు.

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు ఎమర్సన్

నౌకకు అండగా నిల్చే నీళ్లే ఒక్కోసారి నౌకను తలకిందులు కూడా చేయగలవు.



తిరుక్కురళ్

# ఆహార భద్రతతోనే దేశ సంక్షేమం

**కేవలం కడుపు నింపే ఆహారంపై కాకుండా, సమతుల్యమైన, విభిన్నమైన ఆహార ప్రాధాన్యతకు దృష్టి సారించాలి. ఇందులో పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, పాలఉత్పత్తులు చేర్చబడాలి. ముఖ్య మైన విటమిన్లు, మినరల్స్తో ఆహార పదార్థాలను సుసంపన్నం చేయడం ద్వారా లోపాలను నిర్మూలించవచ్చు. పోషకమైన ఆహారం అందరికీ అందుబాటులోకి రావాలంటే వ్యవసాయ ఉత్పాదకతను పెంచాలి, పేదరికం, అసమానతలను లక్షిత జోక్యాలతో తగ్గించాలి. పోషకాహారానికి సంబంధించిన అవగాహన, విద్యను విస్తరించడం చాలాకీలకం. అలాగే సరైన ఆహార నాణ్య తను నిర్ధారించడం, ఆహార వ్యర్థాలను తగ్గించడం, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం వంటివి ఈ సంక్లిష్ట సమస్యను పరిష్క రించడానికి అత్యవ సరం. ప్రొటీన్లు అధికంగా ఉండే సోయాబీన్స్, కాయధాన్యాలు, మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తులు మొదలైన ఆహార ఉత్పత్తులను అందరికీ అందుబాటులోకి తీసుకు రావడం ద్వారా పోషకాహార లోపాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చు.**

డి.మోహన్రావు

గాలి, నీరు తర్వాత మానవ మనుగడకు అత్యంత ఆవశ్యకమైన మూడవ వనరు ఆహారం. ప్రతి పౌరుడికి వైవిధ్యమైన పోషకారం అందుబాటులో ఉంచడం, సరైన పోషణ, ఆర్థిక స్థోమత, ఆహార భద్రత కల్పించవలసిన బాధ్యత ప్రతి దేశంపై ఉంది. ప్రపంచవ్యాప్తంగా జనాభాకు సరిపడా ఆహారం ఉత్పత్తి అవుతున్నప్పటికీ, ఆకలి కేకలు మాత్రం ఆగడం లేదు. ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేక, తక్కువ ఖరీదైన, అనారోగ్యకరమైన ఆహారాలపై ఆధారపడుతున్నారు. ఈ పరిస్థితికి అనేక అంశాలు దోహదపడుతున్నప్పటికీ, వాతావరణ అననుకూలత, సంఘర్షణలు, ఆర్థిక మాంద్యం, అసమానతలు, ఆహార వ్యర్థం వంటివి ప్రధానంగా పరిగణించవచ్చు ఐక్యరాజ్యసమితి విడుదల చేసిన 'ప్రపంచ ఆహార పోషకాహార స్థితి సోఫీ 2025' నివేదిక ప్రకారం, 2024లో ప్రపంచ జనాభాలో 8.2 శాతం అంటే దాదాపు 67.3 కోట్ల మంది దీర్ఘకాలిక ఆకలితో సతమతమవుతున్నారు. 2030 నాటికి ఈ సంఖ్య 51.2 కోట్లకు తగ్గవచ్చని అంచనా. ఇందులో 60 శాతం మంది ఆఫ్రికాలో కేంద్రీకృతం కావచ్చు అని నివేదిక పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా 280 కోట్లకు పైగా ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేని స్థితిలో ఉన్నారు. ఈ పరిస్థితి పోషకాహార లోపానికి ప్రధాన కారణంగా పరిణమించింది. ప్రతీ ఒక్కరూ సరిపడా ఆహారం తీసుకునే హక్కును మానవ హక్కుగా గుర్తించారు. ఈ సందర్భంగా, వ్యవసాయ ఆహార ఉత్పత్తిని వృద్ధి చేయడం, అందరికీ ఆహార భద్రత కల్పించడం, పోషకాహార లోపాన్ని తగ్గించడం, దానివల్ల సంభవించే మరణాలను నివారించడం, ఆహార వ్యర్థాన్ని కనిష్ఠం చేయడం వంటి లక్ష్యాలను చేరుకోవడానికి ప్రతి దేశం కృషి చేయాలి. ఈ దిశగా ప్రభుత్వేతర ప్రయత్నాలకు కూడా ప్రోత్సాహం అందించాలి. సోఫీ నివేదిక తెలిపిన దాని ప్రకారం మన దేశంలో 17.20 కోట్ల మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. 2006లో 24.3 కోట్ల మందితో పోలిస్తే ఇది మెరుగుదల అయినప్పటికీ,మనదేశం ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా 48వ స్థానంలో, ఆసియాలో 7వ స్థానంలో ఉంది. సుమారు 42.9మంది ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నారు. ఆహార ధరలు, కొనుగోలు శక్తి మధ్య ఉండే అంతరం పెరగడమే దీనికి కారణం, ఇది దీర్ఘకాలిక ఆహార అభద్రతను సూచిస్తోంది. పోషకాహార లోపం ఇతర లక్షణాలను పరిశీలిస్తే, 18.7 శాతం మంది అంటే సుమారు 2.1 కోట్ల మంది పిల్లలు తక్కువ బరువుతో ఉన్నారు. అలాగే సుమారు 3.74 కోట్ల మంది పిల్లలు వయస్సుకు తగ్గ ఎత్తు లేకపోవడం దీర్ఘకాలిక పోషకాహార లోపానికి నిదర్శనం. 15-49 ఏళ్ల మహిళల్లో 53.7శాతం అంటే సుమారు 20.3కోట్ల మందికి రక్తహీనత పీడిస్తోంది. ఈ విషయంలో మనదేశం ప్రపంచంలోనే నాల్గవ స్థానంలో ఉంది.ఒకవైపు పోషకాహార లోపం తీవ్రంగా ఉండగా, మరో వైపు అధిక పోషకాహారం సమస్య కూడా పెరుగుతోంది. అధిక బరువు ఉన్న పిల్లలు 42 లక్షల మంది ఉన్నారు. గత దశాబ్దంలో స్థూలకాయం ఉన్న పెద్దల సంఖ్య రెట్టింపు అయి, ఇప్పుడు 7.14 కోట్లకు చేరుకుంది. వయస్సుకు తగ్గ ఎత్తు లేకపోవడం వలన మానసిక అభివృద్ధి కుంటుపడి, విద్యా విషయక పనితీరు తగ్గుతుంది. మరోవైపు, ఎత్తుకు



తగ్గ బరువు లేకపోవడం రోగనిరోధక శక్తిని బలహీనపరిచి, వ్యాధుల తీవ్రతను పెంచుతుంది. ఇక అధిక బరువు వలన హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఎక్కువవుతుంది. సరసమైన, ఆరోగ్యకరమైన ఆహారాల అందుబాటు లోపం దేశం అంతటా విస్తరించి ఉంది. దేశజనాభాలో 60శాతం పైగా వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ ఉత్పాదకత తగ్గడం, జనాభా పెరుగుదల వలన వ్యవసాయ భూములు తగ్గిపోవడం వంటి సవాళ్లను ఈ రంగం ఎదుర్కొంటోంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాల వల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలోని కొన్ని దేశాలలో కరవు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు.అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. ఆర్థిక సమస్యల కారణంగా దేశంలోని అనేక కుటుంబాలలో, ముఖ్యంగా పిల్లలకు, పోషకాహారం అందుబాటులో ఉండటం లేదు. పోషకాహార లోపం, ఆహార అభద్రత ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉన్నాయి. పోషకాహార వైరుధ్యానికి మూల కారణాలను పరిశీలిస్తే దేశం ఆహార ఉత్పత్తిలో ముందంజలో ఉన్నప్పటికీ, మెజారిటీ ప్రజలు పోషక విలువలున్న పండ్లు, కూరగాయలు, పప్పులు, పాల ఉత్పత్తులు వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేకపోవడమే మనదేశంలో పోషకాహార వైరుధ్యాన్ని సూచిస్తోంది. పేదరికం కారణంగా కోట్ల మంది ప్రజలు కేవలం అధిక క్యాలరీలున్న బియ్యం, గోధుమల వంటి ప్రధాన ఆహారధాన్యాలపై మాత్రమే ఆధారపడక తప్పడం లేదు. దీనివల్ల వారికి తగినన్ని విట మిన్లు, ఖనిజాలు అందక 'దాగిఉన్న ఆకలి'అనే సమస్య ప్రబలుతోంది. ముఖ్యంగా లింగ అసమానత వలన, కుటుంబంలో మహిళలు, బాలికలకు ఆహారపంపిణీలో వివక్ష ఏర్పడి వారి ఆరోగ్యం దెబ్బతింటోంది. మరోవైపు, అపరిశుభ్రత, సరియైన పారిశుధ్య లోపంవల్ల ప్రజలు తరచుగా వ్యాధుల బారినపడుతూ, తీసుకునే ఆహారంలోని పోషకా లను శరీరం సరిగా గ్రహించలేకపోతోంది. ఆహారం, పోషక భద్రతకు సంబంధించిన పథకాలు మనదేశంలో అత్యంత కీలకమైనవి. వాటిలో ప్రధానమైనవిపరిశీలిస్తే జాతీయ ఆహార భద్రతాచట్టం ప్రధానమైంది. దీనికింద పేదవారికి చౌకదుకాణాల ద్వారా చాలా తక్కువ ధరకే ఆహార ధాన్యాలను అందిస్తున్నారు. పీఎం పోషణ్ పథకం బడికెళ్ళే పిల్లలందరికీ ఉచితంగా వేడి భోజనం అందిస్తోంది. పోషణ్ అభియాన్ అనేది పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్నితగ్గించడానికి దృష్టి సారించిన జాతీయ మిషన్. మనదేశం ఎదుర్కొంటున్న పోషకాహార వైరుధ్యాన్ని పరిష్కరించడానికి సమగ్రమైన, బహుళ అంచెల వ్యూహాలు తప్పనిసరి. కేవలం కడుపు నింపే ఆహారంపై కాకుండా, సమతుల్యమైన, విభిన్నమైన ఆహార ప్రాధాన్యతకు దృష్టి సారించాలి. ఇందులో పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, పాలఉత్పత్తులు చేర్చబడాలి. ముఖ్యమైన విటమిన్లు, మినరల్స్తో ఆహార పదార్థాలను సుసంపన్నం చేయడం ద్వారా లోపాలను నిర్మూలించవచ్చు. పోషకమైన ఆహారం అందరికీ అందుబాటులోకి రావాలంటే వ్యవసాయ ఉత్పాదకతను పెంచాలి, పేదరికం, అసమానతలను లక్షిత జోక్యాలతో తగ్గించాలి. పోషకాహారానికి సంబంధించిన అవగాహన, విద్యను విస్తరించడం చాలాకీలకం. అలాగే సరైన ఆహార నాణ్య తను నిర్ధారించడం, ఆహార వ్యర్థాలను తగ్గించడం, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం వంటివి ఈ సంక్లిష్ట సమస్యను పరిష్కరించడానికి అత్యవ సరం. ప్రొటీన్లు అధికంగా ఉండే సోయాబీన్స్, కాయధా న్యాలు, మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తులు మొదలైన ఆహార ఉత్పత్తులను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పోషకాహార లోపాన్ని సమర్థవంతంగా నియంత్రించవచ్చు. •

# నైపుణ్యలేమితో యువత ఇబ్బందులు!


బి.మధుసూదన్ రెడ్డి

పదిహేను నుంచి ఇరవైనాలుగేళ్ల ఏండ్ల వయస్సు కలిగిన ప్రపంచ యువత చదువులు, కొలువులు లేదా నైపుణ్యాభివృద్ధి శిక్షణల్లో తప్పనిసరిగా నిమగ్నం కావాలి. దానికి విరుద్ధంగా చదువులు, కొలువులు లేదా నైపుణ్య శిక్షణలు లేకుండా నేటి యువశక్తి నిర్వీర్యం కావడం ప్రపంచ మానవాళికే శాపంగా మారే ప్రమాదం ఉందని ఐఎల్ఓ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. గత నాలుగు ఏండ్లుగా ప్రపంచ కార్మిక మార్కెట్లో యువత భాగస్వామ్యం పెరగడంతో పాటు రానున్న రెండేళ్ళలో కూడా మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. గ్లోబల్ ఎంప్లాయిమెంట్ ట్రెండ్స్ నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా కోవిడ్ అనంతరం 15 -24 ఏండ్ల యువత చదువు, కొలువు లేదా శిక్షణల్లో ఏదీ చేయకుండా ఖాళీగా ఉంటూ నేడు పెద్ద ప్రపంచ సమస్యగా మారుతున్నదని విశ్లేషిస్తున్నారు.ఎలాంటి ప్రయోజనకరమైన పనులకు దూరంగా నిష్క్రియాత్మకంగా తిరుగుతున్న యువతను "నాట్ ఇన్ ఎంప్లాయిమెంట్, ఎడ్యుకేషన్ ఆర్ ట్రేనింగ్, ఎన్ఈఈటీ (ఉద్యోగం, చదువు లేదా శిక్షణల్లో లేనివారు)" వర్గంగా భావించి అధ్యయనం చేశారు. 2023లో 13 శాతంగా నమోదైన నిరుద్యోగ రేటుతో 64.9 మిలియన్ల యువత ఉండగా 2019లో 13.8 శాతంగా గమనించబడింది. 2024లో నిరుద్యోగ రేటు 12.8 శాతానికి తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా అరబ్ స్టేట్స్, తూర్పు ఆసియా, ఆగ్నేయ ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాల నిరుద్యోగ రేటు 2019తో పోల్చితే 2023లో అధికంగా కనిపించడం విచారకరం. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో గౌరవప్రదమైన ఉద్యోగాల కొరతతో నీట్ విభాగంలో యువత కొట్టుమిట్టాడుతున్నట్లు తెలుస్తున్నది.2023లో ప్రతి ఐదుగురిలో ఒక్కరు, అనగా దాదాపు 20 శాతం వరకు ప్రపంచ యువత నీట్ స్థాయిలో ఉన్నట్లు తెలుతున్నది. మహిళల్లో దాదాపు 33.33 శాతం వరకు, అనగా ప్రతిముగ్గురిలో ఒక్క మహిళ నీట్ దుస్థితిలో ఉన్నట్లువిధితం అవుతున్నది. నీట్ కెటగిరీలో జింబాబ్వే యువత 32.2 శాతం, భారత్ 23.5 శాతం, నైజీరియా 13.9 శాతం, యూకే 12.8 శాతం, ఫ్రాన్స్ 11.8 శాతం, యూఎస్ 11.2 శాతం, జర్మనీ 7.5శాతం, చైనా 5.9 శాతం యువత ఉన్నట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. గౌరవప్రదమైన, అర్హతకు తగిన ఉద్యోగ ఉపాధులు లేక ప్రపంచ యువత అయోమయం, నిరాశానిస్పృహాల్లో మగ్గుతున్నారని ఐఎస్ఓ నివేదిక వెల్లడిస్తున్నది. యువకులతో పోల్చితే యువతులు ఉద్యోగ సాధనలో వెనుకబడి ఉండడం (2023లో మాత్రం యువకుల నిరుద్యోగ రేటు 12.9శాతం, యువతులకు 13 శాతం) గమనించారు. ప్రపంచవ్యాప్తంగా నీట్ యువతలో యువతులకు 28.1 శాతం, యువకులకు 13.1శాతం నిరుద్యోగ రేటు నమోదు అయ్యింది.2024లో ప్రపంచ నిరుద్యోగ రేటు కొంతపెరగవచ్చనే అంచనాలు మన కలవరానికి కారణం అవుతున్నాయి. అధిగమిస్తూ నేటి ప్రపంచ యువత తమ నైపుణ్యాలు పెంచుకుంటూ, ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఆకర్షణీయ ఉద్యోగాల్లో స్థిరపడడానికి ప్రణాళికలు అమలు పరుచుకోవాలని, ప్రభుత్వాలు కూడా ఈ దిశగా పటిష్ట అడుగులు వేయాలని సూచిస్తున్నారు. 2023-24 వివరాల ప్రకారం 15 ఏండ్లు దాటిన యువత లేబర్ఫోర్స్ పార్టిసిపేషన్ రేటు 60.1 శాతంగా నమోదు కావడం గమనించాల్సిన అంశం. అధిక ఆదాయం కలిగిన అభివృద్ధి చెందిన దేశాల్లో 17 శాతం యువత తాత్కాలిక ఉద్యోగాల్లో ఉండగా, 76 శాతం యువత శాశ్వత ఉద్యోగాల్లో స్థిరపడ్డట్లు తెలుస్తున్నది. మధ్య ఆదాయ దేశాల్లో 17శాతం స్వయం ఉపాధుల్లో, 22 శాతం తాత్కాలిక ఉద్యోగాల్లో, 57శాతం శాశ్వత ఉద్యోగాల్లో పని చేస్తున్నట్లు తేలింది. రానున్న ఈ సంక్షోభాన్ని గుర్తించి నేటి యువతను సన్మార్గంలోకి తీసుకువచ్చి, ప్రపంచ మానవాళి అభివృద్ధికి దోహదపడే విధంగా మలుచుకోవడానికి అన్నివర్గాలు సమిష్టి కృషిచేయాలి.యువతలో నైపుణ్యం పెంపొందించే చదువులు అందుబాటులో ఉండాలి. •

# అమ్మతనానికి అనేక సవాళ్లు!

యేచన్ చంద్ర శేఖర్

సృష్టిలో ప్రతి ప్రాణికీ జన్మప్రదాత అమ్మ. ప్రసవ వేదన పడేది అమ్మ. ప్రాణ ప్రతిష్ట పోసేది అమ్మ. ప్రతి స్త్రీ జీవితంలో మాతృత్వం అనేది ఒక దివ్య మధురానుభూతి. పెళ్ళైన ప్రతి జంట కాలానుగుణంగా తల్లిదండ్రులు కావాలని కలలు కనడం సర్వసాధారణం. అయితే, మారిన జీవనశైలి, ఉరుకులు పరుగుల పోటీ జీవితంలో మానసిక ఒత్తిడి, పర్యావరణ కాలుష్యం లాంటి కారణాలతో కొంత మంది జంటల ఈ కల అంత సులభంగా సాకారం కావడం లేదు. ఇటీవలి కాలంలో వంధ్యత్వ శాతంలో పెరుగుదల, గర్భధారణను ఆలస్యం చేస్తున్న జంటల సంఖ్య పెరుగుదల, పెరుగుతున్న అవగాహన కారణంగా ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) ఇతర సహాయక పునరుత్పత్తి సాంకేతికతలకు (ఏఆర్టి) డిమాండ్ పెరుగుతోంది. కాగా, భారతదేశంలో వంధ్యత్వ సమస్యతో బాధపడుతున్న జంటల కోసం ఇన్విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) అత్యంత ప్రజాదరణ పొందిన అధునాతన వంధ్యత్వ చికిత్స. భారతదేశంలో ప్రధానంగా ప్రైవేట్ రంగం ద్వారా వంధ్యత్వ చికిత్సలు అందుబాటులో ఉన్నప్పటికీ సామాన్యులకు వాటి లభ్యత గణనీయంగా తగ్గిపోతోంది. అధిక ఖర్చులు, ప్రభుత్వ రంగ సేవల కొరత, పట్టణ, గ్రామీణ మౌలిక సదుపాయాల మధ్య విస్తృత అంతరం దీనికి ప్రధాన కారణం. ఈ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇటీవలి కాలంలో ప్రభుత్వ చొరవతో మారుతున్న నిబంధనలు, ప్రజలలో పెరుగుతున్న అవగాహనతో పరిస్థితిలో కొంత ఆశావహ మార్పు గోచరిస్తున్నప్పటికీ ముఖ్యమైన అడ్డంకులు అలాగే అపరిష్కృతంగా కొనసాగుతున్నాయి. ఇటీవలి గణాంకాల ప్రకారం, భారతదేశంలోని దదాపు 27.5 మిలియన్ల వంధ్య జంటలలో ఒక శాతం ఐవిఎఫ్ సహా సహాయక పునరుత్పత్తి సాంకేతికతను (అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ) ఆశ్రయిస్తారు. 2025లో భారతీయ ఐవిఎఫ్ మార్కెట్ వేగంగా వృద్ధి చెందుతుండగా, దేశవ్యాప్తంగా 2,500 కంటే ఎక్కువ సంతానోత్పత్తి కేంద్రాలు మెట్రో నగారాలలో (ఢిల్లీఎన్సిఆర్, ముంబై, అహ్మదాబాద్, చెన్నై, కోల్కతా, హైదరాబాద్, బెంగళూరు పూణే) కేంద్రీకృతమై ఉన్నాయి. ఇన్విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) అనుసరించే చాలా మంది మహిళలలో గర్భధారణ విజయవంతం అయ్యేందుకు సాధారణంగా రెండు నుండి మూడు చక్రాలు (సైకిల్స్) అవసరం అవుతుంది. అయితే స్త్రీ వయస్సు, రోగ నిర్ధారణ, ఆరోగ్యపరిస్థితి వంటి అంశాలు చక్రాల సంఖ్యను గణనీయంగా ప్రభావితం చేస్తాయి. సగటున, ప్రతి ఐవిఎఫ్ చక్రం చికిత్సకు దాదాపు రూ.70,000 నుండి రూ.1,25,000 వరకు ఖర్చవుతుంది. కాగా ఈ మొత్తం ఆసుపత్రి నుండి ఆసుపత్రికి మారుతూ ఉంటుంది. భారతదేశంలో ప్రపంచస్థాయి సంరక్షణ, అధిక విజయ రేటును అందించే అనేక అగ్రశ్రేణి ఐవిఎఫ్ కేంద్రాలు గల ఉత్తమ



నగరాల్లో ఢిల్లీ ఒకటిగా నిలుస్తుంది. భారతదేశంలోని2022 సరోగసీ (నియంత్రణ)చట్టం దోపిడీని నిరోధించడమే లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, సంతానోత్పత్తి లేక నిరాశానిస్పృహలకు గురైన జంటలు, దుర్బల మహిళలను దోపిడీ చేసే అక్రమ శిశువుల అక్రమ రవాణా పథకాలు దేశంలో అప్పుడప్పుడూ బయటపడుతూనే ఉన్నాయి. ఐవిఎఫ్, సరోగసీ (అద్దె గర్భం) ముసుగులో పనిచేసే నేరపూరిత నెట్వర్క్లు తప్పుడు పత్రాలను సృష్టించి పెద్దమొత్తంలో డబ్బుకు అక్రమ రవాణా చేయబడిన శిశువులను విక్రయిస్తాయి. భారతదేశంలో పుట్టబోయే బిడ్డకు సరోగెట్ తల్లితో జన్యుపరమైన సంబంధం లేకుండా తల్లిదండ్రుల గుడ్డు, వీర్య కణాలను ఉపయోగించి ప్రయోగశాలలో పిండాన్ని తయారు చేసి తర్వాత ఆ పిండాన్ని సరోగెట్ తల్లి గర్భంలో ప్రవేశపెట్టే గెస్టేషనల్ సరోగసీ", సరోగెట్ తల్లి గుడ్డును తండ్రి వీర్యకణంతో ఫలదీకరణం చేసే ట్రెడిషనల్ సరోగసీ" పద్ధతుల ద్వారా తల్లిదండ్రులయ్యే అవకాశం ఉంది. అయితే, ట్రెడిషనల్ సరోగసీ పద్ధతిలో సరోగెట్ తల్లికి పుట్టే బిడ్డతో జన్యుపరమైన సంబంధం ఉండడంతో న్యాయపరమైన చిక్కులు ఉండే అవకాశం ఉంది. కాబట్టి ఈ విషయంలో ముందుగానే న్యాయపరమైన జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి. సరోగసీ (నియంత్రణ) చట్టం, 2021 వాణిజ్య సరోగసీని నిషేధించేందుకు, నైతిక ప్రమాణాలను స్థాపించడానికి మహిళలను ఆర్థిక దోపిడీ నుండి రక్షించడానికి రూపొందించబడింది. భారతదేశంలో వాణిజ్య సరోగసీ ప్రక్రియను నిషేధించినందున, ఇప్పుడు అది అక్రమ మార్గంలో దుర్వినియోగం అవుతోంది. సంతానం లేని భారతీయ జంటలకు పరోపకార ఏర్పాట్లకు పరిమితం చేయాల్సి న ఈ చట్టం, దోపిడీని తొలగించడానికి బదులుగా దుర్బల మహిళలకు మరింత ప్రమాదకరంగా పరిణమించింది.పారదర్శక నియంత్రణ లేకపోవడం వలన ప్రధానంగా స్వల్పాదాయ నేపథ్యం నమోదుకాని దాతల ద్వారా మహిళలు ఐవిఎఫ్ దుర్వినియోగానికి గురవుతుంటారు. తమ ఆర్థిక అవసరాలను తీర్చుకునేందుకు మహిళలు తమ అండాలను అమ్ముకునేలా మధ్యవర్తులు వారిని ప్రలోభపెట్టి బలవంతం చేస్తారు. పని పూర్తయినతరువాత కొందరు మధ్యవర్తులు క్లినిక్లుసదరు మహిళలకు ఎంతో కొంత ముట్టచెప్పి ఒప్పందం కుదుర్చుకున్న మొత్తాన్ని చెల్లించకుండా దాట వేస్తారు. గర్భధారణ విజయావకాశాలను పెంచడానికి, కొన్ని క్లినిక్లు బహుళ పిండ బదలీలను నిర్వహించడం, హార్మోన్ చికిత్సల దుష్ప్రభావాలను పూర్తిగా వివరించకపోవడం వలన పిండదాతలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంటుంది. సరైన పరిహారం లభించని పిండదాతలు తరచుగా ఐవిఎఫ్ ప్రక్రియానంతరం ఉత్పన్నమయ్యే సమస్యలకు అవసరమైన తదుపరి సంరక్షణను భరించలేరు. సికింద్రాబాద్లోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా సరోగసీ ప్రక్రియ ద్వారా బిడ్డను పొందిన జంట అనుమానం వచ్చి డిఎన్ఏ పరీక్ష నిర్వహించగా, వారికి అందించబడిన బిడ్డతో వారికి జీవసంబంధమైన సంబంధం లేదని తేలింది. విషయాన్ని వారు జూలై 2025లో పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసుల విస్తృత దర్యాప్తులో అది బహుళ సంవత్సరాల రాకెట్టును బహిర్గతం చేసింది. పోలీసుల ప్రకారం, క్లినిక్ యజమాని ఐవిఎఫ్ బదులు సరోగసీకి జంటను ఒప్పించి, సరోగసీ నిర్వహించకుండానే రూ.35 లక్షలు వసూలు చేశారు.వాస్తవానికి, సరోగసీ ప్రక్రియలను నిర్వహించకుండానే తరచుగా పేదకుటుంబాల నుండి ఏజెంట్లద్వారా నవజాత శిశువులను కొనుగోలు చేసి సంతానం లేని జంటలకు లక్షాల్లో విక్రయించింది. •

# ప్రజావాక్కు



### సమాజం ఆలోచించాల్సిన సమయం

**హర్యానాలో** ఐపీఎస్ అధికారి ఆత్మహత్య ఘటన మనసును కలిచివేసింది. ఒక ఉన్నతాధికారి ఇంతటి పరిస్థితుల్లో జీవితం ముగించుకోవడం మన సమాజం, ప్రభుత్వ వ్యవస్థల పనిచేసే స్థితిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇది పరిపాలనా వ్యవస్థలో ఉన్నఒత్తిళ్లు, రాజకీయ జోక్యాలు, అన్యాయాల వల్ల ఏర్పడిన దుస్థితిని ప్రతిబింబిస్తుంది. ఈ ఘటనపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందన సమయోచితంగా అనిపించింది. ఆయన హర్యానా ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ, బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం మద్దతుగా నిలవడం మానవతాదృక్పథాన్ని సూచిస్తోంది.ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వాలు కేవలం పరామర్శలు కాకుండా, వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలి. ఇది సమాజం మొత్తం ఆత్మ పరిశీలన చేయాల్సి న సమయం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### గురుకుల విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

**రాష్ట్ర** గిరిజన శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ మేను, మెస్ హాల్ చిన్న తరగతి విద్యార్థులతో కాకుండా వేర్వేరుగా ఉండాలి. హైస్కూల్, ఇంటర్ మీడియట్, డిగ్రీ వేరు వేరుగా ఉండాలి. ఈ డిగ్రీ కళాశాలలుసాంక్షన్ ఒక చోట తరగతులు మరో చోట జరగడం వలన సాంకేతిక సమస్యలు వస్తున్నాయి. సిబ్బంది విభజనచేసి డిగ్రీమేను,మెస్ తరగతులుసాంక్షన్ అయినా సొంత స్థలంలో ఉండేవిధంగా ప్రభుత్వం కృషి చేయాలి. రాష్ట్ర గిరిజన గురుకుల డిగ్రీసెక్రటరీ తగిన చొరవ తీసుకొని పేదగిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

### మూగ జీవులపై ప్రేమ చూపండి

మూగ జీవులను రక్షించండి అంటూ గోలపెడుతున్న ఈ మానవతావాదులు, ఈ జంతు ప్రేమికులకు ఆ వీధి కుక్కల విహారం వల్ల ఎంత మంది పసిపిల్లల ప్రణాలకు హానికరం వస్తోందో, ఎంతమంది రేబిస్ వాత పడి బాధ పడుతున్నారో కనబడుట లేదా. ఇటువంటి సమయంలో సుప్రీం కోర్ట్ వారి వాత కొంతవరకూ ఎంతో సమంజసం. జంతు జాలంపై మక్కువ చూపేవారిని ఒక డాగ్స్ క్లబ్గా ఏర్పడి చక్కగా చూసుకోమంటే ఒక్కడు మళ్ళీ కనపడడు.

- జి. సీతారామయ్య, హైదరాబాద్

### ఇవేస్ట్ సంక్షోభం

**ప్రస్తుతం** మన దేశం ఎదుర్కొంటున్న అత్యంత ఘోరమైన ప్రమాదం ఇవేస్ట్సంక్షోభం. సాంకేతిక విప్లవం మన జీవితాన్ని సులభతరం చేసినా, అదే విప్లవం ఇప్పుడు మన ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని ముప్పు పొంచే స్థితికి తెచ్చింది. స్మార్ట్ఫోన్లు, టీవీలు, ల్యాప్టాప్లు వంటి పరికరాల తక్కువ జీవితకాలం, నిరంతర సాంకేతిక నవీకరణలతో వీటన్నీ వేగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలుగా మారుతున్నాయి.తాజా గణాంకాల ప్రకారం, చైనా, అమెరికా తరువాత భారతదేశం ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అంచనా ప్రకారం 2024-25 నాటికి ఇవేస్ట్ ఉత్పత్తి దాదాపు 14 లక్షలమెట్రిక్ టన్నులకు చేరింది. వీటిలో సుమారు 70 మాత్రమే అధికారికంగా రీసైకిల్ అవుతుండగా, మిగతా వ్యర్థాలు అసంఘటిత రంగంలోప్రమాదకరంగా కాల్చబడుతున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజల కోసం పోరాటం

**వెనిజులా** సామాజిక కార్యకర్త మారియాకు నోబెల్ శాంతి బహుమతి లభించడం ప్రజాస్వామిక వాదులందరి విజయం అయితే తన చారిత్రక ఆనవాళ్లను తన వారసత్వపు విలువల నుండి పాఠాలునేర్చిన మారియా వెనిజులాలో ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ప్రజాస్వామిక పవనాలు స్వేచ్ఛగా వీచే విధంగా పోరాటం చేస్తున్నారు.ఆమెఒక్కరి ఆధిపత్యంమాత్రమే చెల్లుబాటు కావాలె అని కోరుకోలేదు. ఆమె సమూహ అధికారాన్ని కోరుకున్నారు. వెనిజులాలో ఆమె వాళ్ళ ప్రజల మధ్యనే ఉండి ప్రజాస్వామిక సామ్యవాదం సాధించే దిశగా పోరాటం చేస్తున్నారు.

-భారత అవినాష్, జనగామ

### అన్నిటికి అమెరికానే ఆధారమా?

మన దేశంలో విద్య నుండి ఉద్యోగం వ్యాపారం అన్నీ రంగాలు అమెరికా పై ఆధారపడుతున్నాయి. మన దేశంలో చదివి విదేశంలోఉద్యోగం.మన దేశంలో గ్రాడ్యుయేట్ అమెరికాలో ఉన్నత విద్య.అమెరికాలో వరుడితోనే వివాహం.ఇలాప్రతిదీ అమెరికాపై ఆధార పడుతున్నాం. వ్యాపార ఎగుమతులు దిగుమతులకు కూడా ఆ దేశంపైనే విపరీతంగా ఆధార పడిన మనం ఇప్పుడు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదు అనే పరిస్థితిలోఉన్నాం. కావునా ఇకనైనా అమెరికా పై అతిగా ఆధార పడవద్దు. ప్రపంచంలో అనేక దేశాలున్నాయి అని గ్రహించాలి.

- పి.సాయినాథ్, కర్నూలు

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)



# 48 గంటల కాల్పుల విరమణకు పాక్ తాలిబన్ల అంగీకారం

### ఆఫ్ఘాన్ బోర్డర్‌లో తెగబడిన పాకిస్థాన్ దళాలు

#### తెల్లవారుజామున భీకరదాడులు

**పెషావర్, అక్టోబరు 15:** ఆఫ్గన్‌పాక్ సరిహద్దుల్లో జరుగుతున్న దాడులకు తాత్కాలిక విరామం లభించింది. రెండు వైపులా అటు పాక్ దళాలు ఇటు ఆఫ్గన్ తాలిబన్ పాలకులు కూడా 48 గంటలపాటు కాల్పుల విరమణకు అంగీకరించారు. బుధవారంసాయంత్రం 5.30 గంటలనుంచి ఈ ఒప్పందం అమలులోకి వస్తుందని పాక్ సర్కార్ప్రకటించింది. తాజాగా జరిగిన దాడుల్లో ఒకరిపైకి ఒకరు తీవ్రస్థాయిలో కాల్పులుజరపడంతో డజనుకుపైగా పౌరులు,అ దే సంఖ్యలో ఆర్మీ దళాల సభ్యులు చనిపోయారు. మొత్తం ఈ వారంతంలోనే 50 మందివరకూ చనిపోయినట్లు తెలిసింది. దీనితో అటు పాక్ సైన్యం, ఇటు తాలిబన్లు ఇరువురు కూడా పరస్పరం స్వల్ప విరామానికి అంగీకరించారు. రెండువైపులా కూడా చర్చల ద్వారానే సానుకూల పరిష్కారానికి మొగు చూపించడంవల్లనే ఈ అవగాహనకు రావడం జరిగిందని పాక్ విదేశాంగశాఖ ప్రకటించింది. 2600 కిలోమీటర్ల సరిహద్దు పొడవునా ఇక రానున్న రోజుల్లో కాల్పులు హింసను నివారించేందుకే ఈ విరమణ అవగాహనను రావడంజరిగిందని, వెంటనే చర్చలు ప్రారంభించి సానుకూల పరిష్కారం కనుగొనాలన్నదే పాక్ అభిమతమని వెల్లడించింది. కాబూల్లో 2021లో తాలిబన్ల పాలన చేపట్టినప్పటినుంచి పాక్ సరిహద్దుల్లో ఎడతెగని కాల్పులు జరుగుతూనే ఉన్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని కుర్రం సెక్టార్‌లో ఈ తెల్లవారుజామున ఇరు దేశాల సైనికుల మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ దాడుల్లో ఆఫ్గన్ సైన్యానికి చెందిన పలు ట్యాంకులను, సైనిక పోస్టులను ధ్వంసమైనట్లు పాకిస్తాన్ వెల్లడించింది. పాక్ భద్రతా వర్గాల సమాచారం ప్రకారం ఆఫ్గన్ తాలిబన్ దళాలు, తెహ్రీక్ఇతాలిబన్ పాకిస్తాన్ (టీటీపీ) ఉగ్రవాదులు కలిసి తమ సైనిక పోస్టులపై ఎలాంటి రెచ్చగొట్టే చర్యలు లేకుండా కాల్పులకు తెగబడ్డారని పాకిస్తాన్ ఆరోపించింది. దీంతో పాక్ బలగాలు ఎదురుదాడుల్లో ఆఫ్గన్ సైనిక పోస్టులు తీవ్రంగా దెబ్బ తిన్నాయని, ఒక ట్యాంకు మంటల్లో కాలిపోయిందని, దీంతో తాలిబన్ సైనికులు తమ స్థావరాల నుంచి పారిపోయారని పాక్ మీడియా పేర్కొంది. మరో ఆఫ్గన్ పోస్టును, ట్యాంకును కూడా నాశనం చేసినట్లు తరువాత వెల్లడించింది. ఆఫ్గనిస్తాన్‌లోని ఖోస్ట్ ప్రావిన్స్ డిప్యూటీ పోలీస్ ప్రతినిధి తాహిర్ అహ్రార్ ఈ ఘర్షణలను ధ్రువీకరించినప్పటికీ, పూర్తి వివరాలను వెల్లడించలేదు. ఈ వారంలో ఇరు దేశాల మధ్య కాల్పులు జరగడం ఇది రెండోసారి. గత శనివారం నుంచి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరాయి. ఆ ఘర్షణల్లో తమ సైనికులు 23 మంది మరణించారని, ప్రతిగా 200 మందికి పైగా తాలిబన్, అనుబంధ ఉగ్రవాదులను హతమార్చామని పాకిస్తాన్ ప్రకటించింది. అయితే, తమ భూభాగంపై పాక్ దాడులకు ప్రతీకారంగా 58 మంది పాక్ సైనికులను చంపినట్లు కాబూల్ తెలిపింది. సౌదీ అరేబియా, ఖతార్ దేశాలు జోక్యం చేసుకున్నప్పటికీ ఉద్రిక్తతలు చల్లారలేదు. దీంతో ఇరు దేశాల మధ్య అన్ని సరిహద్దు క్రాసింగ్‌లను ఇప్పటికే మూసివేశారు. తమ దేశంలో దాడులకు పాల్పడుతున్న టీటీపీకి ఆఫ్గనిస్తాన్ ఆశ్రయం కల్పిస్తోందని పాకిస్తాన్ ఆరోపణలను కాబూల్ ఖండిస్తూ వస్తోంది.

# బీహార్‌లో పార్టీల సిగపట్లు

- మహాకూటమిలో కొలిక్కిరాని సీట్ల సర్దుబాటు - 57మందితో జెడియు తొలి జాబితా విడుదల - బిజెపి రెండో జాబితాలో సింగర్ మైథిలికి చోటు
- ఎల్‌జెపి నాలుగు స్థానాలకు అభ్యర్థుల ప్రకటన - రాఘోపూర్‌లో తేజస్వి యాదవ్ నామినేషన్, పోటీ చేయట్లేదు: ప్రశాంత్ కిశోర్ స్పష్టీకరణ
- నేటి నుంచి నితీశ్ కుమార్ ప్రచారం షురూ - నమో యాప్ ద్వారా పార్టీ శ్రేణులతో మోడీ భేటీ

**పాట్నా, అక్టోబరు 15:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పార్టీల మధ్య సీట్ల సర్దుబాబు ఇంకా కొలిక్కిరాలేదు. ఎన్‌డిఎలో సర్దుబాటు కుదిరినా, కేటాయించిన సీట్లపై ఇటు చిరాగ్ పాశ్వాన్, అటు జితిన్ మాంఝీ అసంతృప్తితో ఉన్నారు. తాజాగా తాము కోరుతున్న స్థానాలలో జెడియు అభ్యర్థుల పేర్లు ప్రకటనపై చిరాగ్ పాశ్వాన్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నితీశ్ తీరును తూర్పారపడుతున్నారు. ఈ విషయమై అమిత్ షాతోనే తేల్చుకుంటానని చిరాగా పాశ్వాన్ ప్రకటించారు. సీట్ల సర్దుబాటుపై రాష్ట్రీయ లోక్ మోర్చా(ఆర్ఎల్‌పి) చీఫ్, రాజ్యసభ సభ్యుడు ఉపేంద్ర కుశ్వాపా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు మహాఘట్ బంధన్‌లో సీట్ల సర్దుబాబు కుదరలేదు. కాంగ్రెస్ అగ్రనేతలతో జరిపిన చర్చలు ఫలప్రదం కాలేదు. దీంతో ఢిల్లీ నుంచి హుటాహుటిన పాట్నాకు చేరుకుని రాఘోపూర్‌లో ఆర్‌జెడి తరఫున తేజస్వి యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూప్రసాద్ యాదవ్, మాజీ ముఖ్యమంత్రి రబ్రీదేవి తదితరులు తేజస్వి వెంట ఉన్నారు. మహాకూటమి సీట్ల సర్దుబాటుపై నేడు మరోమారు సమాలోచనలు జరుపనున్నారు. టికెట్లపై నేతల మధ్య వాదోపవాదనలు, నిరసనల మధ్య బుధవారంనాడు జెడియు 57 మంది అభ్యర్థులతో తొలి జాబితాను విడుదల చేసింది. మంత్రులు విజయ్‌కుమార్ చౌదరి, శర్వాన్ కుమార్, మదన్ సాహ్నీ తదితరుల పేర్లు జాబితాలో ఉన్నాయి. నలుగురికి తప్ప మిగిలిన సిట్టింగ్‌లందరికీ జెడియు టికెట్లు కేటాయించింది. ఇందులో చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్‌జనశక్తి పార్టీ కోరుతున్న స్థానాలున్నాయి. దీనిపై జెడియు- ఎల్‌జెపి నేతల మధ్య మాటల యుద్ధం చెలరేగింది. ఇక టికెట్ల కేటాయింపులో తనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఎంపి అజయ్ మండల్ మంగళవారం పార్టీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే గోపాల్ మండల్ సిఎం నితీశ్ నివాసం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఇదిలా ఉండగా, బిజెపి 12 మంది సభ్యులతో రెండో విడత జాబితా విడుదల చేయగా, ప్రముఖ సింగర్ మైథిలీ ఠాగూర్ పేరుంది. ఆమె అలీనగర్ నుంచి బరిలో దిగనున్నారు. ఐపిఎస్ ఆఫీసర్ ఆనంద్ మిశ్రా బుక్సర్ నుంచి పోటీచేస్తున్నారు. కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్‌జెపి (ఆర్‌వి) బుధవారంనాడు 4 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఎన్‌డిఎ భాగస్వామి అయిన ఎల్‌జెపికి 29 స్థానాల్లో పోటీ చేయనుంది. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ జన్ సురాజ్ పార్టీని నెలకొల్పి, బీహార్‌లోని 243 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను నిలబెడుతున్నారు. ఇప్పటికే రెండు విడతల జాబితా విడుదల చేశారు. అయితే, ఈ ఎన్నికల్లో తాను పోటీ చేయట్లేదని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు. పార్టీ అభ్యర్థుల విజయం కోసం రాష్ట్ర మంతా ప్రచారం చేయాల్సి ఉన్నందున తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఆర్‌జెడి అగ్రనేత తేజస్వి యాదవ్ పోటీ చేస్తున్న రాఘోపూర్ నుంచి ప్రశాంత్ కిశోర్ పోటీ చేస్తారని రాజకీయ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం సాగింది. పీకే ప్రకటనతో ఆ అంశానికి తెరపడింది. ఇక ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో మంగళవారంనాడు జరిగిన కేంద్ర ఎన్నికల కమిటీ (సిఇసి) సమావేశంలో 18 మంది అభ్యర్థులను ఖరారు చేయగా, మిగిలిన స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై సబ్ కమిటీని వేసింది. నామినేషన్లకు ఈనెల 17 ఆఖరి తేదీ కావడంతో అన్ని పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి. ముఖ్యమంత్రి



నితీశ్ కుమార్ గురువారం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. అటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం సాయంత్రం నమో యాప్ ద్వారా పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు.

'ఐక్య ఎన్‌డిఎ, ఐక్య బీహార్, మరోమారు సుస్థిర ప్రభుత్వం' నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి కార్యకర్తలు తమ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబాన్ని కలవాలని, ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలు, ప్రయోజనాల గురించి తెలియ జేశాయలని ప్రధాని మోడీ విజ్ఞప్తి చేశారు. ప్రతి బూత్ బలంగా ఉన్నప్పుడే పార్టీ గెలుస్తుందనే అంశాన్ని గుర్తుంచుకోవాలన్నారు.



## కేరళలో కన్నుమూసిన కెన్యా మాజీ ప్రధాని ఒడింగా

**ఎర్నాకుళం, అక్టోబరు 15:** కెన్యా మాజీ ప్రధాని రైలా ఒడింగ కేరళలో కన్నుమూశారు. ఎర్నాకుళం జిల్లాలోని కూత్తకూళంలో ఉన్న ఆయుర్వేదిక కంటి ఆస్పత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. క్యాంపస్‌లో మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో ఆయనకు గుండెపోటు వచ్చింది. ఆయన వయసు 80 ఏళ్లు. ఇవాళ ఉదయం 9 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచినట్లు శ్రీధరీయం ఆయుర్వేదిక్ ఐ హాస్పిటల్ అండ్ రీసర్చ్ సెంటర్ పేర్కొన్నది. గత అయిదు రోజుల నుంచి ఆయన ఆ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనతో పాటు ఆయన కుమార్తె, పర్సనల్ డాక్టర్ ఉన్నారు. కెన్యా రాజకీయాల్లో రైలా ఒడింగాకు ప్రత్యేక గుర్తింపు ఉన్నది. ఆయన 2008 నుంచి 2013 వరకు ప్రధానిగా పనిచేశారు. ఆయుర్వేదిక కంటి ఆస్పత్రిలో గతంలో ఆయన కుమార్తె చికిత్స తీసుకున్నది. ఆమె కంటిచూపు మెరుగైన నేపథ్యంలో అదే ఆస్పత్రిలో మాజీ ప్రధాని ఒడింగా కూడా చికిత్స తీసుకుంటున్నారు. మాజీ ప్రధాని రైలా ఒడింగా మృతి సమాచారాన్ని ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్(ఎఫ్ఆర్ఆర్ఓ) ఆఫీసుకు తెలియజేశారు. అయిదుసార్లు ఆయన దేశాధ్యక్ష పదవి కోసం పోటీపడ్డారు. కానీ ఒక్కసారి కూడా నెగ్గలేదు. 1945 జనవరి 7వ తేదీన పుట్టిన రైలా ఒడింగా కెన్యా రాజకీయాల్లో ఒక గొప్ప నాయకుడిగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. కెన్యాలో ప్రజాస్వామ్య అనుకూల ఉద్యమకారుడిగా ఆయన 8 ఏళ్ల పాటు జైలుకు వెళ్లారు. 1992లో కెన్యా పార్లమెంట్‌లోకి అడుగుపెట్టిన రైలా ఒడింగా 2007 అధ్యక్ష ఎన్నికల తర్వాత చెలరేగిన హింసను చల్లార్చడానికి 2008 ఫిబ్రవరిలో కుదిరిన అధికార భాగస్వామ్య ఒప్పందం ద్వారా ఆయన కెన్యా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే 2010లో కెన్యా కొత్త రాజ్యాంగం ప్రకారం ఆయన ప్రధానమంత్రి పదవి రద్దు చేశారు. ఆయన 1997, 2007, 2013, 2017, 2022ల్లో ఐదుసార్లు కెన్యా అధ్యక్ష పదవికి పోటీ పడ్డారు. చివరి 4 ఎన్నికల్లోనూ తాను మోసపోయినట్లు ప్రకటించారు. రైలా ఒడింగా మరణవార్త తెలుసుకుని ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. తన ప్రియ మిత్రుడు కెన్యా మాజీ ప్రధాని రైలా ఒడింగా మరణవార్త విని తాను చాలా బాధపడినట్లు ఎక్స్‌లో ఒక పోస్ట్ చేశారు. రైలా ఒడింగా ఒక గొప్ప రాజనీతిజ్ఞుడని మన దేశానికి ప్రియమైన మిత్రుడని కొనియాడారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి ఆయనతో పరిచయం ఉందని.. భారతదేశం అన్నా.. భారత సంస్కృతి, విలువలు, ప్రాచీన జ్ఞానంపై ఆయనకు ప్రత్యేక అభిమానం ఉందని ప్రధాని మోదీ తెలిపారు. ఆయుర్వేద చికిత్సతో తన కుమార్తె జబ్బు నయం కావడంతో ఆయన ఆయుర్వేదం, సాంప్రదాయ వైద్యంపై ఇష్టం పెంచుకున్నారని తెలిపారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, కెన్యా ప్రజలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని మోదీ ట్వీట్ చేశారు.

## సమితి మానవ హక్కుల మండలికి ఏడోసారి భారత్ ఎన్నిక

### 2006నుంచి క్రమం తప్పకుండా యుఎన్‌హెచ్‌ఆర్‌సిలో భారత్ ప్రాతినిధ్యం



**న్యూయార్కు, అక్టోబరు 15:** ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలికి వరుసగా ఏడోసారి కూడా భారత్ ఎన్నికయింది. 2026-28 కాలానికిగాను భారత్ హెచ్‌ఆర్‌సి మండలిలో కొనసాగుతుంది. సమితిలో శాశ్వత రాయబారి పర్వతనేని హరీష్ స్పందిస్తూ భారత్‌కు అనూహ్యంగా మద్దతు పలికినందుకు ధన్యవాదాలు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణకు భారత్ చేస్తున్న కృషి, ప్రాథమిక స్వేఛ్చకు చూపించే చొరవ ఈ ఎన్నికరుజువుచేసిందని హరీష్ అన్నారు. మా పదవీకాలంలో లక్ష్యాల సాధనకు అవిరళ కృషిచేస్తామన్నరు. ఐక్యరాజ్యసమితి మానవహక్కుల మండలలో 47 మంది సభ్యుల ఉంటారు. ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధుల సభ మూడేళ్ల కాలానికిగాను భౌగోళిక నిబంధనల ఆధారంగా ఎన్నుకుంటుంది. ఐదు ప్రాంతీయ గ్రూపుల ఆధారంగా ఈ ఎన్నిక ఉంటుంది. ఆఫ్రికా దేశాలకు 13, ఆసియా పసిఫిక్ దేశాలకు 13, తూర్పు ఐరోపా దేశాలకు ఆరు, లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాలకు ఎనిమిది, పశ్చిమయూరోప్ ఇతర దేశాలకు ఏడు స్థానాలుంటాయి. భారత్ మానవహక్కుల మండలిలో 2024నుంచి కొనసాగుతోంది. అయితే ఒక్కఏడాదిమాత్రమే గ్యాప్ తీసుకుంది. 2011నుంచి 2018వరకూ తిరిగి 2025లో కూడా హక్కుల మండలిలోభారత్ ప్రాతినిధ్యం ఉంది. 2006లో భారత్ 190సభ్యదేశాల్లో 173 ఓట్ల మెజార్టీతో ఎన్నికయింది. 2006నుంచి అప్రతిహతంగా ఎన్నికవుతూ వచ్చిన భారత్‌కు అన్నిదేశాలమద్దతుంది. అంగోలా, చిలీ, ఈక్వెడార్, ఈజిప్టు, ఎస్తోనియా, ఇరాక్, ఇటలీ, మారిషస్; పాకిస్తాన్, సాల్వేనియా, దక్షిణాఫ్రికా, యుకె, వియత్నాం దేశాలు కూడా 2026 జనవరినుంచి ప్రారంభం అయ్యే పదవీకాలానికి సమితి మానవహక్కుల మండలిలో కొనసాగుతాయి.

## 50 యేళ్లనాటి హత్యాయత్నం కేసు నిందితుడు అరెస్ట్!

**ముంబయి, అక్టోబరు 15:** యాభై ఏళ్లుగా పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్న ఓ నిందితుడిని ముంబై పోలీసులు అరెస్ట్ చేశారు. 48 ఏళ్ల క్రితం నాటి హత్యాయత్నం కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి, ఇప్పుడు 71 ఏళ్ల వయసులో పోలీసులకు చిక్కడం సంచలనం సృష్టిస్తోంది. ఈ సుదీర్ఘ వేటకు ఒక పాత రోడ్డు ప్రమాదం కేసు కీలకంగా మారింది. 1977లో ముంబైలోని కొలాబా ప్రాంతంలో చంద్రశేఖర్ మధుకర్ కాలేకర్ అనే 23 ఏళ్ల యువకుడు తన ప్రియురాలిపై కత్తితో దాడి చేశాడు. ఆమె మరొకరితో సన్నిహితంగా ఉంటోందనే అనుమానంతో ఈ దారుణానికి పాల్పడ్డాడు. ఆ సమయంలో పోలీసులు అతడిని అరెస్ట్ చేయగా, కొద్దిరోజులకే బెయిల్‌పై బయటకు వచ్చాడు. ఆ తర్వాత కోర్టు విచారణకు హాజరుకాకుండా అదృశ్యమయ్యాడు. అప్పటి నుంచి అతడి కోసం పోలీసులు గాలిస్తూనే ఉన్నారు. ఎన్ని వారెంట్లు జారీ చేసినా ఆచూకీ లభించకపోవడంతో అతడిని పరారీలో ఉన్న నేరస్థుడిగా ప్రకటించారు. దాదాపు 48 ఏళ్లుగా మూలనపడిన ఈ కేసును ఆరు నెలల క్రితం కొలాబా పోలీసులు మళ్లీ తెరిచారు. కాలేకర్ పాత చిరునామా అయిన లాల్‌బాగ్‌లోని హాజీ కాసమ్ చాల్‌కు వెళ్లి చూడగా, ఆ ప్రాంతం పూర్తిగా మారిపోయి కొత్త భవనం వెలసింది. ఓటర్ల జాబితాతో పాటు ఇతర ప్రభుత్వ రికార్డులను జల్లెడ పట్టినా ప్రయోజనం లేకపోయింది. ఈ క్రమంలో రవాణా శాఖ, కోర్టు రికార్డులను పరిశీలిస్తున్న పోలీసులకు ఒక కీలక ఆధారం లభించింది. రత్నగిరి జిల్లాలోని దాపోలి పోలీస్ స్టేషన్‌లో 2015లో కాలేకర్‌పై రోడ్డుపై జరిగిన గొడవకు సంబంధించి ఒక కేసు నమోదైనట్లు గుర్తించారు. ఆ కేసులో ఉన్న చిరునామా ఆధారంగా పోలీసులు సోమవారం రాత్రి దాపోలిలోని అతడి ఇంటికి చేరుకున్నారు. 48 ఏళ్ల తర్వాత తమ ఇంటి తలుపు తట్టిన పోలీసులను చూసి కాలేకర్ నిర్ఘాంతపోయాడు. "అసలు ఆ పాత కేసు గురించే దాదాపు మరిచిపోయానన్నారు.



## మహాభారత్ కర్ణుడు పంకజ్ ధీర్ కన్నుమూత

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** బీఆర్ చోప్రా తీసిన మహాభారత్ సీరియల్‌లో కర్ణుడి పాత్ర పోషించిన ప్రఖ్యాత నటుడు, టీవీ స్టార్ పంకజ్ ధీర్ ఇక లేరు. ఆయన వయసు 68 ఏళ్లు. క్యాన్సర్‌తో పంకజ్ బాధపడుతున్నట్లు తెలిసింది. ఫ్యాంటసీ డ్రామా చంద్రకాంతలో శివదత్తు చక్రవర్తి పాత్రను ఆయన పోషించారు. క్యాన్సర్ వల్ల బుధవారం ఉదయం ఆయన మృతిచెందినట్లు తెలిపారు. గత కొన్ని నెలల నుంచి ఆయన చికిత్స తీసుకుంటున్నట్లు ప్రొడ్యూసర్ అశోక్ పండిట్ తెలిపారు. మధ్యాహ్నం పంకజ్ ధీర్‌కు అంత్యక్రియలు నిర్వహించారు. పంకజ్ ధీర్‌ది పంజాబ్. 1980 దశకంలో ఆయన నటుడిగా కెరీర్ స్టార్ట్ చేశారు. చాలా వరకు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించేవారు.

అయితే దూరదర్శన్ టీవీలో 1988లో ప్రసారం అయిన మహాభారత్ సీరియల్‌లో కర్ణుడి పాత్రను ఆయన పోషిం చారు. ఆ సీరియల్ తర్వాత ఆయన పాపులార్టీ చాలా పెరిగిపోయింది. ఆ తర్వాత సడక్, సనమ్ బెవఫా, ఆశిక్ అవారా లాంటి చిత్రాల్లో నటించాడు. 1994 నుంచి 1996 వరకు చంద్రకాంత టీవీ సీరియల్‌లో నటించారు.

# చైనాను కట్టడిచేయాలంటే భారత్ సాయపడాల్సిందే

### అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్

**వాషింగ్టన్, అక్టోబరు 15:** ప్రపంచంలోనే అరుదైన ఖనిజాల విషయంలో చైనా పోకడను అమెరికా తప్పుబట్టింది. చైనాలో దొరికే ఈ అరుదైన ఖనిజాలపై అక్కడి ప్రభుత్వం కట్టడిచేస్తోందని, తద్వారా ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించింది. ఈ ధోరణిని అమెరికా సహించబోదని ఆ దేశ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ స్పష్టం చేశారు. ఈ విషయంలో చైనాను ఎదుర్కోవాలంటే తమకు భారత్ సాయం కావాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు దిగుమతుల వ్యవహారంలో భారత్ పై అమెరికా భారీగా పన్నులు విధించిన విషయం తెలిసిందే. అయితే, చైనా విషయంలో మాత్రం భారత్ తమకు సాహాయం చేయాలని అమెరికా కోరడం గమనార్హం. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఇటీవల ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ప్రపంచంలో మరెక్కడా లభించని అరుదైన ఖనిజాల ఎగుమతిపై చైనా ఇటీవల నియంత్రణ విధించిందని చెప్పారు. విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే చైనా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలనే షరతు విధించిందన్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష సవాలేనని బీజింగ్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. ఇది చైనాకు, ప్రపంచ దేశాలకు మధ్య నెలకొన్న పోటీ అని ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టిందని ఆయన మండిపడ్డారు. బీజింగ్ దూకుడును అమెరికా అడ్డుకుంటుందన్నారు. ఇందుకోసం భారత్, ఐరోపా దేశాల మద్దతు కావాలని వెల్లడించారు. అమెరికా ప్రపంచ శాంతిని కోరుకుంటుంటే.. చైనా ఆర్థిక యుద్ధం చేస్తోందని స్కాట్ బెసెంట్ దుయ్యబట్టారు.

## సంక్షిప్తంగా..

### కేదార్‌నాథ్ యాత్రికుల కోసం అదాని రోప్‌వే ప్రాజెక్టు


**అహ్మదాబాద్, అక్టోబరు 15:** కేదార్‌నాథ్ ధామ్ దర్శనానికి వెళ్లే భక్తుల సౌలభ్యం కోసం అదానీ గ్రూప్ ఒక భారీ రోప్‌వే నిర్మాణాన్ని చేపడుతోందని ఆ సంస్థ ఛైర్మన్ గౌతమ్ అదానీ బుధవారం ప్రకటించారు. ఈ రోప్‌వే అందుబాటులోకి వస్తే.. కష్టతరమైన పుణ్యక్షేత్ర యాత్ర మరింత సులభంగా, సురక్షితంగా మారుతుందని ఆయన తెలిపారు. సోన్‌ప్రయాగ్ నుంచి కేదార్‌నాథ్‌ను కలుపుతూ నిర్మించనున్న ఈ రోప్‌వే ప్రాజెక్టుకు మొత్తం రూ. 4,081 కోట్ల పెట్టుబడి అవసరమవుతుందని అంచనా వేశారు. ప్రస్తుతం 9 గంటలపాటు కష్టపడి చేయాల్సిన కాలి నడక ప్రయాణ సమయాన్ని ఈ రోప్ వే కేవలం 36 నిమిషాలకు తగ్గిస్తుంది.



మొత్తంగా ఇది 12.9 కిలో మీటర్ల దూరం ఉండగా.. అరగంటలోనే అక్కడకు చేరుకోవచ్చు. కేదార్‌నాథ్ ధామ్‌కు వెళ్లే కఠినమైన అధిరోహణ ఇప్పుడు సులభమవుతుంది. భక్తుల పుణ్యయాత్రను మరింత సరళంగా, సురక్షితంగా మార్చడానికి అదానీ గ్రూప్ ఈ రోప్‌వేను నిర్మిస్తోందని గౌతమ్ అదానీ వెల్లడించారు.

### రహస్య సమాచారం కాజేసిన విదేశాంగ నిపుణుడి అరెస్టు

**వాషింగ్టన్, అక్టోబర్ 15:** అమెరికా ప్రభుత్వానికి సలహాదారుడిగా పనిచేసిన భారత మూలాలున్న విదేశాంగ నిపుణుడు ఆష్లే టెల్లీస్ అరెస్ట్ అయ్యారు. అమెరికాకు చెందిన రహస్య సమాచారాన్ని తన దగ్గరే దాచుకున్నారని, అలాగే చైనా అధికారులతో సీక్రెట్ మీటింగ్‌లు జరిపినట్లు ఆరోపణలతో కేసు నమోదు చేసినట్లు అమెరికా ప్రాసిక్యూటర్లు తెలిపారు. ఈ క్రమంలోనే అమెరికా అధికారులు టెల్లీస్‌ను అరెస్ట్ చేసినట్లు వార్తలొచ్చాయి. యూఎస్ న్యాయవాది లిండ్సే హాలిగన్ ఆష్లేపై ఉన్న ఆరోపణలును గురించి వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలు



ప్రకారం, 64 ఏళ్ల ఆష్లే టెల్లిస్ రెండు దశాబ్దాలుగా అమెరికా ప్రభుత్వంలో సలహాదారుడిగా సేవలదించారు. 2001 నుంచి డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌లో కాంట్రాక్టర్‌గా పనిచేశారు.

### త్వరలో వందేభారత్ 4.0: రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 15: భారతదేశపు సెమీ హై స్పీడ్ రైళ్ల జాబితాలో తర్వాత వర్షన్ రానుంది. వందేభారత్ 4.0ను అభివృద్ధి చేయనున్నట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. ఎగుమతి గిరాకీలకు అనుగుణంగా దాని రూపకల్పన ఉంటుందని వెల్లడించారు. రైళ్ల ఆధునిక సాంకేతికత విషయంలో దేశాన్ని గ్లోబల్ సప్లయిర్‌గా మార్చే దిశగా ఇది కీలక అడుగు కానుందని వెల్లడించారు. సిఐఐ ఇంటర్నేషనల్ రైల్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధిపై బలంగా దృష్టి సారించిందని వెల్లడించారు. 11 ఏళ్లలో 35,000 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌ల నిర్మాణం జరిగిందని చెప్పారు. జపాన్ బుల్లెట్ రైల్ నెట్‌వర్క్ మాదిరిగానే హైస్పీడ్ ప్యాసింజర్ రైల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. గరిష్టంగా గంటకు 350 కిలోమీటర్ల వేగంతో రైలు ప్రయాణించేలా వాటి డిజైన్ ఉంటుందని తెలిపారు.

# దీపావళి రోజు ఢిల్లీలో గ్రీన్‌క్రాకర్స్‌కు సుప్రీం అనుమతి


**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ, దేశ రాజధాని ఢిల్లీలో టపాసుల వినియోగంపై సుప్రీంకోర్టు కీలకమైన ఆదేశాలు జారీ చేసింది. పర్యావరణ హితమైన గ్రీన్ క్రాకర్స్‌ను పరిమితంగా కాల్చుకునేందుకు అనుమతినిస్తూ, ఈ నెల 18 నుంచి 21 వరకు నాలుగు రోజుల పాటు వెసులుబాటు కల్పించింది. అయితే, ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలోకి బయటి ప్రాంతాల నుంచి టపాసులను తీసుకురావడాన్ని పూర్తిగా నిషేధించింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. "బయటి నుంచి అక్రమంగా తరలించే టపాసుల వల్లే పర్యావరణానికి ఎక్కువ నష్టం వాటిల్లుతోంది. మనం పర్యావరణంతో రాజీ పడకుండా, సంయమనంతో కూడిన సమతుల్య విధానాన్ని అనుసరించాలి" అని భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. తక్కువ ముడిసరుకులతో, ధూళిని తగ్గించేలా తక్కువ ఉద్గారాలను వెలువరించే వాటిని "గ్రీన్ క్రాకర్స్"గా పరిగణిస్తారు. ప్రస్తుతం తాము ఇచ్చిన ఆదేశాలు కేవలం తాత్కాలిక చర్య మాత్రమేనని కోర్టు స్పష్టం చేసింది. నిర్దేశించిన నాలుగు రోజుల్లో ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలోని వాయు నాణ్యత సూచీని నిరంతరం పర్యవేక్షించాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించింది. దీనిపై సమగ్ర నివేదికను తమకు సమర్పించాలని సూచించింది. ఈ నివేదిక ఆధారంగా భవిష్యత్తులో తదుపరి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ప్రకారం దీపావళి సంబరాల్లో ప్రజలు గ్రీన్ క్రాకర్స్‌ను కాల్చుకోవచ్చు. అయితే ఈ అనుమతి కొన్ని కఠినమైన షరతులకు లోబడి మాత్రమే ఉంటుంది. గ్రీన్ క్రాకర్స్ అమ్మకాలకు అక్టోబర్ 18వ తేదీ నుంచి 21వ తేదీ వరకు మాత్రమే.

## పాస్‌పోర్టుల జాబితాలో పడిపోయిన యుఎస్ ర్యాంకు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** అగ్రరాజ్యం అమెరికాకు షాక్ తగిలింది. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితా నుంచి పడిపోయింది. 20 సంవత్సరాల తర్వాత తొలిసారిగా యూఎస్ పాస్‌పోర్ట్ టాప్10 నుంచి దిగజారింది. హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ ఆధారంగా విడుదలైన తాజా ర్యాంకింగ్స్‌లో అమెరికా 12వ స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం, మలేషియాతో కలిసి యూఎస్ 12వ స్థానంలో నిలిచింది. అమెరికా పాస్‌పోర్ట్ హోల్డర్లు ఇప్పుడు కేవలం 180 దేశాలకు మాత్రమే వీసా లేకుండా ప్రయాణం చేసే అవకాశం ఉంటుంది. ఇక, ఈ జాబితాలో సింగపూర్ అగ్రస్థానంలో నిలిచింది.

### ఇళయరాజా స్టూడియో, రాయబార కార్యాలయాలకు బాంబు బెదరింపులు

**చెన్నై, అక్టోబర్ 15:** తమిళనాడులో మరోసారి బాంబు బెదిరింపులు వస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా చెన్నైలోని పలు విదేశీ రాయబార కార్యాలయాలతో పాటు ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా స్టూడియోకు ఈ తరహా బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు దర్యాప్తు చేపట్టి ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. చెన్నైలోని అమెరికా, రష్యా, ఇంగ్లాడ్, థాయిలాండ్, శ్రీలంక, సింగపూర్ కార్యాలయాలకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఈ మెయిల్స్ వచ్చాయి. బాంబు పేలుళ్లు జరగనున్నట్లు ఆ సందేశాల సారాంశం. దీంతో పోలీసులు ఆయా కార్యాలయాల వద్ద ముమ్మరంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఇక,



చెన్నై టి.నగర్‌లోని ఇళయరాజా స్టూడియోకు బాంబు బెదిరింపు వచ్చింది. డిజిపి ఆఫీసుతో పాటు ఇళయరాజాకు మెయిల్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే బాంబ్ స్క్వాడ్‌తో స్టూడియోకు చేరుకుని తనిఖీలు చేపట్టారు. అయితే అక్కడ ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు.




బుధవారం నామినేషన్ దాఖలు చేస్తున్న మాగంటి సునీతా గోపీనాథ్, చిత్రంలో కెటిఆర్ తదితరులు

# నామినేషన్ దాఖలు చేసిన మాగంటి సునీత

## వెంట వచ్చిన కెటిఆర్, తలసాని, పద్మారావుగౌడ్

### పది మంది అభ్యర్థులు, 13 నామినేషన్లు దాఖలు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), అక్టోబరు 15, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్ బుధవారం తన నామినేషన్‌ను దాఖలు చేశారు. తొలుత సునీతగోపీనాథ్ తన కుమార్తెలు మాగంటి అక్షర, మాగంటి దిశిర, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత విష్ణువర్ధన్‌రెడ్డిలతో కలిసి జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మతల్లిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడి నుంచి నేరుగా తెలంగాణ భవన్‌కు వెళ్లి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పూలమాల సమర్పించారు. అనంతరం అక్కడి నుంచి బంజారాహిల్స్‌లోని షేక్‌పేట ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్న ఎన్నికల నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. ఆమెతోపాటు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, పద్మారావు గౌడ్‌లతోపాటు బీఆర్ఎస్ నేతలు విష్ణువర్ధన్‌రెడ్డి, రావుల శ్రీధర్‌రెడ్డి, కార్పొరేటర్లు రాజ్‌కుమార్‌పటేల్, దేదీప్యరావు, బోరబండలో మృతిచెందిన బీఆర్ఎస్ నేత సర్దార్ సతీమణి తదితరులతో కలిసి ఆమె రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. కాగా ఒకేసారి పది మంది ఎన్నికల నామినేషన్ కేంద్రంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా అక్కడే ఉన్న బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ కెఎం రాఘవేంద్ర వారిని అడ్డుకున్నారు. రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేస్తున్నట్లు కేటీఆర్ ఇన్‌స్పెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు.

దీంతో ఇన్‌స్పెక్టర్ వెంటనే ఎన్నికల అధికారులను సంప్రదించగా వారి అనుమతితో లోపలికి పంపారు. రెండు సెట్ల నామినేషన్లను సునీత గోపీనాథ్ వేరువేరుగా వేశారు. ఇదిలా ఉండగా బుధవారం 10 మంది అభ్యర్థులు మొత్తం 13 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఇందులో బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత గోపీనాథ్‌తోపాటు స్వతంత్ర అభ్యర్థులుగా చిట్టిబోయిన సులోచనరాణి, చాలిక పార్వతి, చిట్టబోయిన నటరాజ్, మహ్మద్ అక్బరుద్దీన్, జమాల్‌పూర్ మహేష్‌కుమార్, రహమాన్ షరీఫ్, కంటె సాయన్న, ప్రజా వెలుగు పార్టీ నుండి ప్రవీణ్‌కుమార్ ఆరోళ్ల, అలెయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ నుండి బుద్దయ్య అంబోజు నామినేషన్ దాఖలు చేశారు.

# ఉపఎన్నిక నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ నిషేధం

## జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్

**హైదరాబాద్,అక్టోబరు 15, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహణ, ప్రచురణ, ప్రచారం నవంబర్ 6 నుంచి 11 వరకు నిషేధిస్తున్నట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ విషయాన్ని బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ వెల్లడించారు. 2025 అక్టోబర్ 13న జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం నవంబర్ 6వతేదీ (గురువారం) ఉదయం 7 గంటల నుండి నవం బర్ 11వ తేదీ (మంగళవారం) సాయంత్రం 6.30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ నిర్వ హించడం, ప్రచురించడం, ఎలాంటి మాధ్య మంలోనూ ప్రచారం చేయకూడదని తెలిపారు. .ఈనిషేధం టెలివిజన్, రేడియో, వార్తాపత్రికలు, సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు వంటి అన్ని సమాచార మాధ్యమాలకు వర్తిస్తుం దన్నారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారికి ప్రజాప్రతినిధుల చట్టం, 1951 లోని 126ఏ సెక్షన్ ప్రకారం రెండు సంవత్సరాల వరకు జైలుశిక్ష, లేదా జరిమానా, లేదా రెండూ విధించవచ్చు. అలాగే, అదే చట్టంలోని 126(1)బి) ప్రకారం, పోలింగ్ ముగిసే ముందు 48 గంటల వ్యవధిలో ఎటువంటి ఎన్నికల సంబంధిత విషయాలు, సర్వేలు, అభిప్రాయ సేకరణ ఫలి తాలు ఎలక్ట్రానిక్ మీడియా, ఇతర మాధ్యమాల్లో ప్రదర్శించరాదన్నారు. మీడియా సంస్థలు, రాజకీయ పార్టీలు, సోషల్ మీడియా వినియో గదారులు, ఎన్నికల సంబంధిత అన్ని వర్గాలు ఈ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, స్వేచ్ఛా, నిష్పాక్షి క, పారదర్శక ఎన్నికల నిర్వహణలో భాగస్వాములుగా నిలవాలనిఆర్ వి కర్ణన్ విజ్ఞప్తి చేశారు.




ఓటు చోరీ ర్యాలీలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

# పూరన్ ఉదంతంపై కేంద్రం స్పందించదేం?: మంత్రి పొన్నం

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 15,ప్రభాతవార్త :** హైదారాబాద్‌కు చెందిన దళిత ఐపిఎస్ అధికారి పురాన్ ఉన్నత అధికారుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకొని వారం రోజులు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ తిరుమల గార్డెన్‌లో బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐసీసీ పరిశీలకురాలు జ్యోతి రాథోలేతో కలిసి మంత్రి పాల్గొని మాట్లాడారు. దళిత ఐపిఎస్ అధికారి పురాన్ వేధింపులకు గురి చేసిన 8 మంది అధికారుల పేర్లు రాసి ఆత్మహత్య చేసుకుంటే కంటి తుడుపు చర్యగా కేవలం రాష్ట్ర డిజిపిని మాత్రం తొలగించారని మండిపడ్డారు. పురాన్ మృతదేహం మార్చురీలో ఉంచి ఆయన భార్య ఐపిఎస్ అధికారిని వారం రోజులుగా న్యాయం కోసం పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండి నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందన్నారు. బిఆర్ఎస్, బిజెపి కలిసి జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఓట్లు గల్లంతు చేసే సన్నాహానికి పాల్పడుతున్నారని దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. రాజకీయ లబ్ధి కోసం కెటిఆర్, హరీష్‌రావు బిఆర్ఎస్ అభ్యర్థి సునీతను ఎన్నికల ప్రచారంలో కన్నీరు కారుపిస్తూ ప్రచారం చేయిస్తున్నారని విమర్శించారు. దేశ వ్యాప్తంగా ఉత్తర ప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో బిజెపికి వ్యతిరేకంగా ఉన్న లక్షల ఓట్లను తొలిగించి ఓటు చోరీకి పాల్పడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. హుస్నా బాద్ నియోజకవర్గ కేంద్రంలో అనభేరీ చౌరస్తా నుంచి అంబేద్కర్‌విగ్రహంవరకు నిర్వహించిన భారీ ర్యాలీ, సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొనిమాట్లాడారు. ఓటు చోరీకి పాల్ప డుతున్న అంశాన్ని సాక్షాత్తు రాహుల్‌గాంధీ దేశ ప్రజల ముందు ఉంచారని తెలిపారు. ఓటు చోరీ జరిగిన దానిపైరాహుల్‌గాంధీ ఆధారాలతో సహా బయట పెట్టినా కేంద్రం స్పందించడం లేదన్నారు.

# కలాం మార్గం అందరికి అనుసరణీయం

## బిజెపి కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి



**హైదరాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** భారతదేశ మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. డాక్టర్ కలాం ఒక గొప్ప శాస్త్రవేత్తగా, డిఫెన్స్ రంగంలో, అంతరిక్ష పరిశోధనల్లో, శాస్త్రీయ అభివృద్ధిలో దేశానికి మరువపురాని సేవలు చేశారన్నారు. దేశం వాటిని ఎప్పటికీ మర్చిపోదని, ఆ కృషిని గుర్తించి అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం ఆయనను దేశ రాష్ట్రపతిగా నియమించిందన్నారు. అనంతరం భారతరత్న అవార్డుతో సత్కరించిందన్నారు. ఒక సామాన్య వ్యక్తిగా, పుస్తకాలు రాసి, పిల్లలలో జ్ఞానాన్ని, దేశభక్తిని పెంపొందించేలా ప్రేరణనిచ్చారని అన్నారు. అప్పట్లో లక్షల కోట్లు ఖర్చు చేసి ఇతర దేశాల నుండి ఆయుధాలు దిగుమతి చేసుకుంటే, ప్రస్తుతం నరేంద్ర మోడీ పాలనలో భారత్ స్వయంగా డిఫెన్స్ ఉత్పత్తులు చేస్తుందన్నారు.

# ఓడిపోతామని సాకులువెతుక్కుంటున్న బిఆర్ఎస్

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



బుధవారం గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖికార్యక్రమంలో వినతులు స్వీకరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్,అక్టోబరు 15,ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓడిపోతామనే బిఆర్ఎస్ నేతలు సాకులు వెతుకుతున్నారని రాష్ట్ర భారీ పరిశ్రమలు ఐటిశాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు విమర్శించారు.

బుధవారం గాంధీభవన్‌లో మంత్రు లతో ముఖాముఖి కార్యక్రమానికి హాజరై, అనం తరం విలేకరులతో మాట్లాడుతూ పులిని చూసి నక్క వాతలు పెట్టుకొన్నట్లుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ తీరు ఉందని అపహాస్యం చేశారు. కర్ణాటకలో బిజెపి ఓట్ చోరి చేసిందని రాహుల్ గాంధీ ఆధారాలతో చూపారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా తయారు చేసిందే గత బిఆర్ఎస్ ప్రభుత్వమని ఓటర్ లిస్టులో తప్పిదాలు జరిగితే బిఆర్ఎస్ హయాంలోనే జరిగాయని అన్నారు. ఓట్ చోరితో గెలుస్తామని కెటిఆర్ చెప్పడం జూబ్లిహిల్స్‌లో ఓటమిని ముందుగానే అంగీకరించడమని భాష్యం చెప్పారు. నవీన్‌యాదవ్ బస్తివాసులకు అందుబాటులో ఉంటాడని జూబ్లిహిల్స్ మా గెలుపు ఎవ్వరు ఆపలేరని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణలోని ప్రజలందరూ రామరాజ్యాన్ని కోరుకుంటున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. శ్రీధర్‌బాబు టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ సూచనలతో మంత్రుల ముఖాముఖీలో పాల్గొని వందకు పైగా విన్నపాలు స్వీకరించారు. కొన్ని అంశాలను ఆయాశాఖల అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. మిగితా విధానపరమైన అంశాలను పరిశీలన చేసి పరిపాలనకు చట్టాలకు అనుకూలంగా ఉంటే న్యాయం చేయాలని కొన్ని అంశాలను వీలైనంత మేరకు సానుభూతితో పరిష్కరించాలని మంత్రులను శ్రీధర్‌బాబు సూచించారు.

# 18న జరిగే బంద్‌కు బిసి సంఘాల మద్దతు



135 బీసీ కుల సంఘాలు, 35 బీసీ సంఘాల సమావేశంలో జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య,జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్ అక్టోబరు 15 ప్రభాతవార్త:** స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన 'స్టే'ను నిరసిస్తూ నగరంలోని కాచిగూడలో 135 బీసీ కుల సంఘాలు, 35 బీసీ సంఘాలు సమావేశమై పూర్తి మద్దతు ప్రకటించాయి. బుధవారం జరిగిన సమావేశంలో జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ నారగోని, కో చైర్మన్ దాసు సురేష్, కోఆర్డినేటర్ గుజకృష్ణ ప్రసంగించారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాం గబద్ధంగా ప్రభుత్వం కల్పిస్తూ జారీ చేసిన జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడం అన్యాయమన్నారు. ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకం అని అన్నారు. భారతదేశ చరిత్రలో ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం జరగలేదని, మొదటిసారి న్యాయ చరిత్రలో ఇలా బీసీలపై అన్యాయంగా స్టే ఇచ్చారన్నారు. నోటిఫికేషన్ వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారని, ఇటువంటి పరిస్థితుల్లో కోర్టు ఎలా స్టే ఇస్తారని, కేసు నాలుగు రోజులుగా కోర్టులో నడుస్తుందని, ఇస్తే మొదటి రోజే ఇవ్వాలి కానీ రెండుసార్లు స్టే ఇవ్వబోమని కోర్టు ఇవ్వడానికి నిరాకరించిందని, నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత ఎలా ఇస్తారని ప్రశ్నించారు.

# రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్ దాడులు,ఆకస్మిక తనిఖీలు

## తాడికల్ రైస్‌మిల్లులో రూ6.73కోట్ల దారిమళ్లించినట్లు గుర్తింపు

### ఓవర్‌లోడ్ వాహనాలపై జిఎస్‌టి అధికారుల జరిమానా



**హైదరాబాద్,అక్టోబరు 15,ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా విజిలెన్స్ అధికారులు కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నంలం మండలంలో ఒకర రైస్‌మిల్లులో అక్రమాలు జరుగుతున్నాయని గుర్తించారు. పన్నులు ఎగ్గొట్టి ఓవర్ లోడ్‌తో మైనింగ్ అక్రమాలకు పాల్పడే సంస్థల వాహనాలను రోడ్డుపై అడ్డగించి జరిమానాలు విధించారు.

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం రైస్ మిల్లర్లు భారీగా సిఎంఆర్ ధా న్యాన్ని దారి మళ్లిస్తున్నారని సమాచారం అంద డంతో కరీంనగర్ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ యూనిట్ అధికారులు మంగళవారం తాడికల్ గ్రామంలోని మెసర్స్ రాజా రాజేశ్వర పారా బాయిల్డ్ రైస్ మిల్స్‌పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. రబీ 2022-23 మరియు 2024-25 సీజన్‌లకు చెందిన రూ.6.73 కోట్ల విలువైన 31,234 క్వింటాళ్ల కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) స్టాక్‌లను మిల్లర్ దారి మళ్లించినట్లు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కరీంనగర్ యూనిట్ ద్వారా రైస్ మిల్స్‌పై ఆకస్మిక దాడిలో వెల్లడైంది. మిల్లర్‌పై తదుపరి చర్యల కోసం పౌరసరఫరాల శాఖకు సిఫార్సు చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ హైదరాబాద్ సిటీ2 యూనిట్ మైనింగ్ శాఖ అధికారులతో కలిసి మహబూబ్‌నగర్ జిల్లాలో రూట్ చెక్ చేశారు. రాయకల్ టోల్ ప్లాజా ,జడ్చర్ల నుండి కొడంగల్ రాష్ట్ర రహదారిపై రూట్ నిర్వహించిన తనిఖీలో పన్ను చెల్లించని, ఓవర్‌లోడ్ తో వెళ్ళే వాహనాలను పట్టుకొని రవాణాఅధికారులలో సుమారు రూ. 3,60,000 జరిమానా విధించారు. జిఎస్‌టి ఉల్లంఘన చేస్తూ అక్రమ విధానాలు ఆచరించే వారిపై కూడా విజిలెన్స్ అధికారులు రాష్ట్ర పన్నుల అధికారి సుమారు రూ. 4,00,000 జరిమానా విధించారు. మొత్తం రూ.7,60,000 ఆదాయాన్ని గుర్తించగా, మొత్తం 12 వాహనాలను జప్తు చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వరంగల్ యూనిట్ గనులు, రాష్ట్ర పన్నులు ఆర్టీఏ శాఖల అధికారులతో కలిసి జనగాం జిల్లాలో మంగళవారం అర్థరాత్రి దాటక ఆకస్మిక రూట్ చెక్ చేసి 25 వాహనాలను అడ్డగించి కేసులు నమోదు చేశారు. గుర్తించిన మొత్తంజరిమానా సుమారు రూ.5.50 లక్షలు అని అధికారుల తెలిపారు.

## కామారెడ్డిలో రోడ్డు ప్రమాదం

# ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

### మృతులలో 4నెలల చిన్నారి

### ముష్టికుంట్ల గ్రామంలో విషాదఛాయలు



మృతులు జాన్విన్, జాట్సన్, జోయల్(ఫైల్)

**బోనకల్, ప్రభాతవార్త:** కామారెడ్డిరోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామం ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పుట్టింటిలో నిద్ర చేసి వస్తానని చెప్పి వెళ్ళిన కోడలు తమ ఇద్దరి పిల్లలతో కలసి రోడ్డు ప్రమాదంలో అనంతలోకాలకు వెళ్ళిన సంఘటన కామారెడ్డి జిల్లాలోని 44వ జాతీయ రహదారిపై బిక్కనూరు మండలం,జంగంపల్లి హైవే రోడ్డుపై చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన గద్దల ఆగన్ (భరత్కుమార్)కు ఆదిలాబాద్ కు చెందిన జాన్విన్(25)కు 2000లో వివాహం అయ్యింది. ఆమెకు జోయల్ (4), జాట్సన్ (4నెలలు) కుమారులు ఉన్నారు. ఈ నెల 7న పిల్లలిద్దరిని తీసుకోని పుట్టింటిలో నిద్ర చేసేందుకు కామారెడ్డి వెళ్ళింది. ఆమె తండ్రి కిషన్ కామారెడ్డిలో చర్చి ఫాస్టర్ పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో వారి కుటుంబం ఆదిలాబాద్ నుండి కామారెడ్డికి వచ్చింది. బుధవారం ఉదయం చిన్నబాబు జాట్సన్ కు టీకా వేయించేందుకు సమీప బందువు ఆశావర్కర్ జంగంపల్లిలో ఉండడంతో అక్కడికి బయలుదేరి స్కూటీపై నలుగురు వెళ్తున్నారు. ట్రిప్పర్ డ్రైవర్ రాంగ్ రూట్లో వచ్చి స్కూటీని ఢీకొట్టడంతో కిషన్ (50)కూతురు జస్విన్, మనవడు జోయల్ అక్కడికక్కడే మృతి చెందగా నాలుగు నెలల మనువడు జాట్సన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదదాయలు అలుము కున్నాయి.

జస్విన్ భర్త ఆగన్(భరత్కు మార్) చింతగాని మండలం చిన్నమండవలో చర్చి పాస్టర్‌గా పనిచేస్తున్నాడు. వీరిమృతితో ముష్టి కుంట్లగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



# నాణ్యతా ప్రమాణాలే మా మొదటి ప్రాధాన్యం

## రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 15,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలకు మొదటి ప్రాధాన్యతనిస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రమాణాల దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో బీఐఎస్ రూపొందించిన నేషనల్ బిల్డింగ్ కోడ్ ను పాటిస్తున్నామన్నారు. భారత తొలి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ స్థాపించిన ఈ శాఖ 79ఏళ్లలో దేశంలో 23వేలకు పైగా భారతీయ ప్రమాణాలను రూపొందిచండం గొప్ప విషయమని కొనియాడారు. నిత్య వినియోగ వస్తువులపై ఐఎస్ఐ మార్కు, బంగారు, వెండి ఆభరణాలపై హాల్‌మార్కు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులపై రిజిస్ట్రేషన్ మార్కులు వినియోగదారులకు విశ్వాసాన్నిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య కార్యదర్శి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటైందని ప్రమాణాల పెంపునకు ఈ కమిటీ కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రస్థాయి పురస్కారాలు జి ప్రసన్న కుమారి, తెలంగాణ మోడల్ స్కూల్, మహేశ్వరం, బండారి రజిత,కరీంనగర్ జిల్లా తీగలగుట్టపల్లి జెడ్‌పీ హైస్కూల్, శ్రీదేవి, జెడ్పీ హైస్కూల్, జెడ్పీ హైస్కూల్ ధర్మారావుపేట, కామారెడ్డి విద్యార్థులకు మానక్ వీర్ పురస్కారాల్ని అందజేశారు. వీరితో పాటు పలు ఉత్తమ పరిశ్రమలనూ మంత్రి సత్కరించారు. రాష్ట్రస్థాయిలో నాణ్యతా ప్రమాణాల పెంపులో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర ప్రభుత్వ శాఖలు కార్మికశాఖ, టీజీఎస్‌పీడీసీఎల్ లను మంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 350మంది పరిశ్రమ, విద్యా సంస్థలు, ప్రభుత్వ శాఖలు, వినియోగదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటర్ లోకల్ కేడర్ డిప్యూటేషన్లకు దరఖాస్తులు

## ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు ప్రకటించిన విద్యాశాఖ

### టీచింగ్, నాన్-టీచింగ్ సిబ్బందికి అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు15:** రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ ఇంటర్ లోకల్ క్యాడర్ తాత్కాలిక డిప్యుటేషన్లు, బదిలీల కోసం అర్హులైన టీచర్లు, నాన్‌టీచింగ్ సిబ్బంది నుండి ఆన్లైన్ దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యా సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్ బుధవారం సర్క్యులర్ జారీ చేశారు. ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ప్రకారం సబ్ కమిటీ సిఫార్సుల ఆధారంగా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన ఉద్యోగులు అక్టోబర్ 17 నుండి 24 వరకు స్కూల్‌ఎడ్యుడాట్, తెలంగాణగవ్‌డాట్‌ఇన్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతీయ సంయుక్త విద్యా సంచాలకులు (ఆర్‌జెడి), జిల్లా విద్యా అధికారులు (డీఈఓ) తమ పరిధిలోని టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందికి ఈ ఆదేశాలను తెలియజేసి, దరఖాస్తు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని విద్యాశాఖ సూచించింది. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తు ప్రతిని సంబంధిత ఆర్‌జెడి లేదా డిఈఓకార్యాలయానికి సమర్పించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియద్వారా టీచర్లకు ఇంటర్ లోకల్ క్యాడర్ తాత్కాలిక బదిలీలు సులభతరం కానున్నాయి. సాంకేతికసమస్యలు ఎదురైతే హెల్ప్ లైన్ నంబర్ +91 8523030307ను సంప్రదించవచ్చని ప్రకటనలో పేర్కొన్నారు.


# రేపు ఐపిఎస్ ప్రొబేషనరీల దీక్షాంత్ పరేడ్

## ముఖ్య అతిథిగా బిఎస్ఎఫ్ డిజి దల్జీత్ సింగ్ చౌదరి

### ఐపిఎస్ అభ్యర్థుల్లో పెరిగిన మహిళల సంఖ్య

### మొత్తం ఉద్యోగార్థుల్లో 36 శాతం మహిళలు

### తెలంగాణకు నలుగురు, ఎపికి ఐదుగురి కేటాయింపు



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న అమిత్‌గార్గ్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** యువ ప్రొబేషనరీ ఐపిఎస్ అధికారుల దీక్షాంత్ పరేడ్ శుక్రవారం జరగనుంది. శివార్లలోని శివరాంపల్లిలో గల సర్దార్ వల్లభ భాయి పటేల్ జాతీయ పోలీసు అకాడమిలో జరగనున్న ఈ దీక్షాంత్ పరేడ్‌కు సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్) డిజి దల్జీత్ సింగ్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. 77వ బ్యాచ్ ఐపిఎస్ అధికారులు పాల్గొననున్న ఈ దీక్షాంత్ పరేడ్ కోసం ఇప్పటికే పోలీసు అకాడ మి ముస్తా బయ్యింది. మొత్తం 190 మంది అధికారులు పాల్గొంటున్న ఈ పరేడ్‌లో 174 మంది ఐపిఎస్ అధికారులు కాగా మిగతా 16 మంది విదేశీ అధికారులున్నారు. మొత్తం అధికారుల్లో 65 మంది మహిళా అధికారులున్నారు. యువ ఐపిఎస్ అధికారులకు 45 వారాల పాటు కఠిన శిక్షణ ఇచ్చినట్లు బుధవారం జరిగిన మీడియా సమావేశంలో అకాడమి డైరక్టర్ అమిత్ గార్గ్ తెలిపారు. శిక్షణలో భాగంగా బేసిక్ కోర్సుతో పాటు అవుట్ డోర్, ఇండోర్ విభాగాలలో, సైబర్ భద్రత, అంతర్గత భద్రతపై నిపుణులచేత అభ్యర్థులకు శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఇదే సమయంలో యువ అధికారులకు పది వారాల సునిశిత కఠిన శిక్షణ ఇచ్చామని, ఈ పదివారాలు గ్రే హౌండ్స్‌తో పాటు సాయుధ బలగాలు, పారా మిలటరీ బల గాలు, మిలటరీలో వివిధ విభాగాలలో వీరంతా తర్ఫీదును పొందారని అమిత్ గార్గ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన గణేష్ వేడుకలతో పాటు మొహరం బందోబస్తులో యువ అధికారులు పాల్గొ న్నారని ఆయన తెలిపారు. దీంతో పాటు హైదరాబాద్ పోలీసు విభాగంలో కొనసాగుతున్న పలు ఉప విభాగాలను వీరు సందర్శించి అనుభవం గడించారని ఆయన వెల్లడించారు. ఈ ఏడాదికిగానూ తెలంగాణకు నలుగురు ఎపికి ఐదుగురు అధికారులను కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. కాగా ఐపిఎస్ అభ్యర్థుల్లో తొలిసారిగా 36శాతం మంది మహిళలు వున్నారని అమిత్ గార్గ్ తెలిపారు. ఇది ఒక రికార్డు అని ఆయన వెల్లడించారు.

గత ఏడాది 29 శాతం, 2023లో 21 శాతం, వుండగా ఈ ఏడాది 36 శాతం మంది మహిళలు వుండడం గొప్పగా వుందని ఆయన తెలిపారు. ఈసారి జరిగే దీక్షాంత్ పరేడ్‌లో ఐపిఎస్‌కు ఎంపికైన వారిలో యుపి నుంచి అ త్యధికంగా 20 మంది, రాజస్తాన్ నుంచి 11 మంది వున్నారని, తెలంగాణ నుంచి ఇద్దరు, ఎపి నుంచి ముగ్గురు వున్నారని అమిత్ గార్గ్ తెలిపారు . ఈ సమావేశంలో అకాడమి జాయింట్ డైరక్టర్ శ్రీనివాస వర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఏడుగురు యువ ఐపిఎస్‌లు తమ అనుభవాలను పంచుకున్నారు.



## కొత్తగా జెన్ సురక్షా, బీమా లక్ష్మి

### బీమా పాలసీలు ప్రారంభించిన సిఇఒ దొరైస్వామి

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఎల్ఐసీ రెండు కొత్త పాలసీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. జెన్ సురక్షా (ప్లాన్ 880), బీమా లక్ష్మి (ప్లాన్ 881) పేరుతో బుధవారం ఎల్ఐసీ సిఇఒ దొరైస్వామి ఈ కొత్త ప్లాన్‌లను ప్రారంభించారు. ఇటీవల జీఎస్టీ తగ్గించిన తర్వాత మొదటి రెండు ఉత్పత్తులని ఈ సందర్భంగా సిఇఒ తెలిపారు. వడ్డీ రేట్లు చాలా అస్థిరంగా ఉన్న ప్రస్తుత వాతావరణంలో, ఈ రెండు ప్లాన్‌లు పాలసీ వ్యవధి అంతటా హామీ ఇవ్వబడిన జోడింపులను అందిస్తాయన్నారు. రెండు ప్లాన్‌ల కింద చెల్లించిన మూడు పూర్తి సంవత్సరాల ప్రీమియంల చెల్లింపు తర్వాత ఆటో కవర్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని చెప్పారు. జెన్ సుక్షా అనేది లైఫ్ మైక్రో ఇన్సూరెన్స్ ప్లాన్‌గా, తక్కువ ఆదాయ వర్గాల వారిని దృష్టిలో ఉంచుకుని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇది ఆటో కవర్ సౌకర్యం మరియు హామీ ఇవ్వబడిన జోడింపులు పాలసీవ్యవధి అంతటా ప్రతి పాలసీ సంవత్సరం చివరిలో వార్షిక ప్రీమియంలో 4శాతం చొప్పున జమ చేయబడతాయన్నారు. పాలసీవ్యవధిలో పాలసీదారుడు దురదృష్టవశాత్తూ మరణించినట్లయితే ఈ పథకం కుటుంబానికి ఆర్థికసహాయం, జీవించి ఉన్న పాలసీదారునికి పరిపక్వతసమయంలో ఏకమొత్తం మొత్తాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఈపథకం ఎటువంటి వైద్యపరీక్షలు చేయించు కోకుండానే ప్రామాణిక ఆరోగ్యకరమైన జీవితాలకు మాత్రమే అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. ఇక బీమా లక్ష్మి మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన బీమా పథకంగా వెల్లడించారు. జీవిత బీమా పొందిన వారి ఎంపిక ప్రకారం ప్రతి 2 లేదా 4సంవత్సరాల తర్వాత లేదా ప్రీమియం చెల్లింపు ఆగిపోయిన తర్వాత కాలానుగుణంగా స్థిర డబ్బు తిరిగి చెల్లించబడుతుందని పేర్కొన్నారు. పరిమిత అనారోగ్యం మరియు ఆకర్షణీయమైన హామీ ఇవ్వబడిన మెచ్యూరిటీ ప్రయోజనాలను కవర్ చేస్తుం దన్నారు. అమలులో ఉన్నపాలసీలకు ప్రతి సంవత్సరం మొత్తం పట్టిక వార్షిక ప్రీమియంలో 7రేటుతో హామీఇవ్వబడిన జోడింపులు జమ చేయబడతాయన్నారు.

## రుణాల వడ్డీ ఖర్చులో రాష్ట్రానికి 9వ స్థానం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అప్పులకు సంబంధించి వడ్డీలకు గాను ఖర్చు చేయడంలో దేశంలో తెలంగాణ 9వ స్థానంలో ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన మొత్తం ఖర్చుల్లో 11.33 శాతం నిధులను వడ్డీల కింద సర్కార్ చెల్లించింది. 2013-14 నుండి 2022-23 ఆర్థిక సంవత్సరం వరకూ పదేళ్ల కాలంలో రాష్ట్రాలు చేసిన ఖర్చును కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనర (కాగ్) నివేదించింది. దేశంలోని మెజార్టీ రాష్ట్రాల్లో ప్రధానంగా వ్యవసాయం, ఇంధనం, సాంఘిక సంక్షేమం, క్రీడలు తదితర తొమ్మిది రంగాలపైనే ఎక్కువగా ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించింది. 2022-23లో ఉద్యోగుల జీతాల కోసం తెలంగాణ ఖజానా నుండి 13.38 శాతం ఖర్చు చేసింది. కేంద్రం ఇచ్చే గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులను తెలంగాణలో ఎక్కువగా జీతాలు, ఇతర ఖర్చుల కోసం వినియోగిస్తున్నారు. సబ్సిడీల నిమిత్తం రాష్ట్రంలో 5 శాతం నిధులను వ్యయం చేసింది. షేర్లు, ఈక్విటీలు, సెక్యూరిటీలు, టర్మ్ డిపాజిట్లు, ఇతర పెట్టుబడుల కోసం ఆ ఏడాది చేసిన ఖర్చు మొత్తంలో తెలంగాణ కేవలం 0.09 శాతం మాత్రమే వ్యయం చేసింది.

## పంటల కొనుగోళ్లకు సమన్వయ అధికారులు

### వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖరీఫ్ పంటలు మార్కెట్లకు వస్తున్న దృష్ట్యా అవసరమైన చర్యలు చేపట్టినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. పంటల కొనుగోళ్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు వెల్లడించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అన్ని పంటల కొనుగోళ్లకు ప్రతీ ఉమ్మడి జిల్లాకు ఒక సమన్వయ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. వీరు కలెక్టర్లతో సమన్వయం చేసుకొని రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. వివిధ పంటల కోతలు ప్రారంభమైన సందర్భంగా వాటి సేకరణ, మరియు మార్కెటింగ్ డిపార్ట్ మెంట్ ద్వారా వరి ధాన్య సేకరణలో అవసరమయ్యే క్లీనర్లు, టార్పలిన్లు, మున్నగు వాటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రేపటినుండి మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఆరంభిస్తున్నట్టు చెప్పారు. అదేవిధంగా సోయాబీన్ కొనుగోలు కేంద్రాలు కూడా ఆరంభించేందుకుచర్యలు తీసుకోవాలన్నారు.

టెండర్ల ప్రక్రియ పూర్తయినం దున జిన్నింగ్ సెంటర్లు వెంటనే నోటిఫై చేసి పత్తి కొనుగోళ్లు కూడా ఆరంభిం చేందుకు చర్యలుతీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, హాకా ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి, మార్క్ ఫెడ్‌ఎండీ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ బాయి పాల్గొన్నారు.



బుధవారం ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

## బిసిలకు 42శాతం రిజర్వేషన్లు న్యాయమే

### 18న జరిగే రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

### కార్యకర్తలు, నేతలకు మందకృష్ణ మాదిగ పిలుపు

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** జనాభాలో 60శాతానికిపైగా ఉన్న బిసిలకు 42 రిజర్వేషన్ల ఇవ్వడం న్యాయమైన డిమాండేనని వారి పోరాటానికి ఎంఆర్‌పిఎస్ ఎప్పటికీ మద్దతిస్తుందని సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో బిసి రిజర్వేషన్ల సాధనకై ఈనెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్‌కు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. బీసీలకు రావాల్సిన న్యాయమైన రిజర్వేషన్ల వాటా సాధనలో ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు సీరియస్‌గా శ్రమించాలని పిలుపునిచ్చారు. అలాగే సుప్రీంకోర్టులో సానుకూల నిర్ణయం వచ్చేలా అడ్డంకులన్నిటిని అధిగమించే విధంగా అవసరమైతే పార్లమెంట్ లో చట్టం అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం తన వంతు పాత్ర పోషించాలని డిమాండ్ చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రేవంత్ రెడ్డిని ఈవిషయంలో అభినందిస్తున్నామన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కూడా బీసీల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను కల్పిస్తూ అక్కడి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆ విషయం కూడా ప్రస్తుతం సుప్రీంకోర్టులోనే ఉందన్నారు. బిసిల స్థితిగతులపై పరిపూర్ణ అంశాలతో రిజర్వేషన్లు కేటాయించిన ప్రాధాన్యతను వివరించే 15000 పేజీలతో కూడిన ఫైల్ ను మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అందించిందని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం బిసిల న్యాయమైన రిజర్వేషన్ల వాటాకు మద్దతుగా సుప్రీంకోర్టుకు అఫిడవిట్ ఇచ్చే విధంగా బిజెపి పెద్దలు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్పి అధ్యక్షులు ఇంజం వెంకటస్వామి మాదిగ, చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, అందే రాంబాబు మాదిగ, టివి నరసింహా మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ, డప్పు మల్లికార్జున మాదిగ, కిషన్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

### పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ అప్రైజల్ కమిటీ ఆమోదించగానే

# ట్రిపులార్‌కు టెండర్లు

### ఉత్తర భాగంలో పనులకు నవంబరులో టెండర్ ప్రక్రియ

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రీజినల్ రింగురోడ్డు ఉత్తర భాగం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ అప్రైజల్ కమిటీ ఆమోదించగానే నిర్మాణ సంస్థల కోసం ప్రభుత్వం నవంబర్‌లో టెండర్ ప్రకటన వేసేందుకు మార్గం సుగమం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రీజినల్ రింగ్‌రోడ్డుకు 161ఎఎ నెంబరు కూడా తొలగించి కొత్త నెంబరు ఏర్పాటు చేసే దిశగా జాతీయ రహదారుల విభాగం కూడా యోచిస్తున్నది. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ప్రాజెక్ట్ అప్రైజల్ అండ్ టెక్నికల్ స్క్రూటినీ కమిటీ ఆమోదించడంతో రీజినల్ రింగురోడ్డు ఉత్తర భాగానికి సంబంధించి కీలక పురోగతిచోటుచేసుకుంది. ప్రధాన జాతీయ రహదారి ప్రాజెక్టులకు సంబంధించిన సాంకేతిక, ఆర్థిక సంబంధమైన సాధ్యాసాధ్యాలను అంచనా వేసి పరిశీలించి లోపాలను ఎత్తిచూపి వాటిని సరిదిద్దిన తర్వాత ప్రాజెక్ట్ అప్రైజల్ అండ్ టెక్నికల్ స్క్రూటినీ కమిటీ ఆమోదముద్ర వేయడంతో ఒక కీలక ఘట్టం ముగిసింది. రీజినల్ రింగురోడ్డు ఉత్తర భాగం సాంకేతిక, ఆర్థిక పరమైన అంశాల అప్రైజల్‌ను పూర్తి చేసుకుని పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ అప్రైజల్ కమిటీ ఆమోదముద్రకు వెళ్లింది. త్వరలో ఆ కమిటీ కూడా సమావేశమై దీనికి తుది అనుమతి ఇవ్వనుంది. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ అప్రైజల్ కమిటీ ఆమోదముద్ర లభిస్తుంది. దానికి కేంద్ర కేబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ పచ్చజెండా ఊపుతుంది. ఆ వెంటనే టెండర్లు తెరిచి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. నవంబరులో ఉత్తర భాగం టెండర్లను తెరవను న్నారు. ట్రిపులార్ రోడ్‌కు ఇచ్చిన 161ఎఎ నెంబరు పై గందరగోళం నెలకొంది. ఎన్‌హెచ్ 161 ఎఎ నేషనల్ ఎక్స్‌ప్రెస్ వే గానే రికార్డుల్లో ఉంటుంది. ప్రస్తుతం ఆ నంబరును సంగారెడ్డి నుంచి తూప్రాన్, గజ్వేల్, భువనగిరి మీదుగా చౌటుప్పల్ వరకు ఉన్న రోడ్డుకు ఉంది. గతంలో రాష్ట్ర రహదారిగా ఉన్న ఆ రోడ్డును రీజినల్ రింగురోడ్డు ప్రతిపాదన సమయంలో జాతీయ రహదారిగా గుర్తించారు. అప్పట్లో ఆ రోడ్డును రీజినల్ రింగురోడ్డులో భాగంగా అభివృద్ధి చేయాలన్న ఆలోచన ఉండేది. కానీ, దాన్ని ఎక్స్‌ప్రెస్ వేగా నిర్మించాలని నిర్ణయించటంతో, ఉన్న పాత రోడ్డు బదులు గ్రీన్‌ఫీల్డ్ రోడ్డుగా నిర్మించాలని ఆ తర్వాత నిర్ణయించారు. ఫలితంగా ఆ రోడ్డు దీనికి సమాంతరంగా కొనసాగనుంది. అయితే రీజినల్ రింగురోడ్డు జాతీయ రహదారి ఎక్స్‌ప్రెస్ వే రూపుదిద్దుకోనున్నందున, దానికి సమాంతరంగా కొనసాగే పాత రోడ్డును జాతీయ రహదారి హోదా తొలగించి తిరిగి రాష్ట్రరహదారిగా మార్చనున్నారు. అప్పుడు దానికి 161 ఏఏ నంబరు తొలగిపోతుంది. దాని నిర్వహణ పూర్తిగా రాష్ట్రప్రభుత్వ అధీనంలోని ఆర్‌అండ్ బి పరిధిలోకి చేరుతుంది. ఇప్పటికే 161 నంబరుతో ప్రధాన జాతీయ రహదారి, 161 ఏ నెంబరుతో మరో రోడ్డు ఉన్నందున 161 ఏఏ నంబరు ఏర్పడింది. మూడు రోడ్లకు అదే నంబరు ఉండనున్నందున అయోమయం లేకుండా రీజినల్ రింగురోడ్డుకు కొత్త నంబరు కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. . అప్పటివరకు 161 ఏఏతోనే రీజినల్ రింగురోడ్డు కొనసాగనుంది.

## ఎట్టకేలకు నేటి నుండి మక్కల కొనుగోళ్లు

### గత నెలాఖరు నుండే మార్కెట్లకు రాక

### తక్కువ ధరలకు తెగనమ్ముకున్న రైతాంగం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎట్టకేలకు మార్క్‌ఫెడ్ అధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోళ్లు నేడు ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు మార్క్‌ఫెడ్ నేతృత్వంలో గురువారం నాడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మొక్కజొన్న పంటకు సంబంధించి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో సేకరణ జరగనుంది. ఇందుకు గాను మార్క్‌ఫెడ్‌ను నోడల్ ఏజెన్సీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రం మొత్తం మీద 8.66 లక్షల టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక మొక్కజొన్నకు కేంద్రం కనీస మద్దతు ధర 2,400 రూపాయలు కాగా, రాష్ట్రంలోని వివిధ మార్కెట్లలో వీటి కొనుగోలు ధర రూ.1,800 రూపాయల నుండి 2 వేల రూపాయల వరకూ ఉంది. ఈ పరిస్థితుల్లో మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ముందుగా వేసిన మొక్కజొన్న దిగుబడులను అమ్ముకునేందుకు గత నెల మూడో వారం నుంచే రైతులు మార్కెట్లోకి తీసుకురావడం ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు చెప్పిన రేటుకే అమ్ముకోవాల్సి వచ్చింది. దీనికి తగినట్లుగా వర్షాల నుంచి మొక్కజొన్నను కాపాడుకోవడం కత్తిమీద సామే అయింది. రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్న సాధారణ విస్తీర్ణం 5,73,648 ఎకరాలు కాగా, ఈ ఖరీఫ్ సీజనులో 118.79 శాతం మేర 6,81,432 ఎకరాల్లో సాగైంది. గత ఏడాది ఇదే సీజనులో 5,69,305 ఎకరాల్లో సాగు కాగా, అంతకన్నా ఈసారి 1.12 లక్షల ఎకరాల్లో ఎక్కువగా మొక్కజొన్న సాగు చేయడం విశేషం. అత్యధికంగా రాష్ట్రంలోని కొత్తగూడెం జిల్లాలో 96,882 ఎకరాల్లో, రంగారెడ్డిలో 68,654 ఎకరాల్లో, మహబూబాబాద్ 62,566 ఎకరాలు, నాగర్ కర్నూలులో 56,906 ఎకరాలు, నిజామాబాద్ 52,093 ఎకరాల్లో, కామారెడ్డిలో 50,728 ఎకరాలు, మహబూబ్‌నగర్‌లో 37,700 ఎకరాలు, జగిత్యాలలో 32,463 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారు, అయితే ఇటీవల కాలంలో రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు నిజామాబాద్, కామారెడ్డి, కొత్తగూడెం తదితర జిల్లాలో మొక్కజొన్న రైతులను నిండా ముంచాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 50 వేలకు పైగా ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బతింది. వర్షాలతో ఆరబోసిన మొక్కజొన్న పంట తడిసి ముద్దైంది. దీంతో మొక్కజొన్న పంట రంగు మారుతుంది. గింజ ఆరకముందే నానడంతో గింజలకు మొలక లొచ్చే ప్రమాదంఏర్పడింది. దీంతో పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదోనని ఆందోళన చెందుతున్నారు.

## విస్తృతంగా వ్యవసాయ విద్య, పరిశోధనలు

### అందుబాటులో డ్యూయల్ డిగ్రీ విధానం

### ఆస్ట్రేలియా సిడ్నీ వర్సిటీతో తెలంగాణ వర్సిటీ ఒప్పందం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త :** వ్యవసాయ విద్య, పరిశోధన రంగంలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కీలక అడుగు ముందుకేసింది. ఆస్ట్రేలియాకు చెందిన వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆయాన్ అండర్సన్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం, తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులకు మధ్య హైదరాబాద్‌లో కీలక సమావేశం జరిగింది. వ్యవసాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఇతర అధికారులతో కలసి ఆస్ట్రేలియా ప్రతినిధి బృందంతో చర్చలు జరిపింది. ఈ నేపథ్యంలో వ్యవసాయ విద్య, పరిశోధన రంగాలలో సంయుక్తంగా చేపట్టేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూడేళ్లు తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోను, నాలుగో సంవత్సరం సిడ్నీ లోని వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీలో చదువుకునే విధంగా డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాం పై ఒప్పందం జరిగింది. నాలుగు సంవత్సరాలు పూర్తి చేసిన తర్వాత విద్యార్థులు వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి బీఎస్సీ అగ్రికల్చర్ డిగ్రీని, వెస్టన్ సిడ్ని యూనివర్సిటీ నుంచి బీఎస్సీ వ్యవసాయ ఆహార శాస్త్రంలో డిగ్రీని పొందుతారు. విద్యార్థులు తదుపరి పీజీ, పీహెచ్డీ కోర్సులను వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీలో నేరుగా చేసుకొనే విధంగా ఒప్పందం చేసుకున్నారు. కాగా తెలంగాణ నుండి ప్రతి సంవత్సరం 25 నుంచి 30 మంది విద్యార్థులకు ఆస్ట్రేలియాలో నేరుగా చదువుకునే అవకాశం కలుగుతుంది. ఈ సందర్భంగా వెస్టన్ సిడ్నీ యూనివర్సిటీ విసి అయాన్ అండర్సన్ మాట్లాడుతూ భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఇప్పటికే డబ్ల్యూ.ఎస్.యుతో అవగాహన కుదుర్చుకుందన్నారు. దాని ప్రకారం భారతదేశంలోని వివిధ వ్యవసాయ విశ్వవిద్యాలయాలతో సంయుక్తంగా విద్య, పరిశోధనా రంగాలలో కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉందని తెలిపారు. గత కొన్ని నెలలుగా చర్చల అనంతరం ఈ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాం ఈ సంవత్సరం నుండి ప్రారంభిస్తున్నామని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయరంగంలో ప్రవేశపెట్టే విధంగా అగ్రిరోబోటిక్స్, కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికపరిజ్ఞానాలపై ఒప్పందం కుదిరిందన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో 260 కిలోల గంజాయి పట్టివేత

**మునిపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద ఎస్-న్యాస్, మునిపల్లి పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి సుమారు 1.30 కోట్ల విలువ గల 260 కిలోల నిషేదిత ఎండు గంజాయి పట్టుకున్నారు. నలుగురు అంతర్రాష్ట్ర అక్రమ రవాణాదారులు ఒరిస్సా రాష్ట్రం నుంచి మహారాష్ట్రకు అక్రమంగాఎండు గంజాయిని తరలిస్తున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం నాడు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశానుసారం మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్, ఎస్‌న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్ తమ సిబ్బందితో కలిసి మునిపల్లి మండలం కంకోల్ దక్కన్ టోల్‌ప్లాజా వద్ద మధ్య రాత్రి 1.30 గంటల సమయంలో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా హైదరాబాద్ నుండి సంగారెడ్డి జిల్లా మీదుగా వెళుతున్న బ్రీజా కారు, మహేంద్రా బోలేరో వహనాలను తనిఖీ చేయగా వాటిలో 130ప్యాకెట్ల ఎండు గంజాయి గుర్తించినట్టు, వాటి విలువ కోటి 30 లక్షల విలువ వుంటుందని పోలీసులు తెలిపారు. ఈ గంజాయిని ఒడిశాలోని గంజాం జిల్లా నుంచి మహారాష్ట్రలోని మాలెగావ్ ప్రాంతంలో విక్రయిస్తున్నట్టు గంజాయి సరఫరాదారుడు రాజ్‌కుమార్ తెలిపారు. కాగా నలుగురు నిందితులు పట్టుపడగా మరికొందరు పారిపోయినట్టు తెలిసింది. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు.

## మంత్రి కొండా సురేఖ ఇంటి వద్ద హైడ్రామా

### సుమంత్‌ను అరెస్ట్ చేసేందుకు వెళ్లిన పోలీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు15:** అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కార్యాలయంలో ఓఎస్డీగా పనిచేస్తున్న ఎన్.సుమంత్‌పై రాష్ట్ర ప్రభుత్వం వేటు వేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు అతడిని తక్షణమే విధుల నుంచి తప్పిస్తూ.. పీసీబీ కార్యదర్శి రవి గుగులోతు మంగళవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే బుధవారం రాత్రి 10 గంటల సమయంలో మంత్రి కొండా సురేఖ ఇంటి వద్ద హైడ్రామా చోటుచేసుకుంది. విధుల నుంచి తొలగించబడిన సుమంత్‌ను అరెస్ట్ చేసేందుకు టాస్క్ ఫోర్స్ పోలీసులు మఫ్టీలో మంత్రి ఇంటికి వెళ్లారు. దీంతో కొండా సురేఖ కుమార్తె సుస్మిత వారితో వాగ్వాదానికి దిగింది. ఇంట్లోకి రావొద్దంటూవార్నింగ్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. అదేవిధంగా సుమంత్ అరెస్ట్‌కు కారణాలు చెప్పాలని పోలీసులతో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. కాగా, సుమంత్ పై పలు ఆరోపణలు రావడంతోనే సర్కార్ విధుల నుంచి తొలగింపు నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. కొండా సురేఖ శాఖలో కీలక ఫైళ్ల మూమెంట్, డిప్యుటేషన్లు, బదిలీలు, ప్రతి పనికి ఒరేటు అంతా సుమంత్ చెప్పినట్లే జరుగుతున్నాయనే ప్రచారం కూడా ఉంది. ఇదే విషయాన్ని అధికారులు, బాధితులు సీఎం రేవంత్రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా సీఎస్‌తో పాటు సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.


## చండీఘర్‌లో ఐపిఎస్ అధికారి పూరన్ కుమార్ అంత్యక్రియలు పూర్తి

### సతీమణి అంగీకారంతో భద్రత మధ్య పోస్టుమార్టం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఈ నెల ఏడవ తేదీన ఆత్మహత్య చేసుకున్న హరియాణా రాష్ట్ర సీనియర్ ఐపిఎస్ అధకారి పూరన్ కుమా ర్ మృతదేహానికి బుధవారంసాయంత్రం భారీ భద్రత మధ్య ఛండీఘడ్‌లో అంత్యక్రియలు జరిగాయి. అంతకు ముందు ఛండీఘడ్‌లోని పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ హాస్పిటల్‌లో తొమ్మిది రోజులుగా భద్రపరిచిన పూరన్ కుమార్ మృతదేహానికి బుధవారం మధ్యాహ్నం ఆయన సతీమణి ఆ రాష్ట్ర ఐఎఎస్ అధికారి అమ్నీత్ కుమార్ ఇతర కుటుంబ సభ్యుల సమ్మతితో వైద్య నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించారు. ఛండీఘడ్ కోర్టు ఆదేశాల మేరకు పూరన్ కుమార్ సతీమణి, ఇతర కుటుంబ సభ్యుల అనుమతితో పోస్టుమార్టం జరిగి ంది. కోర్టు ఆదేశాల మేరకు పోస్టుమార్టంను వీడియో తీశారు. ఆ తరువాత పూరన్ కుమార్ మృతదేహాన్ని ఆయన కుటుంబ సభ్యులకు అప్పగించగా అనంతరం ఛండీఘడ్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. కాగా అంత్యక్రియల్లో పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**తన భర్త ఆత్మహత్యపై నిస్పక్ష విచారణ జరగాలి:పూరన్ కుమార్ సతీమణి డిమాండ్:** ఇదిలా వుండగా తన భర్త పూరన్ కుమార్ ఆత్మహత్యపై నిస్పక్షపాతంగా విచారణ జరగాలని ఆయన సతీమణి, హరియాణా రాష్ట్ర సీనియర్ ఐఎఎస్ అధికారిణి అమ్నీత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర సర్కారు తనకు హామీ ఇచ్చిందని, దీని తరువాతే తన భర్త మృతదేహానికి పోస్టుమార్టం చేసేందుకు అంగీకరించినట్లు బుధవారం ఛండీఘడ్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆమె తెలిపారు. న్యాయ వ్యవస్థ, పోలీసు వ్యవస్థల పై తనకు పూర్తిగా నమ్మకం వుందని ఆమె వెల్లడించారు. సర్కారు తనకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆమె కోరారు.

**పూరన్ కుమార్ సతీమణిని అరెస్టు చేయాలని ఆత్మహత్య చేసుకున్న ఏఎస్ఐ కుటుం బీకుల డిమాండ్:** కాగా పూరన్ కుమార్ ఆత్మహత్య ఘటనపై విచారించేందుకు ఏర్పాటైన సిట్‌లో సభ్యుడుగా వున్న రోహతక్ జిల్లా సైబర్ సెల్ ఏఎస్ఐ సందీప్ కు మార్ ఆత్మహత్య ఉదంతం కీలక మలుపు తిరిగింది. మంగళవారం నాడు ఆయన తన ఇంట్లో రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడడం తెలిసిందే. ఆత్మహత్యకు ముందు సందీప్ కుమార్ ఒక లేఖను రాశారు. ఇందులో పూరన్ కుమార్‌పై తీవ్ర మైన



అభియోగాలను మోపారు. పూరన్ కుమార్ అవినీతి అధికారి అని ఆరోపించారు. తన అవినీతి బండారం రట్టవడంతోనే ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ సందీప్ కుమార్ ఆరోపించారు. కాగా తన భర్త ఆత్మహత్యకు పూరన్ కుమార్ ఆయన సతీమణి అమ్నీత్ కుమార్‌లు కారణమని సందీప్ కుమార్ సతీమణి ఆరోపించా రు. ఈ కేసులో అమ్నీత్ కుమార్‌ను వెంటనే అరెస్టు చేయాలని, అప్పటి వరకు తన భర్త మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించేది లేదని ఆమె తెలిపారు. దీనిపై పోలీసులు విచారిస్తున్నారు.

## మీరు వృద్ధి చెందండి.. దేశాన్ని అభివృద్ధిపథంలో పయనింపజేయండి

### మనసులను ప్రకాశింపజేసి హృదయాలకు వికసితం చేసేవాడే నిజమైన గురువు : గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ

### వైభవంగా డా. కలామ్ బెస్ట్ టీచర్స్ అవార్డులు-2025 ప్రదానం



**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 15 ప్రభాతవార్త :** మీరు వృద్ధి చెందండి. దేశాన్ని అభివృద్ధిపథంలో పయనింపజేయండి అని భారతదేశ 11వ రాష్ట్రపతి భారతరత్న డా. ఏపిజె.అబ్దుల్ కలాం విద్యార్థులకు మార్గదర్శకం చేశారని తెలంగాణ రాష్ట్ర గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ గుర్తుచేశారు. ఆప్ బడో, దేశ్ కో బడావో నినాదం అటు అధ్యాపకులను ఇటు విద్యార్థులను శక్తివంతం చేస్తుందన్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీ లక్ష్యం వికసిత్ భారత్ కోసం ప్రతీ యువకుడిలో మార్పును తీసుకువచ్చి 2047 నాటికి స్వయం సమృద్ధి సాధించిన దేశంగా భారతదేశాన్ని రూపొందించడానికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. అబ్దుల్ కలాం చే ప్రారం భింపబడిన లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా. కలామ్ బెస్ట్ టీచర్స్ అవార్డు-2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ ప్రొఫెసర్ ఎన్.బాలకృష్ణ సుదర్శన్ ఆచార్య, డా.ఈ.నవీన్ నికోలస్, డా. జి.సతీష్‌రెడ్డి, ఎస్.ఎన్.రెడ్డి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి అబ్దుల్‌కలాం చిత్రప టానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రసంగించారు. మనసులను ప్రకాశింపజేసి హృదయాలకు వికసితం చేసేవాడే నిజమైన గురువు అన్నారు. అలాంటి గురువులకు తలవంచి నమస్కరించి ఎల్లవేళలా గౌరవించాలని డా. కలాం స్వయంగా తెలిపారన్నారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పాల్గొని అబ్దుల్‌కలాంకు నివాళులర్పించి లీడ్ ఇండియా ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ మీకు ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని భరోసానిచ్చి, అవార్డు గ్రహీతలైన టీచర్లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా భారత యువతకు ప్రేరణనిచ్చిన డా. అబ్దుల్‌కలాం విలువలు-జ్ఞానం, క్రమశిక్షణ, సేవాభావం, జాతీయాభివృద్ధిని ఉపాధ్యాయుల ద్వారా ప్రతీ విద్యార్థి మనసులో నాటాలని లీడ్ ఇండియా ఫౌండేషన్ సంకల్పించిందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుదర్శన్ ఆచార్య తెలిపారు.

## కలాం చిత్రపటానికి నివాళులు అర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు15:** మాజీ రాష్ట్రపతి, భారతరత్న అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంఎల్ఏ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బ్రిటీష్ పార్లమెంట్‌ను సందర్శించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్, చైర్మన్ సుఖేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు15:** యునైటెడ్ కింగ్ డమ్ (యుకె) పార్లమెంట్‌ను తెలంగాణ శాసన సభ బృందం బుధవారం సందర్శించింది. లండన్‌లోని ప్యాలెస్ ఆఫ్ వెస్ట్ మిన్‌స్టర్‌లో ఉన్న గ్రేట్ బ్రిటన్ హౌజ్ ఆఫ్ పార్లమెంట్‌ను సందర్శించి, అందులోని హౌజ్ ఆఫ్ లార్డ్స్, హౌజ్ ఆఫ్ కామన్స్‌లను పరిశీలించింది. బార్బడోస్ దేశంలో జరిగిన 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఎ) కాన్ఫరెన్స్ అనంతరం స్టడీ టూర్‌లో భాగంగా యుకెలో తెలంగాణ శాసనసభా బృందం పర్యటిస్తుంది. తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, లేజిస్లేటివ్ సెక్రటరీ డాక్టర్ వి.నర్సింహా చార్యులు, అధికారులు బ్రిటీష్ పార్లమెంట్‌ను సందర్శించారు.



## జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం

### త్వరలో అక్రిడిటేషన్ పాలసీ: మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు15:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్‌వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయపద్ధతిలో అక్రిడిటేషన్‌పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కి తీసుకురావాలని ఆదేశించారు.

## రెవెన్యూలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టాం: మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు15:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలను చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ కలెక్టర్‌ల నుంచి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి పొందిన 13 మంది అధికారులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా తమ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయాలని అప్పుడే ప్రభుత్వ లక్ష్యంనెరవేరుతుందన్నారు. సాదాబైనామాల దరఖాస్తుల పరిష్కారానికి భూభారతిచట్టంలో స్పష్టమైన నిబంధనలను రూపొందించడం జరిగిందని దీనికి అనుగుణంగా సాదాబైనామా దరఖా స్తులను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గత ప్రభుత్వంలో సాదా బైనామాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు, కానీ 2020 ఆర్వోఆర్ చట్టంలో పరిష్కారం చూపించలేదని ఫలితంగా 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండాపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించగా స్టే విధించిందని దీనిపై ఇటీవల కోర్టు స్టేనుతొలగించడం జరిగిందన్నారు. రెవెన్యూ విభాగంలో వీలైనంతవరకూ అన్నికేడర్లలో పదోన్నతులు కల్పించామన్నారు. పదోన్నతులు పొందినవారు ప్రజలతో మమేకమై రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలన్నారు.

# 'కె-ర్యాంప్' అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

## -ప్రొడ్యూసర్స్ రాజేశ్ దండ, శివ బొమ్మకు



**సక్సెస్ ఫుల్ హీరో** కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా 'కె-ర్యాంప్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేశ్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'కె-ర్యాంప్' సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈసందర్భంగా.. ప్రొడ్యూసర్ రాజేశ్ దండ మాట్లాడుతూ కిరణ్ అబ్బవరం గారితో నేను ఒక సినిమా చేయాలి. రూల్స్ రంజన్ తర్వాత మా కాంబోలో ఒక సినిమా చేయాలని నిర్ణయించాం. దర్శకుడు జైన్స్ నాని కిరణ్ గారితో ఏడాదిన్నరగా ట్రావెల్ చేస్తున్నారు. ఆయన చెప్పిన కథ నచ్చి నా దగ్గరకు పంపించారు. కథ వినగానే నాకూ నచ్చింది. ఇందులో హీరో పాత్ర పేరు కుమార్. ఆ క్యారెక్టరైజేషన్ ఆకట్టుకుంది. ముందుగా ఈ చిత్రానికి కుమార్ ర్యాంప్ అనే టైటిల్ అనుకున్నాం. అయితే అది కాస్త లెంగ్తీగా ఉందని 'కె-ర్యాంప్' అని పెట్టాం. 'కె-ర్యాంప్' అనే టైటిల్ కొందరికి బూతులా అనిపించవచ్చు. అది వారి దృష్టి కోణం. కుమార్ అనే పేరున్న హీరో క్యారెక్టరైజేషన్ నేపథ్యంగా 'కె-ర్యాంప్' అని పెట్టాం. కిరణ్ గారి గత సినిమా 'క' సినిమా కూడా కె అనే అక్షరంతో ఉంది కాబట్టి అది కూడా సెంటిమెంట్ గా భావించాం. నేను బాలకృష్ణ గారి అభిమానిని. 'కె-ర్యాంప్' ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌కు మూడు వేల మందికిపైగా రావడం సర్ ప్రైజ్ అయ్యాను. ఆ హైప్‌లో బాలకృష్ణ గారిలా తొడగట్టి మా మూవీ విజయం సాధిస్తుందని చెప్పాను. నేను సాధారణంగా ఎక్కువగా మాట్లాడను. కానీ మన సినిమా గురించి మనం చెప్పుకోకుంటే ఎలా ఉంటుందని మాట్లాడుతున్నా. మా సంస్థలో అతి తక్కువ టైమ్‌లో రిలీజ్ అవుతున్న చిత్రమిదే. సినిమా ప్రారంభించిన ఆరో నెలలో రిలీజ్‌కు తీసుకొస్తున్నాం. ఈ చిత్ర కథపై దర్శకుడు, హీరో ముందే ప్రిపేర్ అయి ఉండటం, అనవసర సన్నివేశాలను స్క్రిప్ట్ దశలోనే ఎడిట్ చేసుకోవడంతో మేకింగ్ టైమ్ చాలా తగ్గింది. అనుకున్నది అనుకున్నట్లు త్వరగా చేయగలిగాం. కథానుసారమే కేరళ బ్యాక్ డ్రాప్ ఉంది. కేరళలో షూటింగ్ చేయడం వల్ల సినిమాకు కొత్త లుక్ వచ్చింది. విజువల్‌గా బ్యూటీ యాడ్ అయ్యింది. కథలో హీరోయిన్ కేరళ అమ్మాయి. అక్కడ కాలేజ్‌లో చేసిన సీన్స్, ఓనమ్ సాంగ్ విజువల్‌గా కలర్ ఫుల్‌గా వచ్చాయి. థియేటర్స్‌లో ఆ విజువల్ బ్యూటీని మీరంతా ఎంజాయ్ చేస్తారు.

మా సంస్థకు ప్రధాన బలం ఫ్యామిలీ ఆడియెన్స్. మా సంస్థలో వచ్చిన సామజవరగమన, ఊరు పేరు భైరవకోన, ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం వంటి చిత్రాలన్నీ ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరించారు. 'కె-ర్యాంప్' చూస్తున్నప్పుడు కూడా ఫ్యామిలీ ఆడియెన్స్ ఎక్కడా ఇబ్బంది పడరు. మీరు మా సినిమా టీజర్‌కు, ట్రైలర్‌కు తేడా చూసే ఉంటారు. కావాలనే కొన్ని తగ్గించాం. హీరో క్యారెక్టరైజేషన్ కోసం డైరెక్టర్ కొన్ని డైలాగ్స్ సహజంగా రాసుకున్నారు. మనం ఫ్రెండ్స్‌తో చిల్ అయ్యేప్పుడు ఎలా మాట్లాడుకుంటామో అలా డైలాగ్స్ ఉంటాయి. సెన్సార్ నుంచి ఎ సర్టిఫికెట్ వచ్చింది. ప్రేక్షకులు ఈ క్యారెక్టర్స్‌ను ఫాలో అవుతారేమో అనే సందేహంతో ఎ సర్టిఫికెట్ ఇచ్చారు. ఎ సర్టిఫికెట్ ఉన్నా, మాకు ఇంకా చాలా డైలాగ్స్ పెట్టుకునే అవకాశం ఉన్నా, ఫ్యామిలీ ఆడియెన్స్ ఇబ్బంది పడవద్దనే వాటిని చేర్చలేదు. కిరణ్ అబ్బవరం గారితో చాలా కంఫర్ట్‌గా వర్క్ చేశాం. ఆయన హీరో, మేము ప్రొడ్యూసర్ అనే భావన కలగలేదు. సినిమా చిత్రీకరణ సమయంలో కిరణ్ గారు ఎంతో సహకరించారు. ఆయన ఇంకా ముందే మాకు పరిచయం అయిఉంటే బాగుండేది అనిపించింది. ఇకపై కిరణ్ గారితో వరుసగా సినిమాలు చేయాలనిపిస్తోంది. మా సంస్థతో అల్లరి నరేష్ గారికి, సందీప్ కిషన్ గారికి ఎలాంటి మంచి అనుబంధం ఉందో కిరణ్ గారితో కూడా అలాంటి రిలేషన్ ఏర్పడింది. దీపావళికి బాక్సాఫీస్ పోటీ ఉంది. అన్ని సినిమాలూ ఆదరణ పొందాలని కోరుకుంటున్నా. మేము నాలుగు నెలల కిందటే దీపావళి రిలీజ్ అని అనౌన్స్ చేశాం. గతేడాది దీపావళికి కిరణ్ గారికి క సినిమాతో హిట్ దక్కింది. అంతకు మించిన విజయాన్ని మా 'కె-ర్యాంప్' సినిమా అందిస్తుందని ఆశిస్తున్నాం. చేతన్ భరద్వాజ్ ది బెస్ట్ మ్యూజిక్ ఇచ్చారు. మా బ్యానర్‌లో వచ్చిన చిత్రాల్లో ఇంటర్వెల్ సర్ ప్రైజ్ చేస్తుంది. అలాగే'కె-ర్యాంప్' లోనూ ఇంటర్వెల్ ఆసక్తి కలిగిస్తుంది. హీరో క్యారెక్టరైజేషన్‌తో పాటు, నరేష్, వెన్నెల కిషోర్ క్యారెక్టర్స్ ఆకట్టుకుంటాయి. మేము ఒక మూవీ చేస్తే క్వాలిటీలో కాంప్రమైజ్ కాకుండా చేస్తాం. కావాల్సిన ఆర్టిస్టులను వెయిట్ చేసైనా తీసుకుంటాం. అలాగే కామ్నా జఠ్మలానీ, విమలారామన్ గారిని తీసుకున్నాం. మా పాప కూడా ఈ చిత్రంలో ఓ రోల్ చేసింది. ఇప్పటిదాకా మా సంస్థలో చేసిన ప్రతి సినిమాకు అన్ని విధాలా మంచి బిజినెస్ జరిగింది. 'కె-ర్యాంప్' ట్రేడ్ నుంచి అలాంటి రెస్పాన్స్ వచ్చింది. శివ బొమ్మకు నా స్నేహితుడు. ఈ చిత్రంతో నాతో పాటు ప్రొడక్షన్‌లో భాగమయ్యారు. నా మీద నమ్మకంతో కథ కూడా వినకుండా పార్టనర్‌గా చేసేందుకు ముందుకొచ్చారు. మా కాంబినేషన్‌లో ఇకపై మరిన్ని మూవీస్ చేయబోతున్నాం. నా ఫేవరేట్ హీరో బాలకృష్ణ గారితో సినిమా చేయాలనేది నాకోరిక. మంచి కథ కుదిరితే ఆయనను అప్రోచ్ అవుతాం. మా సంస్థలో సామజవరగమన 2 చేస్తాం. అదే టీమ్ కాంబినేషన్‌లో సీక్వెల్ మూవీ ఉంటుంది. ప్రస్తుతం హీరోయిన్ సంయుక్త గారితో ఫీమేల్ ఒరియెంటెడ్ మూవీ జరుగుతోంది. ఈ దీపావళికి ఆ సినిమా ఫస్ట్ లుక్, టైటిల్ రిలీజ్ చేస్తాం. నెక్ట్స్ ఇయర్ రిలీజ్ ఉంటుంది. అన్నపూర్ణ స్టూడియోస్‌తో కలిసి అల్లరి నరేష్ గారితో ఓ సినిమా నిర్మిస్తున్నాం. అన్నారు.

ప్రొడ్యూసర్ శివ బొమ్మకు మాట్లాడుతూ దీపావళి పండక్కి మీ అందరి ముందుకు 'కె-ర్యాంప్' సినిమాతో వస్తుండటం సంతోషంగా ఉంది. ఈ కథను ఎంతో మెచ్యూర్డ్‌గా తెరకెక్కించారు మా డైరెక్టర్ నాని. ప్రొడ్యూసర్ రాజేశ్ గారితో కలిసి కంఫర్ట్‌గా ఈ మూవీకి ప్రొడక్షన్ చేశాం. కుమార్ పాత్రలో హీరో కిరణ్ అబ్బవరం ఎనర్జిటిక్ గా పర్ ఫార్మ్ చేశారు. ప్రొడక్షన్ టైమ్ లోనే ఈ సినిమా తప్పకుండా సక్సెస్ అవుతుందనే నమ్మకం కలిగింది. మ్యూజిక్, ఎడిటింగ్, డీవోపీ..ఇలా మా టీమ్ లోని వాళ్లంతా సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లారు. హీరోయిన్ క్యారెక్టర్ సర్ ప్రైజ్ చేస్తుంది. నరేష్ గారు, వెన్నెల కిషోర్ పాత్రలను ప్రేక్షకులు గుర్తుపెట్టుకుంటారు. 'కె-ర్యాంప్' సినిమాను అన్ని వర్గాల ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాం.

# 'మిత్ర మండలి'కి ఫ్యామిలీతో రండి.. మనస్ఫూర్తిగా నవ్విస్తాం: బన్నీ వాస్



**బీవీ వర్క్స్ బ్యానర్ మీద** బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీలో ప్రియదర్శి, నిహారిక ఎన్‌ఎం హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు విజయేందర్ దర్శకత్వం వహించారు. బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, సత్య, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, విటివి గణేష్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని అక్టోబర్ 16న విడుదల చేస్తున్నారు. ఇక కంటెంట్ మీదున్న నమ్మకంతో అక్టోబర్ 15న సాయంత్రం ప్రీమియర్లతో ఆడియెన్స్ ముందుకు వచ్చారు. ప్రీమియర్ల ప్రదర్శన కంటే ముందు చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో.. బన్నీ వాస్ మాట్లాడుతూ.. 'మిత్ర మండలి' ప్రీమియర్లకు మంచి స్పందన వస్తోంది. డిమాండ్ పెరుగుతుండటంతో స్క్రీన్లను పెంచుకుంటూ వెళ్తున్నాం. సెకండ్ షోలకి కూడా డిమాండ్ పెరిగింది. విజయవాడ, వైజాగ్‌లోనూ ప్రీమియర్లకు డిమాండ్ పెరిగింది. ప్రీమియర్లతో వచ్చే మౌత్ టాక్‌తో మరింత ప్రయోజనం చేకూరుతుందని మేం భావిస్తున్నాం. అందరూ ఫ్యామిలీతో సినిమాకు రండి.. అందర్నీ హాయిగా నవ్వించి బయటకు పంపిస్తాం. మనస్ఫూర్తిగా నవ్విస్తామని మాత్రం చెప్పగలను. ఇప్పటి వరకు అయితే మేం మంచి చిత్రాన్ని తీశామని అనుకుంటున్నాం. ఈ మూవీ కోసం పని చేసిన నా టీంకు థాంక్స్. ఇప్పటి వరకు సహకరించిన మీడియాకి థాంక్స్ అని అన్నారు. ప్రియదర్శి మాట్లాడుతూ.. 'మిత్ర మండలి' అందరినీ నవ్వించేలా ఉంటుంది. ఓ కొత్త కంటెంట్‌తో అందరి ముందుకు రాబోతోన్నాం. ఇక ఇందులో నేను డ్యాన్స్ మూమెంట్స్ కూడా చేయాల్సి వచ్చింది. ఇందులో మేం ఏం చేసినా కూడా సినిమా, స్క్రిప్ట్‌కు తగ్గట్టే ఉంటుంది. బన్నీ వాస్ గారు ఎప్పుడూ సినిమా కోసం తపిస్తూనే ఉంటారు. ఈ మూవీకి అసలు సిసలు హీరో ఆయనే' అని అన్నారు. నిహారిక ఎన్ ఎం మాట్లాడుతూ.. 'మిత్ర మండలి' లాంటి చిత్రంలో నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన టీంకు థాంక్స్. తెలుగులో ఇదే నాకు మొదటి చిత్రం. సాయంత్రం ప్రీమియర్లు పడుతున్నాయి. ఎలాంటి ఫలితం వస్తుందో అని నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. సినిమా పెద్ద హిట్ అవ్వాలని, అందరికీ మంచి పేరు రావాలని ఈరోజు దేవుడికి వంద సార్లు దండం పెట్టుకుని ఉంటాను' అని అన్నారు. దర్శకుడు విజయేందర్ మాట్లాడుతూ.. 'మిత్ర మండలి' స్క్రిప్ట్ రాసుకున్నప్పుడే.. ఏ పాత్ర ఎలా ప్రవర్తించాలి?.. ఎలా మాట్లాడాలి? అన్నది రాసుకున్నాను. నాకు మొదటి సినిమా కావడం, ఇంత మందిని హ్యాండిల్ చేయడం కాస్త ఇబ్బందిగానే అనిపించింది. కానీ నాకు బన్నీ వాస్ గారు మాత్రం చాలా సహకరించారు. ఈ కార్యక్రమంలో బన్నీ వాస్ మాట్లాడుతూ 'మిత్ర మండలి' ట్రైలర్ ఓ వర్గానికి బాగా నచ్చింది. మా మూవీ కంటెంట్ మీదున్న నమ్మకంతో ప్రీమియర్లు వేయాలని అనుకున్నాం. బుధవారం సాయంత్రం ప్రీమియర్లు వేస్తున్నా కూడా మంచి స్పందన వస్తోంది. చాలా వరకు అన్ని చోట్లా షోలు ఫుల్ అవుతున్నాయి. ఒక షో ఫుల్ అవుతూ ఉంటే.. ఇంకో షోని ఓపెన్ చేస్తున్నాం. ప్రీమియర్లతో రిస్క్ కూడా ఉంటుంది. ఆ రిస్క్‌ని కూడా నేను తీసుకునేందుకు సిద్దంగా ఉన్నాను అన్నారు. నా చేతిలో ఉన్న థియేటర్లకి కూడా మిగిలిన చిత్రాలకు ఛాన్స్ ఇచ్చాను. నా మూవీని రెండు షోలు వేస్తే.. మిగతా చిత్రాలకు రెండు షోలు ఇస్తున్నాను. అన్ని సినిమాలు బాగుండాలి.. అన్ని చిత్రాలు ఆడాలన్నదే నా ఉద్దేశం. 'మిత్ర మండలి' చిత్రానికి అనుకున్న దాని కంటే ఎక్కువే పెట్టాం. భారీ తారాగణం, వారి డేట్లు, మధ్యలో ఇండస్ట్రీలో స్ట్రైక్ ఇలా అన్నింటితో కలిపి బడ్జెట్ పెరిగింది. కానీ ఓ సినిమాని మనం ఎత్తుకున్న తరువాత ఎన్ని కష్టాలు ఎదురైనా కూడా పూర్తి చేయాలి. ఈ మూవీ అన్ని రకాలుగా మాకు లాభాల్ని తెచ్చి పెడుతుందని నమ్ముతున్నాను.బాగున్న సినిమాకు మంచి రేటింగ్ వస్తే పర్లేదు.. కానీ బాగున్న మూవీకి కూడా తప్పుడు రేటింగ్ ఇస్తే ఎలా? ఈ టాపిక్ మీద ఛాంబర్‌లోనూ చర్చించాం' అన్నారు.



# 'జటాధర' నుంచి సాంగ్ రిలీజ్

**నవదళపతి** సుధీర్ బాబు మోస్ట్ అవైటెడ్ ఫాంటసీ యాక్షన్ మూవీ జటాధర నుంచి ప్రమోషనల్ సాంగ్ 'ట్రెండ్ సెట్ చెయ్' రిలీజ్ అయింది. ఇన్స్టంట్‌గా ఈ సాంగ్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎంటర్‌టైనింగ్ బీట్స్, కలర్ఫుల్ విజువల్స్, సుధీర్ బాబు ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్స్‌తో పాట మంచి వైబ్ క్రియేట్ చేస్తోంది. రీస్ జైన్ సామ్ కంపోజ్ చేసిన ఈ సాంగ్ యూత్‌ఫుల్ ఎనర్జీతో అదిరిపోయింది. లిరిసిస్ట్ శ్రీమణి తెలుగుతో ఇంగ్లీష్ మిక్స్ చేస్తూ, ఆకట్టుకునే వర్డ్ ప్లేతో సాంగ్‌ను ట్రెండీగా రాశారు. జితేందర్ ,రాజీవ్ రాజ్ వోకల్స్‌తో పాటకు మరింత ఎనర్జీ ఇచ్చారు. స్టైలిష్ పబ్ సెట్‌లో తెరకెక్కిన వీడియోలో సుధీర్ బాబు, శ్రేయా శర్మతో కలసి స్టైలిష్ మూవ్స్ చూపిస్తూ అదరగొట్టారు. స్మార్ట్ కొరియోగ్రఫీ, కూల్ వైబ్‌తో ట్రెండ్ సెట్ చెయ్యి నిజంగానే టైటిల్‌కి తగ్గట్టే కొత్త ట్రెండ్ సెట్ చేసింది. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా నిర్మిస్తున్న ఈ మిథాలజికల్ స్పెక్టాకిల్‌లో బాలీవుడ్ స్టార్ సోనాక్షి సిన్హా తొలిసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా నవంబర్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

# 'డ్యూడ్' కథ చాలా కొత్తగా ఉంటుంది

## ప్రొడ్యూసర్స్ నవీన్ , రవిశంకర్



**లవ్ టుడే,** డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను అందించిన యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్‌తో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు' అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ట్రైలర్‌కి ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మొన్న ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ 10 ఏళ్లలో ఇలాంటి సినిమా చేయాలనేది మా డ్రీమ్ అన్నారు. ఈ సినిమాలో ఉన్న అంత స్పెషల్ ఏమిటి?** ఇలాంటి సినిమా రాలేదు అనే ఉద్దేశంతో చెప్పడం కాదు. అనుకున్న బడ్జెట్లో అనుకున్న సమయంలో ప్రాసెస్ అంతా చాలా హ్యాపీగా జరిగిన సినిమా ఇది. అదే సమయంలో ప్రాఫిటబుల్ వెంచర్. సినిమా బడ్జెట్లో జరిగింది. ప్రాసెస్ జరుగుతున్నప్పుడు ఏ కంటెంట్ చూసిన అద్భుతంగా ఉండేది. తెలుగులో కూడా మేము అనుకున్న సమయంలో అనుకున్న బడ్జెట్‌తో తీసిన సినిమాలు ఉన్నాయి. మత్తు వదలరా, చిత్రలహరి, గ్యాంగ్ లీడర్ సినిమాలు అనుకున్న సమయంలోనే అయ్యాయి. **ఈ సినిమా ఎలా ఉండపోతుంది?** ఇది డిఫరెంట్ లవ్ స్టోరీ. చాలా కొత్త కథలాగా అనిపిస్తుంది. మనం సెకండ్ హాఫ్ గెస్ చేస్తుంటాం. కానీ ఈ సినిమా గెస్సింగ్‌కి భిన్నంగా వుంటుంది. మంచి క్వాలిటీ సినిమా చూసిన ఫీలింగ్ ఉంటుంది. **లాస్ట్ 20 మినిట్స్ చాలా ఎమోషనల్‌గా ఉంటుందని వినిపిస్తుంది. అది తమిళనాడుకి బాగా కనెక్ట్ అవుతుందని అంటున్నారు?** కథ ఎంత కావాలో అంతే మోతాదులో ఇందులో ఎమోషన్స్ అన్నీ ఉంటాయి. సినిమా అందరికీ నచ్చుతుంది అందరూ ఇష్టపడతారు. డ్యూడ్ ఈ కథకు యాప్ట్ టైటిల్. **తెలుగు, తమిళ్ బిజినెస్ ని కంపేర్ చేసుకుంటే ఎలా ఉంది?** థియేట్రికల్‌గా తమిళ్లో ఎక్కువ ఉంది. ప్రదీప్ గత చిత్రం తమిళనాడులో దాదాపుగా 31 కోట్లు చేసింది షేర్ చేసింది. ఇప్పుడు దివాళి సీజన్ కూడా యాడ్ అయ్యింది. అంతే రేంజ్ టాక్ వస్తే అంతకంటే మంచి షేర్ కలక్ట్ చేస్తుంది. తమిళ్లో ఎజిఎస్ ద్వారా మేము సొంతగా రిలీజ్ చేస్తున్నాము. **మీరు హిందీలో జాట్ సినిమా తీశారు.. అది తెలుగులో ఎందుకు ప్రమోట్ చేయలేదు?** తెలుగు ప్రమోషన్స్ కి సమయం కుదరలేదు. హిందీలో సినిమానే చాలా అద్భుతంగా ప్రమోట్ చేశారు. మా డైరెక్టర్ గారు హీరో చాలా కష్టపడే చేశారు. తెలుగులో చేయడానికి సమయం దొరకలేదు. అది మాకు మంచి వెంచర్. పార్ట్ 2 కూడా వుంటుంది. **తమిళ్లో వరుసగా సినిమాలు చేస్తున్నారు కదా.. కథల ఎంపిక ఎలా చేస్తున్నారు?** డీవోపీ నికేత్ గారు ఈ కథ మా దగ్గరికి తీసుకు వచ్చారు. మాకు కూడా చాలా నచ్చింది. తమిళనాడులో మాకు మంచి ఆఫీసు ఉంది. ఇప్పుడు ఒక కథ విన్నాము. అందరూ కొత్తవాళ్లతో ఆ సినిమా చేస్తున్నాం. **డ్యూడ్ ఫుల్‌గా యూత్ సినిమానా?** ఇది యూత్ తో పాటు ఫ్యామిలీ కూడా చూసే కంటెంట్. డెఫినెట్ గా చాలా కొత్తగా ఉంటుంది. చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. **ప్రభాస్ ఎన్టీఆర్ గారి సినిమాలు ఎప్పుడు రావచ్చు?**
ప్రభాస్ గారు, ఎన్టీఆర్ గారి సినిమాలు రెండు కూడా 2026లో వస్తాయి

**డ్యూడ్ కి ఎలాంటి అంచనాలతో రావాలి?**
ప్రతి రంగనాథన్ గారి సినిమాలు ఎంటర్‌టైనింగ్‌గా ఉంటాయి. యూత్ ఫుల్‌గాఉంటాయి. ఒక బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ ఉంటుంది.ఫ్యామిలీస్ యూత్ అందరికీ నచ్చే సినిమా ఇది.

**పెద్ది ఎప్పుడు వస్తుంది?**
పెద్ది 2026 మార్చ్ 27 కన్ఫామ్.



# 'సంబరాల యేటి గట్టు' అవుట్ స్టాండింగ్ సినిమా

## గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో మెగా సుప్రీం హీరో సాయి దుర్గా తేజ్

**మెగా సుప్రీం హీరో** సాయి దుర్గ తేజ్ క్రేజీ పాన్‌ఇండియా చిత్రం ఎస్‌వైజి (సంబరాల యేటిగట్టు) తో అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని అందించడానికి సిద్ధమవుతున్నారు. నూతన దర్శకుడు రోహిత్ కెపి దర్శకత్వంలో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ హనుమాన్‌ను అందించిన ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా పవర్ ఫుల్ స్టోరీతో విజువల్ ట్రీట్ కానుంది. సాయి దుర్గ తేజ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ అసుర ఆగమన గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇది గూస్‌బంప్స్‌ను తెప్పించింది. "సంబరాల ఏటిగట్టు (ఎస్‌వైజి)" వరల్డ్‌ని ప్రజెంట్ చేసిన తీరు అద్భుతంగా వుంది. సాయి దుర్గ తేజ్‌ను ఓ పవర్ ఫుల్ యోధుడి పరిచయం చేస్తూ గ్లింప్స్ ప్రారంభమవుతుంది. సాయి దుర్గ తేజ్ ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఎమోషన్స్ అదిరిపోయాయి. కళ్లలో మండే ఆవేశం, బలమైన డైలాగ్ డెలివరీ, యాక్షన్ సీక్వెన్స్‌లలోని ఫైర్ అన్నీ కలిపి ఆయన పాత్రను లార్జర్ దెన్ లైఫ్ ప్రజెంట్ చేశాయి. సినిమాటోగ్రాఫర్ వెట్రివేల్ పళనిసామీ కెమెరా వర్క్ అదిరిపోయింది. యాక్షన్ కొరియోగ్రఫీ నెక్స్ట్ లెవల్‌లో వుంది. కాంతార ఫేమ్ బి.అజనీష్ లోకనాథ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రతి సీన్ ఎలివేట్ చేసింది ఎడిటర్ నవీన్ విజయకృష్ణ, ప్రొడక్షన్ డిజైనర్ గాంధీ నడికుడికర్ టెక్నికల్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లారు. "అసుర ఆగమనం" గ్లింప్స్ తెలుగు సినిమాకు కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేసేలా ఉంది. సాయి దుర్గా తేజ్, రోహిత్ కె.పి. ఈ ప్రాజెక్ట్‌తో తెలుగు మిథికల్ యాక్షన్ సినిమాల స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్లారు. ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా రిలీజ్ కానుంది. 'అసుర ఆగమన' గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ.. నా లైఫ్‌లో చాలా ఇంపార్టెంట్ సినిమా ఇది.సినిమా కోసం నా సర్వస్వం ధారపోశాను. అద్భుతమైన క్వాలిటీతో ఇవ్వాలని చాలా హార్డ్ వర్క్ చేస్తున్నాము. మా నిర్మాతలు నిరంజన్ గారు చైతన్య గారు చాలా సపోర్ట్ చేశారు. డైరెక్టర్ రోహిత్ చాలా మంచి కథ రాసుకున్నారు. సినిమా అవుట్ స్టాండింగ్‌గా వుంటుంది. ఇది నా ప్రామిస్ అన్నారు. ప్రొడ్యూసర్ కె నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఈ సినిమా కోసం సాయి దుర్గ తేజ గారు ఎక్స్ట్రార్డినరీగా వర్క్ చేశారు. ఈ సినిమా చాలా పెద్ద సక్సెస్ అవుతుందని కోరుకుంటున్నాను. దుర్గ తేజ్ గారికి హ్యాపీ బర్త్‌డే' అన్నారు. ప్రొడ్యూసర్ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.'సాయి అన్నకి హ్యాపీ బర్త్‌డే. టీజర్ మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. సినిమా అంటే అభిమానించే వాళ్లు లేకపోతే ఒక ప్రొడక్షన్ హౌస్‌గా మేము ఉండలేము. మీ అందరి సపోర్ట్ కి థాంక్యూ' అన్నారు. డైరెక్టర్ రోహిత్ మాట్లాడుతూ 'నా ఫస్ట్ ఫిల్మైనప్పటికీ నిరంజన్ గారు చైతన్య గారు ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సపోర్ట్ చేశారు నా మీద ఉంచిన కాన్ఫిడెన్స్‌కి థాంక్స్ చెప్తున్నాను అద్భుతమైన టీంతో చేసిన సినిమా ఏది నా ఎఫెక్ట్ ఎంతుందో దానికన్నా ఎక్కువ ఎఫర్ట్ వాళ్ళు ఉంది అందరికీ థాంక్యు వెరీ మచ్' అన్నారు.

# 'మిత్ర మండలి' స్క్రిప్ట్ విన్నప్పుడు ఫుల్ ఎంజాయ్ చేశాను: హీరో ప్రియదర్శి



**బీవీ వర్క్స్** బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప్, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీలో ప్రియదర్శి, నిహారిక ఎన్‌ఎం హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు విజయేందర్ దర్శకత్వం వహించారు. బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, సత్య, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, విటివి గణేష్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని అక్టోబరు 16న విడుదల చేస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా హీరో ప్రియదర్శి మీడియాతో ముచ్చటించారు. ఈ క్రమంలో ఆయన చెప్పిన సంగతులివే..

**అనుదీప్, విజయేందర్ కలిసి ఈ కథను రాసుకున్నారా?** అనుదీప్, విజయ్, ఆదిత్య హాసన్, కళ్యాణ్ శంకర్ ఇలాఅందరూ రూమ్ మేట్స్. ఎవరిప్రభావం ఎవరి మీద పడింది అన్నది చెప్పడం కష్టం. వీళ్లకున్న పిచ్చే వాళ్లను కలిపిన ట్టుంది. విజయేందర్ చెప్పిన కథ వింటే.. అనుదీప్ కథను కాపీ కొట్టాడా?అని అనిపించింది. కానీ ప్రతీ ఒక్క విషయాన్ని ఎంతో వివరంగా చెప్పాడు. అప్పుడు నాకు విజయేందర్ సొంత కథే అని అర్థమైంది. బన్నీ వాస్ మిత్రమండలి, విజయేందర్ మిత్రమండలి, ఆర్టిస్టుల మిత్రమండలి, టెక్నీషి యన్స్ మిత్రమండలి ఇలా అందరం కలిసి ఈ మూవీని చేశాం. **'జాతి రత్నాలు' ఇచ్చిన కాన్ఫిడెంట్ తోనే ఈ మూవీని ఓకే చేశారా?** అనుదీప్ ఆ టైంలో 'జాతి రత్నాలు' కథ చెప్పినప్పుడు ఆయన రైటింగ్ నాకు చాలా నచ్చింది. సమాజంలోని కొన్ని సమస్యల్ని సెటైరికల్‌గా చెబుతుంటారు. ఇందులో కుల వ్యవస్థ మీద విజయేందర్ మంచి సెటైరికల్ సీన్లు రాసుకున్నారు. సినిమాల్లో ఇచ్చే సందేశాల ద్వారా సమాజం మారుతుందని నేను నమ్మను. **ఇప్పుడు ఏ కామెడీ సినిమా వచ్చినా కూడా 'జాతి రత్నాలు'తో పోల్చేస్తున్నారు? మళ్లీ ఇలాంటి జానర్‌లోనే సినిమా ఎందుకు చేస్తున్నారు?** 'జాతి రత్నాలు', 'మిత్ర మండలి' ఒకేలాఉండవు. 'జాతి రత్నాలు' తరువాత '35 చిన్న కథ కాదు', 'కోర్ట్' వంటి డిఫరెంట్ చిత్రాలు చేశాను. ఎప్పుడూ ఒకే రకమైన జానర్ చిత్రాల్ని చేయడం నాకు కూడా ఇష్టం ఉండవు. 'జాతి రత్నాలు' టైపులో ఎవరైనా కథ చెబితే కూడా వద్దని అంటాను. **మీ 'మిత్ర మండలి' మీద కావాలనే నెగెటివ్ క్యాంపైన్ జరుగుతోందా?** విమర్శించే హక్కు ఎవరికైనా ఉంటుంది. నిర్మాణా త్మకమైన విమర్శలు చేస్తే బాగుంటుంది. కానీ కావాలనే ద్వేషాన్ని ప్రదర్శిస్తున్నారు.అలాంటి ద్వేషాన్ని వ్యాప్తి చేసే వాళ్ల కోసం మేం నలుగురు కలిసి ఆ ఫన్నీ వీడియోని చేశాం. అలా టార్గెటెడ్ హేట్రెడ్‌ని స్ప్రెడ్ చేసే వాళ్లు కనీసం సొంత పేరు కూడా పెట్టుకోరు. ఏవేవో పేర్లతో, ఫేక్ ఐడీలతో ఇలాంటి పనుల్ని చేసే వారిని మనం ఏం చేయగలం. **'మిత్ర మండలి'పై ఓవర్సీస్‌లో ఎలాంటి బజ్ ఉంది?** ఓవర్సీస్‌లో మంచి బజ్ ఉంది. అక్కడి వాళ్లు మన కంటే ఎక్కువ డబ్బులు పెట్టి సినిమాని చూస్తుం టారు. మన భాష, మన వాళ్ల మీద ఉన్న అభిమానంతో తెలుగు సినిమాల్ని చూస్తుంటారు. అలాంటి వారందరినీ మా 'మిత్ర మండలి' నవ్విస్తుంది. **'మిత్ర మండలి' ప్రాజెక్ట్‌లోని నిహారిక ఎన్‌ఎం ఎలా వచ్చారు?** నిహారిక ఎన్‌ఎం తెలుగమ్మాయి కావడం మాకు చాలా సులభతరమైంది. ఆమెమాతో ఎంతో కంఫర్టబుల్‌గా కలిసిపోయారు. మాకు ఆమె పెద్ద ఎస్సెట్‌గా మారారు. **స్క్రిప్ట్ విన్నప్పుడు ఎలా అనిపించింది?** 'మిత్ర మండల్ని స్క్రిప్ట్ విన్నప్పుడు నేను ఫుల్ ఎంజాయ్ చేశాను. నాకు ఆద్యంతం ఎంటర్‌టైనింగ్‌గానే అనిపించింది. అందుకే నేను 'మిత్ర మండలి'కి ఓకే చెప్పాను. నేను విన్నప్పుడు ఏం అనుకున్నానో.. తెరపైకి కూడా అదే వచ్చింది. అందుకే నేను అంత కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. **'మిత్ర మండలి'లో కథ ఎలా ఉంటుంది?** "మిత్ర మండలి'లో ఎవ్వరినీ ఉద్దేశించి కథను రాసుకోలేదు. ఓ ఫిక్షనల్ క్యాస్ట్ నేమ్ పెట్టి చాలా సెటైరికల్‌గా తీశాం. ఏ ఒక్క కులం మీదనో సెటైర్ వేస్తున్నట్టుగా అనిపించదు. ఇది మమ్మల్నే అన్నట్టు ఉందే? అని అనిపిస్తే మాత్రం మేం ఏమీ చేయలేం (నవ్వుతూ). ఎవ్వరి మనోభావాల్ని దెబ్బ తీసేలా మాత్రం మా చిత్రం ఉండదు.

# 'గోపి గాళ్ల గోవా ట్రిప్' ట్రైలర్ లాంచ్



**రాస్తా ఫిల్మ్స్,** ఔరాఉలిస్ ఆర్ట్స్, అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్, అవంతి సినిమా సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'గోపి గాళ్ల గోవా ట్రిప్'. ఈ మూవీలో అజిత్ మోహన్, రాజు శివరాత్రి, క్యాంప్ శశి, సాయి కుమార్, పవోన్ రమేష్, మోనిక బుసం వంటి వారు నటించారు. సాయి కుమార్, సీతా రామరాజు, రమణా రెడ్డి నిర్మించిన ఈ సినిమాను రోహిత్ అండ్ శశి తెరకెక్కించారు. ఈ మూవీ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌ను మంగళవారం నాడు నిర్వహించారు. ట్రైలర్ లాంఛ్ చేసిన అనంతరం నిర్వహించిన ఈవెంట్‌లో.. సాయి రాజేష్ మాట్లాడుతూ.. 'రోహిత్, శశి చాలా మంచి ఫిల్మ్ మేకర్స్. వాళ్లు సినిమాను తీసిన తీరు చూసి నాకు మైండ్ బ్లాక్ అవుతూ ఉంటుంది. ఈ చిత్రానికి ఎలాంటి సహాయమైనా సరే చేసేందుకు నేను ముందుంటాను. ఇలాంటి మూవీని మీడియా కచ్చితంగా సపోర్ట్ చేయాలి. ఎప్పటికైనా సరే రోహిత్ అండ్ శశి పేరు చాలా గట్టిగా వినిపిస్తుంది' అని అన్నారు. వెంకటేష్ మహా మాట్లాడుతూ.. 'కంచెరపాలెం మూవీని గోవా ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించేందుకు అక్కడికి వెళ్లాను. అప్పుడే వీళ్లని కలిశాను. అలా సరదాగా షార్ట్ ఫిల్మ్స్ తీస్తుండేవారు. ఈ ట్రైలర్ చూస్తే నాకు అంతర్జాతీయ స్థాయి ఫిల్మ్ మేకర్స్ తీసినట్టుగా అనిపించింది. రోహిత్, శశి, సాయి ఇలాఅందరికీ పెద్దసక్సెస్ రావా రావాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. జగదీష్ భండారి మాట్లాడుతూ.. 'శశి వల్లే నేను ఈ ఇండస్ట్రీలోకి వచ్చాను. ఈ చిత్రంలో నా మేనల్లుడు నటించాడు. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.దర్శకుడు రోహిత్ మాట్లాడుతూ.. 'మా కోసం వచ్చిన దర్శకులు సాయి రాజేష్ గారికి, వెంకటేష్ మహా గారికి, రూపక్ గారికి థాంక్స్. ఇదొక క్రేజీ చిత్రం. అందరికీ ఈ చిత్రం నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు. నిర్మాత సాయి కుమార్ మాట్లాడుతూ.. 'ఇదొక మంచి అనుభూతినిచ్చే చిత్రం అవుతుంది. ఈ మూవీని చూస్తే గోవాకి వెళ్లి వచ్చినట్టుగా ఉంటుంది. తెలుగు వాళ్లకి ఇదొక కొత్త ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే చిత్రం అవుతుంది. మా చిత్రానికి అందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు. డైరెక్టర్ శశి మాట్లాడుతూ..'ఇది మాకు మూడో సినిమా. మాకు షార్ట్ ఫిల్మ్స్ లు తీయడం అలవాటు. కానీ మాకు మార్కెటింగ్‌లు చేయడం తెలీదు. మేం అడిగిన వెంటనే వచ్చిన రాజేష్, మహా, రూపక్‌లకు థాంక్స్. ఇదొక రోడ్ ట్రావెల్ ఫిల్మ్. నిర్మాత సాయి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. మాలాంటి కొత్తవాళ్లని, చిన్న చిత్రాల్ని మీడియా, ఆడియెన్స్ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. దర్శకుడు రూపక్ మాట్లాడుతూ.. 'రోహిత్, శశి నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. వీళ్లిద్దరూ చాలా సింపుల్‌గా సినిమాలు తీసేస్తుంటారు. వీళ్లకు తోడుగా నిలిచిన సాయికి థాంక్స్ అన్నారు.

# కుక్కలకోసం మాట మానేశారు!




తెల్లవారు జామునే వాకింగ్. ఆపై యోగా, ధ్యానం కాసేపు తన పిల్లలతో ఆటలాడి ఇంటి ముఖం పడతారు. మధ్యలో ఆరోజు వంటకు కావాల్సిన సరకులు తీసుకుంటారు. వంట చేసి తన నేస్తాలకు తినిపిస్తారు. ఉదయమే కాదు, సాయంత్రం, రాత్రి... ఇలా సంగీతా మెహ్రోత్రా దిన చర్యంతా తిరిగేది ఆ నేస్తాల చుట్టూనే! ఇంతకీ అవేంటో చెప్పలేదు కదూ! గోల్డెన్ రిట్రీ వర్ కుక్కలు... అది కూడా ఒకటి కాదు... 28

సంగీత మెహ్రోత్రా అంటే ఎవరైనా కాస్త ఆలోచిస్తారేమో కానీ 'డాగ్ లవర్ అంటీ' అంటే బెంగళూరులోని ఆర్టీ నగరంలో ఎవరైనా ఇట్టే గుర్తుపట్టేస్తారావిడని. రోజూ ఉదయం, సాయంత్రం 28 కుక్కలతో నడుస్తుంటారు. సంగీత చిన్నప్పట్నుంచి జంతు ప్రేమికురాలు, కుందేళ్లు, పిల్లలు, కుక్కల్ని పెంచే వారు. తండ్రి సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగి, దీంతో ఆమె బాల్యమంతా ఢిల్లీ, ఆఫ్ఘనిస్థాన్, హైదరాబాద్‌లో గడిచింది. క్యాటరింగ్ అండ్ ఫుడ్ టెక్నాలజీ కోర్సు చదివిన ఆమె... హోటల్ మేనేజ్‌మెంట్ ఉద్యోగం కూడా చేసేవారు. తరువాత అది మానేసి పూర్తిగా కుక్కల పెంపకంపై దృష్టిపెట్టారు. ఒక్క దానితో మొదలు పెట్టిన ప్రయాణం కాస్తా 28కి చేరింది. వాటికోసం పెళ్లిని కాదనుకున్న ఆమె... నోరు తెరిచి మాట్లాడమూ మానేశారు. 'భాష రాకపోయినా మూగజీవులు తమ చేష్టలతో ప్రేమను కురిపిస్తారు. అలాంటి వాటితో మాట్లాడటానికి నాకు బాషేందుకు' అనుకున్న ఆమె రెండు దశాబ్దాలుగా మౌనవ్రతం చేస్తున్నారు. కేవలం సైగలు, చప్పట్లతోనే వాటన్నిటీని నియంత్రిస్తారు. ఎవరైనా పలకరించినా సైగ భాషే మరీ అవసరమైతే పేపర్‌మీద రాస్తారు. వీటికి తినిపించడం దగ్గర్నుంచి బాగోగులు చూసుకోవడం అంతా స్వయంగా చేస్తారు. వాటిని ఇంట్లో స్వేచ్ఛగా ఉండనిస్తారు. కట్టయ్యరు. ఈ కుక్కలను తరచూ ఆసుపత్రికి తీసుకెళ్లడానికి ఒక వ్యాన్ని ప్రత్యేకంగా డిజైన్ చేయించుకున్నారు. ఈమె ఇలా తన 28 నేస్తాలతో నడవడం చూసే వారికో వింత. ఇలాగే ఈ మధ్య ఒకరోజు వాటితో బయటికి వెళ్లినప్పుడు ఒకామె వీడియో తీసి, ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. అది మూడురోజుల్లోనే పదిలక్షల వ్యూస్‌ని అందుకోవడమే కాదు.. మూగజీవుల మీద ఆమెకున్న ప్రేమకూ అంకిత భావానికీ ప్రశంసలూ వెల్లువెత్తుతున్నాయి. ❑

### తెలుసుకుందాం..

అమ్మాయిలకి షార్టుల ఫ్యాషన్ అందుబాటులోకి వచ్చింది రెండవ ప్రపంచ యుద్ధం తర్వాతట. అప్పటివరకూ కొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు వీటిని ధరించినా, వివాదాస్పద వస్త్రధారణగానే పరిగణించేవారట. కానీ, యుద్ధం వల్ల దేశాల మధ్య ఎగుమతులు, దిగుమతులు నిలిచిపోయి, వస్త్రాల కొరత ఏర్పడిందట. దాంతో ధరలు విపరీతంగా పెరిగాయి. అప్పట్నుంచి తక్కువ క్లాత్‌తో కుట్టి షార్ట్స్‌ని అమ్మాయిలూ ధరించడం మొదలు పెట్టారట. ❑

# కేన్సర్ చికిత్సలో అద్భుతం సృష్టించారు!

**కొన్ని రకాల క్యాన్సర్లను తగ్గించేందుకు దేశీ పరిజ్ఞానంతో ఇమ్యూనో థెరపీ చికిత్సను రూపొందించడంలో కీలకపాత్ర పోషించారు డా. అల్కా ద్వివేదీ. భారతీయ బయోమెడికల్ సూచననే మైలురాయిగా చెప్పుకోదగ్గ ఈ ఆవిష్కరణతో... లక్షలాది క్యాన్సర్ రోగుల్లో ఆశల్ని చిగురింపజేశారు.**

ఏప్రిల్ 2024... దేశమంతా ఎన్నికల కోలాహలం. ఆ సమయంలో ఎలాంటి ఆర్భాటం లేకుండా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అధికారికంగా ఓ చికిత్సను కొనసాగించారు. అదే దేశీయ పరిజ్ఞానంతో రూపొందించిన తొలి జీన్ కార్ థెరపీ లేదా అత్యాధునిక కార్-టి క్యాన్సర్ థెరపీ. పాశ్చాత్య దేశాల్లో దీనికయ్యే ఖర్చును 90 శాతం తగ్గించగలిగింది డా.అల్కా ద్వివేదీ బృందం. వైద్య చరిత్రలోనే ఇదోఅద్భుతం.

**ఎవరీమె? ..** ఉత్తరప్రదేశ్‌లోని మిర్జాపూర్ అనే చిన్న పట్టణంలో పుట్టి పెరిగారు అల్కా సాధారణ కుటుంబం. డిగ్రీ వరకూ అక్కడే చదివారు. బయోటెక్నాలజీలో మాస్టర్స్ కోసం నాగ్‌పుర్‌కి వెళ్లారు. ఈ చికిత్స బీజం అక్కడే పడింది. క్యాన్సర్ చికిత్సకోసం బయో యాక్టివ్ ఎక్స్‌ట్రాక్టులున్న మొక్కలకోసం అన్వేషించేవారట అల్కా ఓ బయోటెక్ కంపెనీలో చేరి కొత్త ఔషధాలను కనిపెట్టే మాలిక్యులార్ టూల్స్‌లోనూ శిక్షణ తీసుకున్నారు. పిహెచ్‌డి కోసం ఐఐటీ బాంబేలో చేరారు. అక్కడే.... ప్రొఫెసర్ రాహుల్ పుర్వార్‌తో కలిసి క్యాన్సర్ ఇమ్యూనో థెరపీ, స్కిన్ ఇమ్యూనాలజీలపై పరిశోధనలు చేసే అదృష్టం కలిగింది. అలా కార్ టి-కణాల థెరపీ రూపకల్పనలో భాగమయ్యా అంటారీమె.

**కార్ టి-సెల్ థెరపీ అంటే..** రోగనిరోధకశక్తిలో కీలకమైన ఒక రకం తెల్ల రక్తకణాలే టిసెల్స్. వీటిని ఉపయోగించి చేె చికిత్సా విధానమే. ఈ కణితులను రోగి రక్తం నుంచి సేకరించి, జన్యుపరంగా సవరిస్తా అంటే నిర్దిష్ట కేన్సర్ కణటీస్లను నిర్మూలించే చిమెరిక్ యాంటిజెన్ రిసెప్టర్లు(సీఏఆర్ కార్)గా మారుస్తారు. ఇలా సవరించిన టికణాలను తిరిగి రోగి రక్తంలోకి ప్రవేశపెడతారు. అప్పుడవి క్యాన్సర్‌తో పోరాడతాయి. ఈ విధానం మొదట్లో 1980ల చివర్లో ఇజ్రాయె అభివృద్ధి చేయగా, ప్రపంచవ్యాప్తంగా దీనిమీద పరిశోధనలు జరిగాయి. పాశ్చాత్యదేశాల్లో టికణాల థెరపీతో 2011లోనే లుకేమియా, లింఫోమా నివారణకు విస్తృత ట్రయల్‌లు జరిగాయి. వీటికి 2017లో ఆమోదం లభించింది. అయితే వీటికి అయ్యే ఖర్చు దాదాపు రూ. కోట్లు. చికిత్సలో తలెత్తే దుష్ఫలితాలు ఎక్కువే.

**ఏం చేశారు?.** అంత ఖర్చు మనం భరించగలమా.. సరిగ్గా ఈ కోణంలోనే ఆలోచించారు అల్కా అప్పటికే ఆమె ఐఐటీ బాంబే బయో మెడికల్ విభాగంలో ఉన్నారు. పరిశోధనల్లో భాగంగా టాటా మెమోరియల్ క్యాన్సర్ హాస్పిటల్‌కి వెళ్లినప్పుడు అక్కడ రోగులకు క్యూ కట్టడం... ముఖ్యంగా లుకేమియా, లైంఫోమాలతో బాధపడే చిన్నారులను చూసి తట్టుకోలేకపోయారు. అలా టాటా మెమోరియల్ హాస్పిటల్‌కు చెందిన డా.గౌరవ్ నరుల, పుర్వార్లతో కలిసి ఖర్చుతోపాటు దుష్ఫలితాలను తగ్గించడమే లక్ష్యంగా పనిచేశారు అల్కా.



**ఏం చేశారు? ...** ఈ చికిత్సలో కీలకమైన టి కణాల్ని జన్యు పరంగా సవరించాలంటే వాహకంగా పనిచేసే వైరల్ వెక్టర్ పెద్ద మొత్తంలో కావాలి. దీని తయారీ వాళ్లకో సవాల్‌గా నిలిచింది. దానితో 2017లో అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం గురించి తెలుసుకు నేందుకు అమెరికాలోని నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్లిన అల్కా తిరిగొచ్చి అక్కడ నేర్చుకున్న అంశాలతో ప్రయోగాలు చేశారు. విదేశీ పేటెంట్లపై ఆధారపడకుండా వైరల్ వెక్టర్స్ నుంచి సెల్ ప్రాసెసింగ్ అన్నింటిలోనూ దేశీయ పరిజ్ఞానంతోనే తయారుచేసిన బృందం. ముందుగా జంతువులలో చేసిన



ప్రయోగాలు ఫలించడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదం లభించింది. 2021లో మనుషుల్లోనూ ట్రయల్ జరిగింది. అవి విజయవంతమయ్యాయి. నలుగురిలో ముగ్గురు చికిత్సకు స్పందించారు. ఇద్దరికి పూర్తిగా తగ్గింది. 2023 అక్టోబర్‌లో నెక్సాకార్19 పేరుతో దేశీయ తొలి కార్‌టి సెల్ చికిత్సా విధానానికి సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆమోదం లభించింది.గతేడాది 150 మందికీ చికిత్సని అందించారు. ఈ కృషికి గతేడాది టైమ్-100 హెల్త్ జాబితాలోనూ స్థానం పొందారు అల్కా. కార్-టి చికిత్సలో మరింత లోతుగా పరిశోధించేందుకు.. ప్రస్తుతం మేరీల్యాండ్‌లోని బథెస్డా నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో పోస్ట్ డాక్టోరల్ రిసెర్చ్ ఫెలోగా పనిచేస్తున్నారు అల్కా ఈ చికిత్సకయ్యే ఖర్చును రూ. పదివేలకు తగ్గించడమే మా లక్ష్యం అంటోన్న అల్కా ద్వివేదీ బృందం కృషి దేశం గర్వించదగ్గదే కదూ! ❑

# నగల్లో దేవీ రూపం

ఫ్యాషన్ ఫ్యాషన్



అమ్మవారి అందాన్ని ఆమెకు అలంకరించిన టెర్రాకోట నగలు మరింత పెంచేస్తుంటాయి. వాటిని మేమూ ధరిస్తే? అని ఆలోచిస్తున్నారు. అసలే బంగారం ధర కొండెక్కి పోయింది. రానురానూ మరింత ప్రియంగా మారింది. గిల్టువి వేసుకుని చర్మ సమస్యలు తెచ్చుకోవడం, బోర్ కొడుతున్నాయంటూ పదే పదే మార్చడం కంటే టెర్రాకోటవి తెచ్చుకోవడం మేలనుకుంటున్నారు. ఇవైతే చర్మానికి హాని కలిగించవు. ప్రకృతికీ హితంగానూ ఉంటాయి. అంటే విరిగినా చేరేది తిరిగి ప్రకృతిలోకే! ఇంకేం సస్టెయినబుల్ జ్యూయలరీ అంటూ ఆసక్తి చూపిస్తున్నారు. కాబట్టే, పండుగవేళ 'టెర్రకోట' హవా నడుస్తోంది. నిజానికి ఇది ఉత్తరాదిన ఎప్పుడూ కనిపించే సంప్రదాయమే. మనమ్మాయిలు ఇప్పుడు వాటిపై మనసు పారేసుకుంటున్నారు. పైగా అమ్మవారి రూపు కచ్చితంగా ఉండేలా చూసుకుంటున్నారు. బంగారాన్ని తలపించేవి కొన్నైతే... ట్రెండీ లుక్‌ని ఇచ్చేవి ఇంకొన్ని, ధరించిన వారికి ప్రత్యేకతను తేవడం ఖాయం. కాబట్టే, ముచ్చటపడి కొనేసుకుంటున్నారు. మరి మీ సంగతేంటి? పండుగకు తగ్గ థీమ్ నగలు 'టెర్రాకోట'వి వేసుకుంటారా











## హాఫ్ మూన్ పీ

**కావలసినవి:** ప్రజాసింది. 2 కప్పులు, వెన్న, 2 టేబుల్ స్పూన్లు, ఉప్పు: సరిపడ, మరిగించిన నీళ్ల కప్పు, కూరకోసం చికెన్ అరకిలో, ఆది, వెల్లుల్లి, చెప్పులు నాలుగు ఎండుమిర్చి రెండు, ఉల్లిపాయ: ఒకటి, స్వీటీకార్న్ కాపు జీలక్క టీస్పూను, కొత్తిమీరతుడు: సరిపడ, స్పోకోసు మూడు కప్పులు, పురాపిండి: 2 కప్పులు , సాలు:



**తయారుచేసే విధానం**
పచ్చిమిర్చి, వెల్లుల్లి ముద్దల నూరాలి
❖. పాన్‌లో వెన్న వేసి కరిగిన తరవాత మైదాపిండి వేసి కలపాలి. తరవాత కొంచెంకొంచెంగా పాలు కూడా పోసి కలుపుతూ ఉడికించాలి. పాలు మరిగి, చిక్కని పేస్టులా తయారయ్యాక స్టవ్ ఆఫ్ చేసి మిరియాలపొడి, ఉప్పు చల్లి ఉంచాలి. ❖ నాన్‌స్టిక్ పాన్‌లో నూనె వేసి కాగాక ఉల్లిపాయలు వేయించాలి. సన్నగా తరిగిన చికెన్ ముక్కలు కూడ వేసి, అందులోనే జీలకర్ర, ఉప్పు, పచ్చిమిర్చి మిశ్రమం వేసి ఉడికించాలి. కూర దగ్గరగా ఉడికిన తరవాత వైట్ సాస్ వేసి కలిపి పక్కన ఉంచాలి.
❖ పిండిలో వెన్న వేసి కలపాలి. తరువాత ఉప్పు, వేడినీళ్లు వేసి ఉండల్లా చేయాలి. ఉండనీ చపాతీలా చేసి, గుండ్రని మూతతో కల్తిరించి అందులో కాస్త కూర పెట్టి అర్ధచంద్రాకృతి వచ్చేలా అంటే కజ్జికాయల్లా మడిచి అంచులు విడిపోకుండా మైదా పేస్టుతో అంటించాలి. ఇలాగే అన్నీ చేసుకుని కాగిన నూనెలో వేయించి తీయాలి. ❑

### చెలి చిట్కా

★ వంట గది కిటికీలను కర్టెన్స్ వుండకూడదు.
★. గ్యాస్‌స్టవ్ పిల్లలకు అందకుండా ఎత్తుప్రదేశంలో అమర్చుకోవాలి. కర్టెన్స్‌కు చెక్క వస్తువులకు దగ్గరగా ఉండకూడదు.
★గ్యాస్ సిలిండర్ పిల్లలు వెళ్ళనిచోట వుంచాలి. ❑

# కుండీలో కూరగాయలు!

**తినే కూరగాయలు, ఆకుకూరల్లో రసాయనాల అవశేషాలు** ఎక్కువేనంటున్నాయి పలు అధ్యయనాలు. ఎక్కువ దిగుబడి కోసమో, కాయలూ పండ్లూ ఆకర్షణీయంగా కనిపించేందుకో ఈ తరహా మందుల్నీ, మందులనీ ఈ మధ్య కాలంలో విరివిగా వాడేస్తున్నారట. దీనితో అనేక అనారోగ్యాల బారిన పడతాం. అందుకే, వీటికి బదులు సేంద్రియ ఉత్పత్తులను ఎంచుకోమని సూచిస్తున్నారు వైద్యులు. అలాగైతే మనమే ఇంట్లో ఆకుకూరల్నీ, కాయగూరల్నీ పెంచుకోవచ్చు కదా! కానీ, అందుకు సరిపడా స్థలమే ఉండదనే బాధ చాలామందిది. ఏం ఫరవాలేదు. వీటిని సాగు చేయడానికి పెద్ద పేరడే అక్కర్లేదు. వెడల్పు తొట్టెల్లోనే నాటేయొచ్చు. బాల్కనీ గ్రిల్కి తీగల్నీ అల్లించే యొచ్చు. మీ బాల్కనీలోకి ఎండ రాకపోయినా ఏ పర్వాలేదు.



ఎందుకంటే..
అన్ని రకాలకూ నేరుగా తగిలే ఎండే అవసరం లేదు. పాక్షికంగా నీడున్నా సరిపోతుంది. పాలకూర, మెంతికూర, పుదీన, కొత్తిమీర, గోంగూర, తోట కూర, బచ్చలికూర... తగినంత కాంతి ఉంటే చాలు మొలకెత్తుతాయి. మూడో మూడొంతుల ఎర్రమట్టి, ఒకవంతు వర్మీ కంపోస్ట్ కలిపి కుండీల్లో నింపాలి. తరవాత రాత్రంతా నాననిచ్చిన ఈ విత్తనాలను వరుసగా నాటుకుంటే సరి. అయితే, అదనపు నీళ్ల నిలబడితే... ఆకుకూరలు త్వరగా కుళ్లిపోతాయి. అలాకాకుండా బయటకి పోయేందుకు తొట్టెకు చిన్న చిన్న రంధ్రాలు చేయాలి. కూరగాయలకూ మట్టిని ఇదే తరహాలో ఎంచుకోవాలి. అయితే, మొక్క నిలబడేందుకు అందులో మాస్ స్టిక్ లేదా ఒక కర్రను ఏర్పాటు చేయాలి. టొమాటోలు, పచ్చిమిర్చి, క్యాప్సికం, దోసకాయలు, ముల్లంగి, వంగ, బెండ... వంటివీ కుండీల్లో సులువుగా పెరుగుతాయి. మట్టిలో వేప పిండి కలిపితే శిలీంధ్రాలు, పురుగులు ఆశించవు. 2025 రోజుల్లో ఆకుకూరలు తెంచు కోవచ్చు. ఆకులను మాత్రమే కత్తిరించి వెంటనే ద్రవరూపాన్ని మొక్కకి అందిస్తే మరో వారంలో తెంచుకునేందుకు ఆకులు ఎదుగుతాయి. కుండీల్లోని మట్టి పై పొర పొడి బారితే నీళ్ల పోయాలి. తడి ఎక్కువైతే ఫంగల్ ఇన్ఫెక్షన్లు దాడిచేస్తాయన్న సంగతి మరిచిపోవద్దు. గొంగళి పురుగులు, తెల్లదోమ వంటి చీడపీడలు మొక్కకు సోకుతాయి. ఇలాంటప్పుడు లీటరు నీటిలో రెండు చెంచాల వేపనూనె కలిపి పిచికారీ చేయాలి. ❑

# నిరాశ వల్లే మానసిక ఒత్తిడి




**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

వ్యథ

ప్రశ్న : నలభై ఏళ్ళ వయస్సులోనే నన్ను వృద్ధాప్య సమస్యలు ముసురుకున్నాయి. గ్యాస్ట్రిక్ ట్రబుల్ వేదిస్తోంది. కాళ్ళు చేతులు సలుపుతున్నాయి. ఎడమ చేయి లాగేస్తోంది. నిరాశ, నిస్పృహ కృంగదీస్తోంది. ఆత్మహత్యా భావాలు కలవరపరుస్తున్నాయి. నిద్రలేమి వెంటాడుతోంది. గుండె పోటు వస్తుందోమో అన్న భయం కలుగుతోంది. చావాలని ఉన్నా, బిడ్డకోసం బ్రతుకుతున్నాను. నేను పేద కుటుంబంలో పుట్టాను. అతి కష్టం మీద ఇంటర్ వరకు చదివించి పెళ్ళి చేశారు. మా వారు ఆటో నడిపి కుటుంబాన్ని పోషించేవారు. నేను ఆయనకు చేదోడు వాదోడుగా ఉండేదాన్ని ఆయన కూడా నన్ను ప్రేమగా చూసుకునేవారు. మా ప్రేమానురాగాలకు ప్రతిఫలంగా దేవుడు ఒక ఆడబిడ్డను ప్రసాదించాడు. ఆర్థిక స్థితి బాగాలేనందున మరొక బిడ్డ వద్దనుకున్నాము. ఆమెనే అపురూపంగా పెంచాలని నిర్ణయించుకున్నాము. అయితే పదేళ్ళ క్రితం ఒక ప్రమాదం నా భర్తను పొట్టన బెట్టుకున్నది. అప్పుడు నా వయస్సు 30 మా పాప వయసు 12 సంవత్సరాలు. నన్ను మరొక పెళ్ళి చేసుకోమని మా అమ్మా, నాన్న చెప్పారు. కొందరు బంధువులు స్నేహితులు అదే సలహా ఇచ్చారు. అయినా మారు భర్త నా కూతురిని ఆదరించరన్న ఉద్దేశ్యంతో పెళ్ళి నిరాకరించాను నా కూతురుని కష్టపడి ఎంబిఎ చదివించాను. ఆమె ఒక ప్రైవేటు కంపెనీలో పని చేస్తోంది. మాకు సమస్యలు ఏవీ లేక పోయినప్పటికి ఆరోగ్యం ఎంతుకు దెబ్బతిన్నదో అర్థం కావడం లేదు. ఇప్పుడు నాలుగు రకాల మందులు వాడుతున్నాను. డాక్టరు ఒత్తిడి తగ్గించుకోమంటున్నారు. నా ఒత్తిడి ఏమిటో అర్థం కావడం లేదు. నా సమస్యల పరిష్కారానికి చక్కని మార్గం చూపండి.

- ఒక సోదరి, రాజమండ్రి.



జవాబు : అమ్మా నిరాశే మీ ఒత్తిడికి కారణం. మానసిక ఒత్తిడి వల్ల పలు శారీరక, మానసిక రుగ్మతలు వస్తుంటాయి. మీకు భర్తతోడు, మీ కూతురికి తండ్రి అండలేక పోవడమే మీ నిరాశ, నిస్పృహకు కారణం. ఇవి బయటికి తెలియక పోయినప్పటికి అంతర్లీనంగా ఒత్తిడికి కారణం అవుతుంటాయి. గ్యాస్ట్రిక్ ట్రబుల్‌కు ఒత్తిడి కూడా ఒక కారణం. కాళ్ళు చేతులు సలపడం, ఇతర శారీరక సమస్యలకు ఒత్తిడితోపాటు కాల్షియం, ఐరన్ ఇతర విటమిన్ల లోపం కారణం కావచ్చు. డాక్టరు ఇచ్చిన మందుల్లో తప్పకుండా విటమిన్లు కూడా ఉంటాయి. మందులు వాడుతూ ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయండి లేని వాటిని తలుచుకుని కృంగిపోకుండా ఆశావాదం పెంచుకోండి. సమతుల ఆహారం తీసుకుంటూ శారీరక వ్యాయామాలు లేదా యోగ ధ్యానం అలవాటు చేసుకోండి. ఒంటరిగా ఉండకుండా నలుగురి మధ్య ఉండేలా ప్రయత్నం చేయండి. జీవన శైలి మార్చుకుని జీవితాన్ని ఆస్వాదించండి. ❑

# సచ్చరిత్ర పారాయణ ఫలం

ఆధ్యాత్మికం

షిరిడీప్రవేశమే సర్వ దుఃఖ పరిహారాము అంటుంది ఏకాదశ సూత్రములలో మొదటిది.

అమర్‌నాథ్ బరేరియా సాయిబాబా భక్తుడనని తెలుపుకోవటానికి కూడ అంగీకరించడు. సాయి దివ్యత్వాన్ని గ్రహించేది.



అమర్‌నాథ్ బరేలియా లోగడ షరిడీ యాత్ర చేసాడు. కేవలం అవన్నీ యాంత్రికంగానే అయినట్టు లెక్క. జూన్ 13, 1985లో ఆయన కష్ట నష్టములను అనుభవించాడు. అప్పుడు షిరిడీ చేరాడు. సాయిదర్శనం చేసుకున్నాడు. సమయం చాలా ఉన్నది. లైబ్రరీకి వెళ్ళాడు. అకనకడ ఒంక దక్షిణ భారత దేశస్థుడు రచించిన ఆంగ్ల సాయి సచ్చరిత్రను చదివాడు. కష్ట సాగరానుననండి బయటపడవేసేది శ్రీ సాయి సచ్చరిరత పారాయణ అని చదివాడు. అది ఆరం రోజులపాటు చేయాలని ఉన్నది. ఆ పారాయణ గ్రంథం కొందామని బజారుకు వెళ్ళాడు. హిందీ ప్రతి తక్కువ ధరలో ఉన్నది. ఆ సాయినాథుని



సచ్చరిత్రను ఆర్తితో మూడంటే మూడు రోజులలో పారాయణ చేసాడు. ఏడు రోజులపాటు షిరిడీలో ఉండటానికి తన వద్ద అంత ధనము కూడా లేదు. మూడే మూడు రోజులలో పారాయణను సాయి బాబా చేయించుకున్నది. తనవద్ద ఉన్న డబ్బుతో ధునిమాతకు నారికేళము సమర్పించి, పటిక బెల్లం సాయికినివేదించి, తన ఊరికి బయలుదేరాడు. మనసు తేలికపడ్డది. సమస్యలు తీరకుండా అంత ప్రశాంతత ఎలా కలిగిందా అని ఆశ్చర్యపోయాడు. ఇది సాయి సచ్చరిత్ర పారాయణ మహిమ అని గ్రహించాడు.

ఇక 18 తేదీన ఇంటికి రాగానే అమెరికా నుండి వచ్చిన తన మిత్రుడు తన ఇంటికి వచ్చి, తాను లేకుండ , ఫలానా హోటల్‌లో కలవమని చెప్పి వెళ్ళి పోయాడు. వెంటనే ఆ మిత్రుడుండే హోటల్‌కు వెళ్లాడు అమర్‌నాథ్. అతను అమర్‌నాథ్ కష్టాలను తెలుసుకొని బాధపడ్డాడు. అమర్‌నాథ్‌కు ఒక ఉద్యోగము చూపాడు. అప్పటి వరకు ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న అమర్‌నాథ్ వెంటనే ఉద్యోగంలో చేరాడు. కుటుంబం అంతా సుఖంగా జీవించసాగారు. అదంతా సాయి సచ్చరిత పారాయణ ప్రభావముగా గుర్తించాడు అమర్‌నాథ్. ❑

- యం.పి.సాయినాథ్

# సహాజ సంచలనం
## యుఎస్ ఓపెన్ మాజీ చాంప్ ఓటమి




**న్యూఢిల్లీ:** యూఎస్ ఓపెన్ మాజీ చాంపియన్‌పై భారత్‌కు చందిన యామలపల్లి సహజ సంచలన విజయం సాధించింది. బుధవారం జరిగిన డబ్ల్యూటిఏ 125 అబిర్టో టాంపికో తొలి రౌండ్‌లో భారత క్రీడాకారిణి సహజ మాజీ యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఛాంపియన్ స్లోన్ స్టీఫెన్స్‌ను ఓడించింది.

ప్రపంచ ర్యాంక్‌లో 347వ స్థానంలో ఉన్న సహజ, మాజీ ప్రపంచ ర్యాంక్‌లో 3వ స్థానంలో గల స్లోన్‌పై 6-2, 6-2 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించింది. 24 ఏళ్ల భారత క్రీడాకారిణి మొదటి సెట్‌లోని రెండవ గేమ్‌లోనే స్టీఫెన్స్ సర్వీస్‌ను బ్రేక్ చేస్తూ ఆధిపత్యం చెలాయించింది. నాల్గవ గేమ్‌లో ఆమె మళ్ళీ బ్రేక్ చేసి 4-0 ఆధిక్యంలో నిలిచింది. ఐదవ గేమ్‌లో స్టీఫెన్స్ ఒక గోల్ సాధించగలిగింది. ఎనిమిదో గేమ్‌లో సహ జా మళ్లీ బ్రేక్ చేసి మొదటి సెట్‌ను 6-2 తేడాతో గెలుచుకుంది. కాగా 2017యుఎస్ ఓపెన్ ఛాంపియన్ సహజ ఒకదాన్ని వెనక్కి తీసుకునే ముందు 5-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లడంతో రెండవ సెట్ కూడా ఇదే తరహాలోసాగింది.సహజా ఎనిమిదోగేమ్‌లో మరోసారిబ్రేక్ పాయింట్ ను గెలుచుకుని, రెండవ సెట్‌ను 6-2 తేడాతో గెలుచుకుంది మరియు మ్యాచ్‌ను గంటా 12 నిమిషాల్లో ముగించింది. సహజా తదుపరి మ్యాచ్‌లో గురువారం రెండో సీడ్ పెట్రా మార్కింకోతో తలపడనుంది.

### ఫిఫా వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో..
# ఆల్ టైమ్ లీడింగ్ స్కోరర్‌గా రొనాల్డో



**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో క్రిస్టియానో రొనాల్డో ఆల్ టైమ్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. పోర్చుగల్ స్ట్రైకర్ క్రిస్టియానో రొనాల్డో బుధవారం నాడు హంగేరీతో జరిగిన 2026 క్వాలిఫైయర్‌లో రెండుసార్లు గోల్ చేయడం ద్వారా ఫిఫా ప్రపంచ కప్ క్వాలిఫైయింగ్ చరిత్రలో ఆల్ టైమ్ లీడింగ్ గోల్ స్కోరర్‌గా నిలిచాడు. రొనాల్డో 22వ నిమిషంలో నెల్సన్ సెమెడో ఇచ్చిన క్రాస్‌ను ముగించి, పోర్చుగల్‌ను సమం చేశాడు, ఆ తర్వాత నునో మెండిస్ గోల్ చేసి ఆతిథ్య జట్టును 2-1 ఆధిక్యంలో ఉంచాడు. దీంతో 40 ఏళ్ల ఫార్వర్డ్ తన 40వ మరియు 41వ క్వాలిఫైయింగ్ గోల్స్ సాధించి, 1998 నుండి 2016 మధ్య 39 గోల్స్ చేసిన మాజీ గ్వాటెమాల అంతర్జాతీయ కార్లోస్ రూయిజ్‌ను అధిగమించాడు. ప్రపంచ కప్ క్వాలిఫయర్స్ చరిత్రలో టాప్ 3 గోల్స్ చేసిన ఆటగాళ్ల జాబితాలో క్రిస్టియానో రొనాల్డో, పోర్చుగల్ 41 గోల్స్, కార్లోస్ రూయిజ్ గ్వాటెమాల 39 గోల్స్, లియోనెల్ మెస్సీ, అర్జెంటీనా 36 గోల్స్‌తో ఉన్నారు.

# టెస్ట్‌లో పాకిస్థాన్ గెలుపు
## 93 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి

**న్యూఢిల్లీ:** 2025-27 సీజన్‌లో పాకిస్తాన్ శుభారంభం చేసింది. సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఘన విజయం సాధించింది. లాహోర్‌లో బుధవారం జరిగిన తొలి టెస్టులో స్పిన్‌కు అనుకూలించే పిచ్‌పై రాణించి పర్యాటక సఫారీ జట్టును 93 పరుగుల తేడాతో ఓడించి తద్వారా డబ్ల్యూటిసి తాజా ఎడిషన్‌లో తొలి గెలుపు నమోదు చేసింది.



విజయానికి 277 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన ఆతిథ్య జట్టు, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ నాలుగో రోజు 183 పరుగులకు ఆలౌటైంది. రెండు జట్ల నుండి స్పిన్నర్లు 34 వికెట్లు పడగొట్టారు. కేవలం ఆరు వికెట్లు మాత్రమే ఫాస్ట్ బౌలర్లకు దక్కాయి. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఎడమచేతి వాటం బౌలర్ సెనురాన్ ముత్తుసామి 174 పరుగులకు 11 వికెట్లు తీసుకున్నాడు. పాకిస్తాన్ తన తొలి ఇన్నింగ్స్‌లో 378 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా 269 పరుగులు చేసింది. ఆతిథ్య జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 167 పరుగులకు కుప్పకూలింది. లంచ్ సమయానికి టూరిస్ట్ ఆరు వికెట్లకు 137 రన్స్ చేసిన తదుపరి సాజిద్ ఖాన్ ముత్తుసామిని 6 రన్స్‌కు అవుట్ చేశాడు. పేసర్ షాహీన్ షా అఫ్రిది కైల్ వెర్రెయిన్ (19), ప్రెనెలన్ సుబ్రాయెన్ (8), కగిసో రబాడ (6)లను అవుట్ చేసి 33 పరుగులకు 4 వికెట్లు పడగొట్టాడు. బ్రెవిస్ 6 ఫోర్లు, 2 సిక్సర్లతో దూకుడుగా కెరీర్‌లో అత్యుత్తమ 54 రన్స్‌కు చేరుకున్నాక నోమన్ అతనిని బౌల్డ్ చేశాడు. సాజిద్ లంచ్ ముందు 45 పరుగులు చేసి బద్దలు కొట్టాడు. పాకిస్తాన్ జట్టు తొలి ఓవర్లోనే ఫాస్ట్‌బౌలర్ షాహీన్ ద్వారాదెబ్బకొట్టింది. అతను టోనీ డిజోర్జిని 16పరుగులవద్ద ఔట్ చేశాడు.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు తన్వీ, రక్షిత, ఉన్నతి

**న్యూఢిల్లీ:** ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ మహిళా షట్లర్లు టాప్ సీడ్ తన్వి శర్మ, ఉన్నతి హుడా, రక్షిత శ్రీ రామ్‌రాజ్ 16వ రౌండ్‌కు దూసుకెళ్లారు. పురుషుల సింగిల్స్ విభాగంలో ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించిన ఏకైక భారత షట్లర్‌గా తలసిల జ్ఞాన దత్తు నిలిచాడు. గౌహతిలో బుధవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో తన్వి, ఉన్నతి, రక్షిత ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. తన్వి ఇండోనేషియాకు చెందిన ఓయి వినార్టోను 15-12, 15-7 తేడాతో, ఉన్నతి 15-8, 15-5 తేడాతో అమెరికాకు చెందిన అలిస్ వాంగ్‌ను, రక్షిత సింగపూర్‌కు చెందిన ఆలియా జకారియాపై 11-15, 15-5, 15-8 తేడాతో గెలిచారు. బాలుర సింగిల్స్ విభాగంలో జ్ఞాన దత్తు మాత్రమే భారత్‌కు ఆశాకిరణంగా నిలిచాడు. అతడు 15వ సీడ్ సూర్యాక్ష్ రావత్‌ను 32 మందితో కూడిన ఆల్ ఇండియన్ రౌండ్‌లో 11-5, 15-6, 15-11 తేడాతో ఓడించాడు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లో భవ్య ఛబ్రా-విశాఖ టోప్పో జోడీ కూడా తదుపరి రౌండ్‌కు చేరుకుంది. 14వ సీడ్ భారత ద్వయం డెన్మార్క్‌కు చెందిన అస్కే రోమర్-జాస్మిన్ విల్లిస్ జోడీల చివరి పోరాటాన్ని 15-13, 15-11తో ఓడించాల్సి వచ్చింది. తదు పరి రక్షిత జకారియా 2-12 ఆధిక్యాన్ని నిలిపింది. 18 ఏళ్ల ఆమె ఆ తర్వాత అంతరాన్ని తగ్గించగలిగింది. తనకు అనుకూలంగా ఉండటంతో రక్షిత ఆటను తన ఆధీనంలోకి తీసుకుని తదుపరి రెండు గేమ్‌లను చాలా సులభంగా గెలిచి 32 నిమిషాల్లో మ్యాచ్‌ను ముగించింది.

# ఆసిస్ పర్యటనకు టీమిండియాలో కొత్త ప్లేయర్లు
## తొలిసారి అంతర్జాతీయ అరంగేట్రం



**న్యూఢిల్లీ:** భారత్, వెస్టిండీస్ మధ్య టెస్ట్ సిరీస్ ముగిసింది. టీం ఇండియా ఇప్పుడు ఆస్ట్రేలియా పర్యటనకు బయలు దేరనుంది. రెండు జట్లు అక్టోబర్ 19 నుండి ప్రారంభమ య్యే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆడతాయి. తర్వాత ఐదు టి20 అంతర్జాతీయ మ్యాచ్‌లు కూడా జరుగుతాయి. రెండు సిరీస్‌లకు భారత జట్టును ప్రకటించారు. ఈ పర్యట నలో అంతర్జాతీయ మ్యాచ్ ఆడని ఆరుగురు భారతీయ ఆటగాళ్లు తొలిసారి ఆస్ట్రేలియాలో అడుగుపెడుతున్నారు. వీరిలో తిలక్ వర్మ టీ20 క్రికెట్‌లో భారత జట్టుకు కీలక బ్యాట్స్‌మన్‌గా మారాడు. ఆసియా కప్ ఫైనల్‌లో భారత దేశం తరపున మ్యాచ్‌విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఫార్మా ట్‌లో అతను రెండు సెంచరీలు కూడా చేశాడు. అయితే, ఇది అతని మొదటి ఆస్ట్రేలియా పర్యటన అవుతుంది. రింకు సింగ్ ఇంతకు ముందు ఆస్ట్రేలియాతో ఆడాడు, కానీ ఇది అతని మొదటి పర్యటన అవుతుంది. రింకు 2023లో టీమిండియాలో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత జట్టు టెస్ట్ సిరీస్ ఆడటానికి ఆస్ట్రేలియాకు వెళ్లినా రింకు ఇంకా ఆ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయలేదు. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌కు వరుణ్ చక్రవర్తి గట్టి పోటీ ఇస్తాడు. అతను కేవలం 24 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లోనే 40 వికెట్లు పడగొట్టాడు. ఆసియా వెలుపల, అతను దక్షిణాఫ్రికాలో మాత్రమే అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. అక్కడ అతను నాలుగు టీ20లలో 12 వికెట్లు పడగొట్టాడు. అభిషేక్ శర్మ ప్రస్తుతం ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాట్స్‌మన్ కాకుండా మొదటి బంతి నుంచే దాడి చేస్తాడు. బౌలర్లలో అతన్ని భయంకరమైన లక్ష్యంగా మారుస్తాడు. అయితే ఆస్ట్రేలియా పెద్ద మైదానాల్లో సిక్సర్లు కొట్టడం అభిషేక్‌కు సవాలుగా ఉంటుంది. అలాగే జితేష్ శర్మ భారత టీ20 జట్టులో బ్యాకప్ వికెట్ కీపర్‌గా పనిచేస్తున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఐపీఎల్ విజయంలో జితేష్ కీలక పాత్ర పోషించాడు. అయితే, అతను జనవరి 2024 నుండి భారతదేశం తరపున టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఆడలేదు. శివం దూబే 2019 లో భారత జట్టులోకి అరంగేట్రం చేశాడు. అయినప్పటికీ, అతను ఇంకా ఆస్ట్రేలి యాలో ఆడలేదు. 41 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో, దూబే 419 పరుగులు చేసి 18 వికెట్లు పడగొట్టాడు.

# ఆర్బీఐ ఆదేశించినా తీరుమారని చెక్కుల క్లియరెన్స్!




**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** చెక్కులను ఒక్క రోజులోనే క్లియర్ చేసి ఖాతాదారులకు వేగవంతమైన సేవలు అందించాలన్న ఆర్‌బీఐ సదుద్దేశం బెడిసికొట్టింది. ఈ నెల 4వ తేదీ నుంచి అమల్లోకి తెచ్చిన కొత్త చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (సీటీఎస్) సాంకేతిక సమస్యలతో విఫలమై, దేశవ్యాప్తంగా ఖాతాదారులకు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తోంది. రోజుల తరబడి చెక్కులు క్లియర్ కాకపోవడంతో ఏపీ, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల లావాదేవీలు స్తంభించిపోయాయి. గతంలో చెక్కు క్లియరెన్స్‌కు రెండు రోజులు పట్టేది. అయితే, సీటీఎస్ విధానంతో అదే రోజు క్లియరింగ్ పూర్తవుతుందని ఆర్బీఐ ప్రకటించడంతో అంతా హర్షం వ్యక్తం చేశారు. కానీ, ఆచరణలో పరిస్థితి తలకిందులైంది. చెక్కు జారీ చేసిన వారి ఖాతా నుంచి డబ్బు డెబిట్ అవుతున్నా, స్వీకరించాల్సిన వారి ఖాతాల్లో ఐదారు రోజులైనా జమ కావడం లేదని వినియోగదారులు లబోదిబోమంటున్నారు. దీనిపై బ్యాంకులను సంప్రదిస్తే, సాఫ్ట్‌వేర్ అప్‌డేషన్ జరుగుతోందంటూ ఎస్ఎంఎస్‌లు పంపి చేతులు దులుపుకుంటున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ గందరగోళానికి ప్రధాన కారణం బ్యాంకుల సాఫ్ట్‌వేర్‌కు, సీటీఎస్ వ్యవస్థకు మధ్య సరైన అనుసంధానం లేకపోవడమేనని తెలుస్తోంది. చెక్కులపై ఉన్న కొన్ని అంకెలు, కోడ్‌లను కొత్త సిస్టమ్ సరిగ్గా గుర్తించలేకపోతోంది. దీంతో సిబ్బంది వాటిని మళ్లీ మాన్యువల్‌గా పరిశీలించి ప్రాసెస్ చేయాల్సి వస్తుండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీనికి తోడు, ఈ కొత్త విధానంపై బ్యాంకు సిబ్బందికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వకపోవడం కూడా సమస్యను మరింత జటిలం చేసింది. ఈ ఇబ్బందులతో విసిగిపోయిన వ్యాపార సంస్థలు చెక్కులను నిరాకరించి, నెఫ్ట్ లేదా ఆర్‌టీజీఎస్ ద్వారా చెల్లింపులు చేయాలని ఖాతాదారులను కోరుతున్నాయి. మొత్తం మీద, వేగవంతమైన సేవలే లక్ష్యంగా ప్రవేశపెట్టిన సీటీఎస్ ప్రస్తుతం ఖాతాదారులకు చుక్కలు చూపిస్తూ, బ్యాంకింగ్ వ్యవస్థకు పెను సవాలుగా మారింది. కొన్ని బ్యాంకుల్లో అయితే చెక్కుల క్లియరెన్స్ పక్షం రోజులు దాటినా కావడంలేదు.




# వడ్డీరేట్లు సవరించిన ఎస్‌బిఐ

**ముంబయి, అక్టోబరు 15:** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్‌భారతీయ స్టేట్ బ్యాంక్ అక్టోబర్ నెలకు సంబంధించి కీలక రుణ రేట్లను ప్రకటించింది. ఇది అంతకుముందుతో పోలిస్తే ఏం మారలేదు. ఇక్కడ రెపో లింక్డ్ లెండింగ్ రేట్లకు సంబంధించి.. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు ఎంటే వ్యయాధారిత రుణవడ్డీరేటు, ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లింక్డ్ రేట్లను మార్చలేదు. స్థిరంగానే ఉంచుతున్నట్లు వెల్లడించింది. ఈ వడ్డీ రేట్లు ఇప్పుడు అక్టోబర్ 15 నుంచే అమల్లోకి వస్తున్నట్లు బ్యాంక్ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఆర్బీఐ ఇటీవల కీలక రెపో రేట్లను యథాతథంగానే ఉంచిన సంగతి తెలిసిందే. దీంతో బ్యాంకులు కూడా రుణ రేట్లను పెద్దగా మార్చట్లేదు. ఎస్బీఐ రుణ ఆధారిత వడ్డీ రేట్లు ఎంసీఎల్ఆర్ 7.90 శాతం నుంచి 8.85 శాతంగా ఉన్నాయి. ఓవర్‌నైట్, ఒక నెల ఎంసీఎల్ఆర్ 7.9 శాతంగా ఉంది. 3 నెలల ఎంసీఎల్ఆర్ 8.30 శాతంగా ఉంది. 6 నెలల ఎంసీఎల్ఆర్ 8.65 శాతంగా ఉంది. ఇక బ్యాంక్ ఏడాది ఎంసీఎల్ఆర్ 8.75శాతంగా ఉంది. చాలావరకు కన్జ్యూమర్‌లోన్స్ ఈ ఏడాది ఎంసీఎల్ఆర్‌తోనే లింక్ అయి ఉంటాయి. రెండేళ్ల ఎంసీఎల్ఆర్ 8.8 శాతంగా ఉండగా.. మూడేళ్ల ఎంసీఎల్ఆర్ 8.85 శాతంగా ఉంది. ఆర్బీఐ తన ఎంపిసి 3 సమీక్షల్లో కలిపి ఏకంగా 100 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్లు తగ్గించింది. దీంతో 6.50 శాతం నుంచి 5.5 శాతానికి చేరింది. ఇప్పటికీ కొన్ని బ్యాంకులు, ఇతర స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నా యి. ఎంసీఎల్ఆర్ అంటే వేర్వేరు ఫ్లోటింగ్ రేట్ లోన్లపై వడ్డీ రేట్లను నిర్ణయించేందుకు ఉద్దేశించింది.ముఖ్యంగా పర్సనల్‌లోన్, హోంలోన్, వెహికిల్‌లోన్స్ వడ్డీరేట్లను ఇదే నిర్ణయిం చింది. అన్ని బ్యాంకులు ఒకే విధానాన్ని పాటించాలన్న ఉద్దేశంతో ఆర్బీఐ.. ఎంసీఎల్ఆర్ విధానం తీసుకొచ్చింది. ఇక్కడ ఎంసీఎల్ఆర్ అంటే బ్యాంకులు లోన్లపై వసూలు చేసే కనీస వడ్డీరేటు అన్నమాట. ఇంతకంటే తక్కువ వడ్డీకి లోన్లు ఇవ్వకూడదు. ఎస్బీఐ హోం లోన్ వడ్డీ రేట్లు 7.50% ాతం నుంచి 8.70 శాతంగా ఉన్నాయి. టాప్ అప్ హోం లోన్ వడ్డీ రేట్లు 8 10.75 శాతంగా ఉన్నాయి. ఇవిఆగస్ట్1 నుంచే అమల్లో ఉన్నాయి.హోంలోన్ ప్రాసెసింగ్ ఫీజు లోన్ మొత్తంలో 0.35%గా ఉంది.కనీసం రూ.3వేలు గరిష్టంగా 12వేలు ప్లస్‌జీఎస్టీగా ఉంది.

# హెచ్‌ఆర్ విభాగంలో అమెజాన్ ఉద్వాసనకు రెడీ!
## ఎఐ వినియోగంపై భారీ పెట్టుబడులే కారణం




**ముంబయి, అక్టోబరు 15:**ప్రముఖ ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవుతున్నది. ఈసారి సంస్థలోని మానవ వనరుల (హెచ్‌ఆర్) విభాగంలో దాదాపు 15 శాతం మంది ఉద్యోగులపై వేటు వేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. కృత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీపై భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో, ఖర్చులను తగ్గించుకునే చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అమెజాన్‌లో హెచ్‌ఆర్ విభాగాన్ని పీపుల్ ఎక్స్‌పీరియన్స్ టెక్నాలజీ గ్రూప్‌గా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఈ విభాగంలో 10,000 మందికి పైగా పనిచేస్తున్నారు. తాజా తొలగింపుల ప్రభావం ప్రధానంగా వీరిపైనే ఉండనుంది. హెచ్‌ఆర్‌తో పాటు ఇతర వినియోగదారుల వ్యాపార విభాగాల్లోనూ ఉద్యోగాల కోత ఉండే అవకాశం ఉందని సంస్థ అంతర్గత వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ వార్తలపై స్పందించేందుకు అమెజాన్ ప్రతినిధి కెల్లీ నాంటెల్ నిరాకరించారు. కంపెనీ కార్యకలాపాల్లో ఏఐ వాడకాన్ని పెంచేందుకు అమెజాన్ భారీగా సన్నాహాలు చేస్తోంది. ఏఐ ఆధారిత డేటా సెంటర్లు, క్లౌడ్ కంప్యూటింగ్ సౌకర్యాల కోసం 2025లో 100 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడులకు అనుగుణంగా ఉద్యోగుల ఖర్చులను తగ్గించుకొని, సామర్థ్యాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా ఈ లేఆఫ్స్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. సీఈవో ఆండీ జెస్సీ నేతృత్వంలో 2022 చివరి నుంచి ఇప్పటివరకు కార్పొరేట్ కార్యాలయాల్లో సుమారు 27,000 మంది ఉద్యోగులను అమెజాన్ తొలగించింది. మెటా, గూగుల్ వంటి ఇతర టెక్ దిగ్గజాలు కూడా ఇదే బాటలో నడిచిన విషయం తెలిసిందే. గత జూన్‌లో ఉద్యోగులకు పంపిన ఒక మెమోలో సీఈవో ఆండీ జెస్సీ ఏఐ ప్రాధాన్యతను నొక్కిచెప్పారు. ఏఐని అందిపుచ్చుకుని, దాని సామర్థ్యాలను మెరుగుపరచడంలో సహాయపడే వారు కంపెనీని పునర్నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తారు. ఏఐ వాడకం పెరిగేకొద్దీ మా కార్పొరేట్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతుందని భావిస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, రానున్న పండుగల సీజన్ కోసం అమెజాన్ సుమారు 2,50,000 మంది తాత్కాలిక సిబ్బందిని నియమించుకోనుంది. ఫుల్‌టైమ్, పార్ట్‌టైమ్, సీజనల్ పద్ధతుల్లో ఈ నియామకాలు చేపట్టనుంది. వీరికి గంటకు సగటున 19 డాలర్లు చెల్లించనున్నారు.

राष्ट्रीय परीक्षा एजेंसी
National Testing Agency
Excellence in Assessment
Department of Social Justice & Empowerment
Ministry of Social Justice & Empowerment
Government of India
An Autonomous Organization under the Department of Higher Education, Ministry of Education, GoI

**ANNOUNCEMENT FOR INVITING ONLINE APPLICATION FOR SCHEME FOR RESIDENTIAL EDUCATION FOR STUDENTS IN HIGH CLASSES IN TARGETED AREAS SHRESHTA (NETS) -2026**

National Testing Agency is going to conduct SHRESHTA (NETS)-2026 on behalf of the Ministry of Social Justice and Empowerment for admission to Class 9 and 11 for Scheduled Caste (SC) students for the Academic Year 2026-27. The Shreshta is a Scheme which provides for high quality education for meritorious Scheduled Castes (SCs) students only.

| | |
|---|---|
| Submission of online Application Form | 10.10.2025 to 30.10.2025 |
| Date of exam | In the month of December, 2025 |
| Mode of exam | Pen & Paper mode (OMR) |
| Paper pattern | Multiple Choice Questions (MCQs) |

Information Bulletin with all other necessary details with regard to the registration for examination are available on the Official Website(s) of the National Testing Agency on www.nta.ac.in & https://exams.nta.nic.in/shreshta/

Interested candidates are advised to apply on or before the last date and regularly visit above Official websites for latest updates.

In case any candidate faces difficulty in applying for SHRESHTA-2026, she/he may contact on 011 - 40759000 / 011 - 69227700 or e-mail at shreshta@nta.ac.in

cbc21354/12/0003/2526

Sd/-
(Director)




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.